మెయిన్ గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 359, పేజీలు : 10+6 వెల : 8.00

తారకరత్న పరిస్థితి అత్యంత విషమం 2లో

చివర దశకు చేరిన రాహుల్ జోడోయాత్ర 5లో



## అభ్యంతరం ఉంటే చూడకండి..

### బిగ్‌బాస్ షోపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులో మా ఛానల్‌లో ప్రసారమవుతున్న బిగ్‌బాస్ రియాల్టీ షోపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ రియాల్టీ షోలో అశ్లీలత,అభ్యంతరకరంశాలు ఉంటే చూడొద్దని స్పష్టం చేసింది.అయితే టీవీ ప్రసారాల్లో అశ్లీలతపై అభ్యంతరం ఉన్న వాళ్ళు నేరుగా హైకోర్టును ఆశ్రయించకుండా ప్రత్యామ్నాయ మార్గం ఉందని చెప్పేందుకు అవసరమైన వివరాలను కౌంటర్ రూపంలో కోర్టు ముందుంచాలని స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్,మా టీవీ ఎండీని హైకోర్టు ఆదేశించింది. ఎవరు ఏమి మాట్లాడాలో చెప్పేపని కోర్టులది కాదని స్పష్టం చేసింది.బిగ్‌బాస్‌షో కంటే అశ్లీలత ఉండే విషయాంశాలు వివిధ వేదికల ద్వారా అందుబాటులో ఉంటుందని, అభ్యంతర ఉందనుకుంటే రియాల్టీ షో చూడవద్దని ఈ సందర్భంలో హైకోర్టు వ్యాఖ్యానించింది.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ పి.వెంకట జ్యోతిర్మయితో కూడిన ధర్మాసనం ఆదేశించింది. బిగ్‌బాస్‌పై నిర్మాత, సామాజిక కార్యకర్త కేతిరెడ్డి జగదీశ్వరరరెడ్డి హైకోర్టులో ఫిల్ దాఖలు చేసారు.పిటిషనర్ తరపు న్యాయవాది గుండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు విన్పించారు,కౌంటర్‌హ వేసేందుకు సమయం కావాలని స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ తరపు న్యాయవాది ధరా మ్రసనాన్ని అభ్యర్ధించారు.దీంతో విచారణను ధర్మాసనం ఆరువారాలకు వాయిదా వేసింది.

## కడప ఎంపి అవినాష్ సుదీర్ఘ విచారణ



### వివేకా హత్యకేసులో పకడ్బందీగా సాగుతున్న దర్యాప్తు

### సిబిఐ ప్రశ్నలకు సమాధానాలిచ్చానన్న ఎంపి

### నాలుగున్నర గంటలు ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ శనివారం నాడు మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా మొదటి సారిగా కడప ఎంపి అవినాష్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి తాఖీదులు అందజేయగా ఆయన పావు గంట ముందుగానే సిబిఐ కార్యాలయానికి వచ్చారు. కాగా అవినాష్ రెడ్డిని సిబిఐ ఎస్‌పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం నాలుగున్నర గంటల పాటు విచారించింది. రాత్రి ఏడున్నర గంటల వరకు సాగిన ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. విచారణ సమయంలో న్యాయవాదితో అవినాష్‌రెడ్డి రాగా విచారణ గదిలోకి న్యాయవాదిని సిబిఐ అధికారులు అనుమతించలేదు. ఈ విషయంలో అవినాష్ రెడ్డి విజ్ఞప్తిని సిబిఐ అధికారులు తిరస్కరించారు.
ఇందుకు నిబంధనలు అంగీకరించవని చెప్పడంతో ఆయన ఒక్కరే విచారణ గదిలో వెళ్లారు. రాత్రి ఏడున్నర గంటల సమయలో అవినాష్ రెడ్డి విచారణ తరువాత బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అధికా ≫2

# ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారీ పెరగాలి

### సంక్షేమ కార్యక్రమాలకు ఆదాయ వనరులు పెంచుకోవాలి

### అవినీతి రహితంగా సిబ్బంది వ్యవహరించాలి: సిఎం జగన్



**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆదాయాన్ని, వృద్ధిరేటు పెంచే దిశలో ఏపీ ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించింది, రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుల్లో సంస్కరణలను చేపట్టింది.ఆదాయ వనరులకు సంబంధించిన వ్యవస్థలో బకాయిలను వసూళ్ళను ముమ్మరం చేసింది. ఆదాయ వనరులకు సంబంధించి అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో సీఎం ఆదేశాలకు అనుగుణంగా వాణిజ్యపన్నులు,స్ధానిక సంస్ధలు, అటవీశాఖ, గనులు,ఎక్సైజ్‌శాఖలు కార్యచరణను చేపట్టాయిజ ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరుల పరిస్థితులను మెరుగుపర్చుడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఏటా సహజంగా పెరిగే ఆదాయ వనరులు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. జిఎస్టీ వసూళ్ళ ద్వారా కూడ వచ్చే ఆదాయం వచ్చేలా చూసుకోవాలని సమీక్షలో పేర్కొన్నారు. అంతేకాక రాష్ట్రానికి వచ్చే కొత్త మార్గాలపైన కూడ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు,కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందేలా చేయడం ఒక భాధ్యతయితే ప్రభుత్వానికి రావాల్సిన రెవెన్యూ వసూళ్ళపై కూడా కలెక్టర్లు,జెసిలు దృష్టి పెట్టాలన్నారు. కొత్త వ్యూహాలు,మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవాలని, దీని కోసం విన్నూత్న సంస్కరణలను తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. సరైన కార్యాచరణ ద్వారా ప్రజలకు చక్కగా సేవలందుతాయని, ఆదాయాలు కూడ పెరుగుతాయని సమీక్షలో పేర్కొన్నారు.ప్రభుత్వ శాఖల్లో అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు. ఆయా కీలక ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా ఏమీ జరుగుతుందనే విషయంపై అధికారులకు కచ్చితంగా సమాచారం ఉండాలన్నారు.అంతర్గత అంశాలపై తగిన అవగాహన లేకపోవడం ఉపేక్షించరాని విషయంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్ళాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. అవినీతికి ఆస్కారంలేని విధానాలతో మనం ముందుకువెళ్లాలన్నారు.ప్రభుత్వానికి ఆదాయ ≫7



## మొఘల్ గార్డెన్స్.. ఇక 'అమృత్ ఉద్యాన్'

**న్యూఢిల్లీ, జనవరి 28:** రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ అందాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధికెక్కాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం మొఘల్ గార్డెన్స్ పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రఖ్యాత ఉద్యానవనం పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చింది. 75 వసంతాల స్వతంత్ర భారతావనిని దృష్టిలో ఉంచుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాచరణను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగానే మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చినట్లు తెలుస్తోంది. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదం తెలిపారు. ≫2

## సందిగ్ధంలో టిటిడి పాలకమండలి!

### ఛైర్మన్‌గా వైవి తప్పుకుంటే అర్ధాంతరంగా ముగియనున్న సభ్యుల పదవీకాలం?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు తమ పదవుల విషయంలో సందిగ్ధం నెలకొంది. ప్రస్తుతం పాలకమండలి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి రెండవదఫా కొనసాగుతున్నారు. రాజకీయాల పరంగా 2024ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో పట్టుసాధించేందుకు వీలుగా విశాఖ జిల్లా బాధ్యతలను వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే సుబ్బారెడ్డికి అప్పగించిన విషయం విదితమే. పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా గత కొద్దిరోజులుగా సుబ్బారెడ్డి ఆ ప్రాంతంలో పర్యటిస్తూ అక్కడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, అనుసంధానకర్తలతో సమావేశమవుతున్నారు. ఈ నేపధ్యంలో రాజకీయాలపై తనదైన పట్టు సాధించడానికి ఆయన పావులు కదుపుకుంటున్నారు.దీంతో ప్రస్తుతం ఆయన సారధ్యం



వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవిని వీడకతప్పదనే చర్చ అటు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీవర్గాల్లో ఇటు టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టిన తొలిరోజుల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సమీప కుటుంబసభ్యుడు (బాబాయి), ఒంగోలు మాజీఎంపి వైవి సుబ్బారెడ్డిని ≫2

## 31న ఢిల్లీకి సిఎం జగన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీకి ఈనెల 31న సీఎం వైఎస్ జగన్ వెళ్ళనున్నట్లు సమాచారం. అధికారికంగానే ఈ పర్యటనలో భాగంగా ఈ పర్యటనకు ఆయన వెళ్ళనున్నట్లు సమాచారం.సీఎం ఢిల్లీ పర్యటనకు సంబంధించి పలు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో ఏంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ నోటీసులు ఇచ్చిన సందర్భంలో ఆయన రాష్ట్రంలోని అన్ని కీలకపర్యటనలు రద్దు చేసుకున్నారనే సారాంశంతో ఆయా మాద్యమాలు ప్రచారంసాగించాయి.ఈక్రమంలోసీఎం ప్రధాని మోడీ అప్పాయింట్‌మెంట్ కోరారని అనుమతి లభించిందన్నది సమాచారం.అయితే సీఎం ఢిల్లీ పర్యటనపై ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు.

## రాష్ట్రంలో సాగువృద్ధి బాగుంది..

### నాబార్డు ఛైర్మన్ షాజీ

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వ్యవసాయరంగంలో వృద్ధి రేటు అధికంగా ఉన్నందని నాబార్డు ఛైర్మన్ కెవీ షాజి తెలిపారు.ఈ రంగానికి నాబార్డు పరంగా అందుకే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.ఈ రాష్ట్రంలో వ్యవసాయంలో జీడీపీ 33శాతం వస్తోందని తెలిపారు. ఆ దిశలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధి చేస్తున్న సీఎం జగన్‌ను అభినందించారు.శనివారం ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కవి షాజి కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను నాబార్డు ఛైర్మన్‌కు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో చేపట్టిన సంస్కరణ వివరించారు.తమ రాష్ట్రానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు. షాజీతో పాటుగా నాబార్డు ప్రతినిధి బృందం సీఎం జగన్‌ను కలుసుకున్నారు. వారితో పాటుగా ఎంపీ బాలశౌరికి కూడా ఉన్నారు. నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీని సీఎం జగన్ ఘనంగా సత్కరించారు.ఆయనకు ప్రభుత్వం తరపున వెంకటేశ్వరుని ప్రతిమను అందించారు. అనంతరం నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీ విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్ధాయి గుర్తింపును ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. సహకార రంగాల బలోపేతం ద్వారా రైతులకు మంచి జరుగుతుందన్నారు. ఆప్కాబ్ మూడురేట్లు వృద్ధిని ఆదాయం ≫2



నాబార్డు ఛైర్మన్ షాజీకి జ్ఞాపికను అందిస్తున్న సీఎం జగన్



కుప్పంనియోజకవర్గంలో రెండోరోజు పాదయాత్రలో పాల్గొన్న నారా లోకేష్

## యువ నాయకత్వాన్ని తయారు చేస్తా

### పాదయాత్రలో నారా లోకేష్

### చట్టం ఉల్లంఘించిన అధికారుల్ని వదలను

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎంతోమంది నాయకుల్ని తయారు చేసిందని, రాబోయే నలభై ఏళ్లకు తెలుగుదేశం పార్టీని పటిష్టంగా నడిపి యువనాయకత్వాన్ని తయారు చేస్తానని జంప్ జిలానీలు వద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.శనివారం కుప్పం నియోజకవర్గంలో రెండోరోజు పాద యాత్రను నారా లోకేష్ గుడుపల్లె మండలం శెట్టిపల్లి నుంచి శాంతిపురం మండలం తుమ్మిశి వరకు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వం బాధితుల్లో తాను కూడా ఒకడినని, తనపై ఎన్నో కేసులు పెట్టారని, ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ తగ్గేదేలే అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో చట్టాలు ఉల్లంఘించిన ప్రభుత్వ అధికారుల్ని వదిలి పెట్టే ప్రసక్తేలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తల వైపు చూడాలంటే భయపడేలా చేస్తామన్నారు. సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రంలో ఇడుపుల పాయ పంచాయతీ తెచ్చారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అనుకుని ఉంటే వైఎస్సార్సీనేతలు ఉండేవారా? అని ప్రశ్నించారు. శాసనసభలో తన తల్లి గురించి మాట్లాడారని, తన తల్లి ఎంతో ≫2



VISAKHAPATNAM: PENDURTHI: VARUN MOTOR: 7799224440 | GAJUWAKA: VARUN MOTOR: 9642225148 | SRIKAKULAM: VARUN MOTOR-PEDDAPADU: 8886521999 | MURALINAGAR: VARUN MOTOR: 9885555857 | VIZIANAGARAM: JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | KAKINADA: SB MOTOR: 8886661920, VARUN MOTOR: 8142332266, 9885555857 | JAYABHERI: 8919907003, 7780636899.



శనివారం టిడిపిలో చేరుతున్న వైఎస్సార్సీ నాయకులు

## వైఎస్సార్సీ నుంచి టిడిపిలోకి వలసలు

**మంగళగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మంగళగిరి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ముఖ్యనేతలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో దుగ్గిరాల గ్రామం నుండి మండల వైసీపీ కీలకనేత వెనిగళ్ళ కృష్ణప్రసాద్‌తో పాటు 149కుటుంబాలు, మంగళగిరి మండలం కృష్ణాయపాలెం గ్రామం నుండి గ్రామ వైసీపీ అధ్యక్షులు ఈపూరి రాజు, ఈపూరి కిషోర్, ఈపూరి జోజమ్మ, అద్దేపల్లి వినోద్‌ల ఆధ్వర్యంలో 46ఎస్సీ కుటుంబాలు, తాడేపల్లి రూరల్ మండలం ఉండవల్లి నుండి కోట దినేష్, కుంచనపల్లి నగేష్, బండిగల్ల ఆనంద్, జెర్రిపోతు రాజు, పోకూరి వర్మ మరియు 20మంది యువకులు. దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామం షేక్ నాగూర్‌వలి, షేక్ ఖాసీం మరియయు 25వైసీపీ కుటుంబాలు, కంతంరాజు కొండూరు గ్రామం నుండి వల్లభాపు అవినాష్, దావులూరి కోటేశ్వరరావు, 8 మంది వైసీపీ కుటుంబాలకు పసుపు కండువా కప్పి నారా చంద్రబాబు నాయుడు టిడిపిలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్ధయ్య, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, టిడిపి సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు, మంగళగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు, దుగ్గిరాల గ్రామపార్టీ అధ్యక్షులు కాకా బాబు ఉండవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయసు పెంపు జిఓ ఉత్తుత్తిదే: డిజిపి

**విజయవాడ, జనవరి28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 62 నుంచి 65కు పెంచారంటూ శనివారం సామాజిక మాధ్యమాల్లో, కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన సమాచారంపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ జీవో సృష్టికర్తలపై కేసు నమోదు చేయాలని ఏపీ ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజీపీ కె. రాజేంద్రనాద్ ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరిట ఒక వార్త నేటి ఉదయం ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రభుత్వం సంక్రాంతికి డీఏ ఇచ్చిందని భావించిన ఉద్యోగులకు ఈ వార్తలోని సమాచారం ఆశ్చర్యం కలిగించింది. జీవో ఎంఎస్ నెంబర్ 15 పేరిట ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసిందని ఈ వార్తలో వెల్లడించారు. ఉద్యోగ విరమణ వయస్సును 65కు పెంచినట్లు ఈ సమాచార తెలిపింది. అయితే కొన్ని గంటల వ్యవధిలో ప్యాక్ట్‌చెక్. ఎపి.గవ్.ఇన్ ఈ ఉత్తర్వు అసత్యమని ప్రకటించింది. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుడా ఈ జీవో నకిలీదని ప్రకటించింది. ఇది పూర్తిగా సృష్టించిదని, తెలిపింది. అంతేకాకుండా ఏపీ డీజీపీకి ఫిర్యాదు చేసింది. ఇదే సందర్భంలో ఏపీ ప్రభుత్వానికి సంబంధించి తాము ఎటువంటి సర్వే చేయలేదని ఐ-ప్యాక్ సంస్ద ట్విటరుల్లో వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఆ సంస్ద తమ పేరిట సర్వేను ప్రకటించిన సంస్దపై దృష్టి పెట్టాలని పోలీసులను కోరినట్లు సమాచారం.

| SINGAM KUIL WHITE SATURDAY DrawDate on:28/01/23 | | ROSA DEAR DIAMOND SATURDAY DrawDate on:28/01/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:171 | DAY - KUIL SERIES Dr No:171 | DAY - ROSA SERIES Dr No:171 | DAY - DEAR SERIES Dr No:171 |
| 1st Prize Rs.100000/- 867192 | 1st Prize Rs.100000/- 193584 | 1st Prize Rs.100000/- 663473 | 1st Prize Rs.100000/- 174566 |
| 2nd Prize Rs.7000/- 73102 | 2nd Prize Rs.7000/- 55271 | 2nd Prize Rs.7000/- 17770 | 2nd Prize Rs.7000/- 27734 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20882 31774 39943 43725 46835 | 01009 03707 12765 35950 56269 | 14811 26950 44401 47276 64751 | 08922 18100 21757 22729 23045 |
| 49165 49225 76054 87356 88291 | 74331 85733 87383 87559 97908 | 68020 68352 77599 95698 98047 | 24134 25534 37324 42783 43655 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0076 1153 1322 3042 3855 4809 7201 | 0113 0235 0950 2128 2473 3791 4364 | 1419 1872 2552 3908 5755 6623 6794 | 0909 1322 1784 2169 2487 3413 4066 |
| 7535 7743 8828 | 5808 6233 6311 | 6906 6995 9045 | 4093 5007 8339 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0323 1876 2995 4016 4110 4248 5457 | 0297 2525 2974 3455 3700 4688 5489 | 0124 0138 3617 4408 4938 5766 6229 | 0753 1031 2357 2911 3180 4919 5854 |
| 5588 8522 9020 | 6364 7880 9564 | 8032 9112 9471 | 6173 8329 8799 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0404 1994 3426 4824 6320 7204 8793 | 0035 1865 3520 4818 6804 8123 9319 | 0170 1469 2938 4221 6084 7279 8584 | 0040 1989 2878 3926 5744 7413 9282 |
| 0602 2004 3447 4883 6340 7359 9075 | 0337 1890 3560 4902 6921 8283 9389 | 0179 1785 3042 4243 6227 7521 8595 | 0062 1996 3004 3999 5794 7503 9385 |
| 0661 2077 3460 4943 6343 7424 9103 | 0643 2016 3568 5019 7033 8308 9417 | 0343 1878 3136 4276 6259 7636 8636 | 0275 2011 3270 4018 6081 7530 9500 |
| 0793 2259 3582 5047 6429 7437 9473 | 0762 2033 3626 5131 7068 8391 9481 | 0374 1968 3150 4613 6496 7644 8732 | 0399 2021 3399 4164 6233 7722 9619 |
| 1072 2328 3698 5078 6432 7460 9521 | 0782 2039 3630 5231 7132 8434 9494 | 0458 2061 3195 4810 6592 7651 8976 | 0654 2111 3425 4167 6282 7819 9682 |
| 1086 2443 3720 5123 6538 7513 9605 | 0860 2228 3688 5677 7151 8605 9516 | 0498 2090 3292 4893 6761 7768 9199 | 0793 2124 3438 4186 6324 7833 9843 |
| 1093 2597 3741 5346 6547 7704 9674 | 1071 2283 3890 5683 7164 8783 9582 | 0533 2194 3294 4896 6775 7788 9507 | 0912 2281 3649 4269 6496 7963 9857 |
| 1227 2755 3767 5637 6684 7776 9879 | 1130 2328 3980 6046 7327 8817 9624 | 0588 2269 3598 5017 6797 7911 9673 | 0988 2323 3661 4310 6567 8090 9863 |
| 1432 2797 4115 5730 6690 7794 9880 | 1147 2358 4058 6176 7372 8826 9647 | 0620 2459 3710 5080 6853 7990 9811 | 1007 2430 3666 4537 6613 8258 9892 |
| 1516 2869 4154 5742 6703 7905 9896 | 1354 2785 4061 6222 7431 8855 9971 | 0662 2503 3747 5090 6890 8149 9903 | 1315 2489 3700 4855 6811 8562 9951 |
| 1588 2896 4287 5871 6849 7979 | 1540 2834 4130 6227 7498 9042 | 0783 2607 3889 5207 6936 8269 | 1321 2522 3702 5140 7012 8580 |
| 1608 3094 4398 5975 6889 8034 | 1568 2850 4288 6338 7503 9076 | 1043 2672 3970 5328 6966 8273 | 1498 2577 3755 5223 7017 8803 |
| 1867 3312 4546 5990 6895 8348 | 1647 3079 4438 6434 7529 9096 | 1112 2736 3977 5500 7031 8370 | 1699 2818 3770 5297 7044 8854 |
| 1981 3325 4675 6108 6956 8634 | 1671 3297 4571 6482 7971 9199 | 1156 2844 3986 5892 7234 8490 | 1734 2828 3783 5337 7069 8930 |
| 1988 3358 4782 6303 7134 8789 | 1791 3491 4734 6570 8075 9235 | 1316 2896 4129 5997 7241 8542 | 1824 2829 3870 5543 7404 9180 |

| THANGAM VAIRAM SKILL SATURDAY DrawDate on:28/01/23 | | NALLANERAM MANI SKILL SATURDAY DrawDate on:28/01/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:171 | DAY - VAIRAM SERIES Dr No:30 | DAY - NALLANERAM SERIES Dr No:171 | DAY - MANI SERIES Dr No:30 |
| 1st Prize Rs.100000/- 738857 | 1st Prize Rs.50000/- 923849 | 1st Prize Rs.50000/- 627186 | 1st Prize Rs.50000/- 538709 |
| 2nd Prize Rs.7000/- 50757 | 2nd Prize Rs.7000/- 28494 | 2nd Prize Rs.7000/- 87290 | 2nd Prize Rs.7000/- 20323 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 32118 44914 50928 51011 59826 | 06138 14024 29794 35674 73724 | 03019 25816 27643 39210 40559 | 17295 19232 32863 60523 65469 |
| 64883 75394 75739 86322 99207 | 75176 75503 85814 90015 93519 | 47630 77558 85910 93131 97246 | 71281 82766 90304 91012 96488 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0882 1646 1808 2259 2272 4669 6380 | 0125 1424 2864 3545 4187 4230 4680 | 1442 1912 2473 3295 4695 4880 7732 | 0781 0985 0999 1698 2516 2644 3475 |
| 8639 9576 9928 | 5830 7572 9720 | 7920 9381 9578 | 3775 6367 9834 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2688 3045 4831 5518 6525 6762 7613 | 2465 2548 3830 4490 5402 5616 8541 | 0103 0249 0869 2232 3233 4676 5006 | 0794 1077 1487 1910 2279 3998 4792 |
| 9069 9379 9851 | 9044 9918 9933 | 7921 8317 9733 | 5128 6346 7895 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1375 2893 4392 6040 7999 9097 | 0060 1930 3957 5787 6988 7875 8783 | 0035 1049 3091 4785 6077 7537 9046 | 0027 0957 3073 4812 6204 7824 9048 |
| 0118 1381 3162 4718 6187 8093 9345 | 0144 1943 3976 5809 7099 8010 8800 | 0105 1132 3160 4810 6263 7628 9108 | 0037 1090 3245 4813 6630 7826 9212 |
| 0125 1383 3163 4762 6674 8120 9394 | 0151 2075 4196 6280 7149 8025 8852 | 0123 1726 3196 5015 6308 7942 9275 | 0064 1157 3296 4907 7012 7911 9229 |
| 0298 1616 3173 4948 6792 8165 9451 | 0419 2317 4485 6359 7164 8042 8939 | 0152 1771 3236 5037 6316 7983 9379 | 0080 1234 3725 4964 7014 7996 9270 |
| 0337 1661 3261 5057 6884 8252 9505 | 0485 2368 4785 6406 7183 8184 9329 | 0192 1795 3438 5241 6337 8022 9422 | 0146 1284 3776 4978 7056 8031 9400 |
| 0372 1710 3271 5058 6955 8398 9517 | 0522 2446 4823 6537 7287 8189 9401 | 0286 1858 3508 5366 6413 8123 9440 | 0186 1310 3867 5097 7207 8046 9660 |
| 0397 1908 3414 5068 7136 8431 9661 | 0932 2492 4844 6630 7551 8219 9625 | 0310 1981 3555 5601 6417 8167 9752 | 0272 1374 3917 5222 7220 8083 9672 |
| 0598 1924 3553 5129 7537 8433 9677 | 1199 2624 4911 6650 7555 8299 9650 | 0455 2389 3653 5626 6617 8190 9805 | 0330 1441 3923 5364 7246 8244 9673 |
| 0670 1988 3576 5163 7626 8520 9681 | 1314 2669 4920 6660 7667 8326 9782 | 0538 2391 3985 5723 6629 8272 9854 | 0437 1552 4251 5545 7403 8285 9694 |
| 0911 2104 3774 5268 7686 8574 9716 | 1429 3087 4951 6755 7749 8422 9906 | 0574 2429 4071 5759 6690 8388 9989 | 0752 1553 4257 5662 7492 8481 9802 |
| 1012 2222 3853 5393 7740 8745 | 1470 3259 5013 6771 7767 8467 | 0651 2545 4090 5808 6733 8567 | 0798 1633 4356 5707 7585 8729 |
| 1070 2418 4037 5398 7783 8828 | 1476 3319 5030 6796 7771 8501 | 0680 2630 4138 5924 6761 8579 | 0799 1704 4380 5767 7649 8848 |
| 1115 2532 4073 5555 7860 8963 | 1566 3618 5069 6845 7777 8527 | 0848 2641 4172 5975 6841 8580 | 0830 2003 4443 6028 7706 8913 |
| 1174 2773 4258 5616 7875 9074 | 1609 3712 5157 6926 7847 8549 | 0860 2677 4619 6007 7026 8832 | 0874 2222 4497 6035 7720 8957 |
| 1213 2850 4355 6035 7900 9079 | 1779 3897 5570 6985 7851 8627 | 1027 2913 4704 6012 7359 8940 | 0929 2381 4741 6175 7752 8958 |

| KUMARAN VISHNU WAVE SATURDAY DrawDate on:28/01/23 | | SWARNALAXMI LION GOLD SATURDAY DrawDate on:28/01/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:171 | DAY - VISHNU SERIES Dr No:171 | SWARNALAXMI SERIES Dr No:171 | DAY - LION SERIES Dr No:30 |
| 1st Prize Rs.50000/- 829328 | 1st Prize Rs.50000/- 178321 | 1st Prize Rs.50000/- 859408 | 1st Prize Rs.50000/- 469206 |
| 2nd Prize Rs.7000/- 46749 | 2nd Prize Rs.7000/- 63660 | 2nd Prize Rs.7000/- 94810 | 2nd Prize Rs.7000/- 71538 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25469 38991 39668 43194 60608 | 10991 13973 24788 46761 51636 | 15315 26406 37501 48639 59780 | 14157 25402 36491 47501 58510 |
| 63647 66015 66103 68662 73190 | 74953 78646 79314 98404 98461 | 61849 72871 82107 83595 94248 | 69720 71931 82429 82984 93657 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1555 1639 1692 2867 3862 3864 6312 | 1731 2005 2282 2871 3529 3975 5074 | 0290 1770 3019 6149 6250 7063 7717 | 0026 4692 4711 5137 5740 6344 6378 |
| 6846 9500 9572 | 6895 7081 8110 | 8451 9434 9889 | 6441 9590 9729 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1932 2217 2385 5553 5662 6046 6963 | 0087 2145 2254 4051 5896 6592 7392 | 1508 3925 4592 5293 5333 6056 7271 | 0430 3259 6229 6534 6652 7453 8330 |
| 8287 8668 9746 | 7628 8194 8472 | 8311 8931 9365 | 8420 8884 9491 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0041 1197 2525 4436 5713 7260 8970 | 0065 1285 3020 4127 4937 6735 9150 | 0175 1783 2700 4354 5927 7443 9064 | 0077 1445 2928 4998 6494 7667 9103 |
| 0265 1331 2881 4472 5726 7345 8999 | 0110 1445 3058 4135 4956 6760 9316 | 0272 1883 2813 4392 5966 7625 9084 | 0085 1499 3181 5058 6549 7745 9129 |
| 0281 1393 3043 4530 5751 7370 9138 | 0141 1472 3060 4180 5031 6908 9498 | 0302 2002 3120 4399 6001 7734 9168 | 0350 1526 3408 5131 6658 7875 9216 |
| 0283 1412 3225 4562 5926 7542 9207 | 0244 1529 3167 4281 5253 7174 9530 | 0310 2139 3124 4619 6066 7763 9247 | 0404 1645 3412 5223 6709 7895 9254 |
| 0305 1455 3229 4639 6044 7641 9349 | 0246 1587 3204 4287 5391 7296 9630 | 0404 2198 3140 4665 6097 7810 9506 | 0557 1808 3479 5375 6915 8105 9311 |
| 0395 1576 3287 4752 6109 7665 9350 | 0342 2071 3334 4297 5400 7400 9714 | 0428 2292 3461 4855 6154 7968 9544 | 0683 1824 3550 5382 6933 8115 9576 |
| 0517 1672 3376 4876 6135 7691 9467 | 0492 2235 3366 4317 5652 7771 9724 | 0548 2295 3473 4894 6231 8161 9659 | 0713 1863 3836 5718 7089 8153 9586 |
| 0659 1678 3459 5029 6156 7844 9578 | 0518 2420 3377 4414 5845 8348 9759 | 0873 2344 3624 4979 6237 8629 9711 | 0720 1915 3925 5815 7128 8165 9609 |
| 0867 1931 3473 5108 6428 8062 9692 | 0621 2423 3790 4517 6094 8597 9902 | 1012 2506 3765 5035 6283 8660 9853 | 1000 2037 4081 5906 7145 8380 9789 |
| 0944 2139 3519 5315 6473 8098 9897 | 0701 2442 3879 4628 6348 8608 9919 | 1137 2515 3803 5181 6377 8695 9991 | 1114 2249 4321 6076 7159 8425 9878 |
| 0947 2176 3602 5407 6624 8155 | 0950 2481 3904 4743 6376 8824 | 1147 2518 4038 5195 6438 8791 | 1246 2331 4356 6191 7231 8820 |
| 0993 2305 3906 5464 6873 8335 | 1039 2517 4014 4745 6408 8890 | 1261 2533 4107 5281 6633 8920 | 1308 2463 4690 6343 7294 8821 |
| 1046 2311 3916 5531 7001 8489 | 1117 2578 4050 4810 6521 8989 | 1306 2541 4137 5526 6653 8928 | 1327 2464 4798 6354 7400 8966 |
| 1109 2443 4021 5558 7131 8745 | 1158 2674 4072 4891 6560 9011 | 1315 2549 4307 5558 6692 8966 | 1364 2813 4848 6428 7513 9037 |
| 1142 2448 4040 5678 7228 8861 | 1180 3010 4125 4932 6618 9140 | 1349 2620 4328 5893 7122 8968 | 1422 2865 4855 6492 7523 9080 |

# నటుడు తారకరత్న పరిస్థితి అత్యంత విషమం

### బెంగళూరు చేరుకున్న చంద్రబాబు, బాలకృష్ణ
### నారాయణ హృదయాలయలో అత్యవసర చికిత్స

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త:** సినీ నటుడు తారకరత్న పరిస్థితి విషమంగా ఉన్నట్లు బెంగళూరు నారాయణ హృదయాలయ వైద్య బృందం శనివారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. కాగా శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన సతీమణి నారా భువనేశ్వరితో సహా కలసి హుటాహుటిన బెంగళూరుకు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా తారకరత్న గుండెపోటుకు గురైన విషయం విదితమే. కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో ఆయనకు అత్యవసరంగా ఏంజియోగ్రామ్ చికిత్స చేసి స్టంట్ అమర్చారు. అయితే ఎడమవైపు రక్తనాళాలు 90శాతం క్లాట్ కావడంతో శుక్రవారం రాత్రి నారాయణ హృదయాలయ వైద్య బృందం కుప్పం పిఇఎస్‌కు హుటాహుటిన వచ్చి పరిశీలించారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ, తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి, కుటుంబీకులు సూచనలతో తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలకు రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఆంబులెన్స్‌లో తరలించారు. తారకరత్న కుటుంబం ఆంబులెన్స్‌లోనే బెంగళూరు చేరుకోగా బాలకృష్ణ శనివారం ఉదయం ప్రత్యేక చాపర్‌లో బెంగళూరు చేరుకున్నారు. కాగా ప్రస్తుతానికి అయితే తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమకరంగానే ఉన్నట్లు నారాయణ హృదయాలయ వైద్యులు నిర్థారించారు. తీవ్రమైన గుండెపోటు రావడంతో ఇలా జరిగిందన్నారు. మరికొన్ని రోజులు అత్యవసర వైద్య సేవలను గుండెవైద్య నిపుణులచే అందించడం జరుగుతుందన్నారు. కాగా తారకరత్న ఆరోగ్యంపై తెలుగుదేశం పార్టీ అధినేత బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి తారకరత్నను ఐసియులోనే ఉంచి చికిత్స అందిస్తున్నారన్నారు. కోలుకునేందుకు కొంత



సమయం పడుతుందని వైద్యులు పేర్కొన్నట్లు తెలిపారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా.. కోలుకుంటారు అని చంద్రబాబు పేర్కొన్నారు. తారకరత్న కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగా నందమూరి కుటుంబీకులు మోహన్‌కృష్ణ, పురంధేశ్వరి, సుహాసినిలు నారాయణ హృదయాలవైద్యులతో చర్చించారు. కాగా ఎక్మో ద్వారా తారకరత్నకు కృత్రిమ శ్వాస అందిస్తున్నారని సోమవారం మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని సమాచారం. శనివారం రాత్రి నటుడు జూనియర్ ఎన్టీఆర్ సైతం బెంగళూరుకు రానున్నట్లు తెలిసింది.

## రాష్ట్రంలో సాగువృద్ధి బాగుంది..

లో సాధించడం ప్రశంసనీయమన్నారు. ఏపీలో ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్దిదారులకు నేరుగా బ్యాంకుల్లోని వారి ఖాతాలకు నగదు జమచేయడం మంచి పద్దతన్నారు. ఇది బ్యాంకింగ్ రంగానికి పూర్తి స్థాయిలో మేలు చేస్తోందన్నారు. గ్రామీణ ఆర్దిక వ్యవస్దను పటిష్టం చేసే దిశలో ఏపీ అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయన్నారు. వ్యవసాయానికి సంబంధించి రైతుభరోసా కేంద్రాలు, బహుళ ప్రయోజన కేంద్రాలు అమలు తీరు బాగుందన్నారు. నాబార్డు అంచనాలకు అనుగుణంఆ ఏపీలో ఆయా రంగాల్లో అభివృద్ధి రేటు గణనీయంగా ఉందన్నారు. నాబార్డు బృందం మచిలీపట్టణంలో పర్యటించింది.



## శ్రీవారి సేవలో సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల, జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి వేళ శనివారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు.

## సందిగ్ధంలో టిటిడి పాలకమండలి!

ప్రతిష్టాత్మక టిటిడి పాలకమండలి చైర్మన్‌గా ప్రభుత్వం నియమిం చింది. ఆయన సారధ్యంలోని పాలకమండలి తొలిసారిగానే అనేక సంస్కరణలు తీసుకువచ్చి, సామాన్యభక్తులకు మరింత సులభంగా వెంకన్న దర్శనం చేయించేలా మార్పులు అమలుచేశారు. తిరుమలకు వచ్చిన సామాన్యభక్తుడి నుంచి డబ్బున్న ధనవంతుడు భక్తుడు వరకు (అన్ని రకాలదర్శనాల) సమానమేనని అందరి భక్తులకు ఒక ఉచిత లడ్డూ విధానం అమలు చేశారు. ఇది భక్తుల్లో కొంత సంతృప్తికలిగించింది. తొలిసారి పాలకమండలి పదవీకాలం 2021 జూన్‌లో ముగియడంతో ఆ తరువాత 2021 ఆగస్టులో రెండవసారి చైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డికే అవకాశం ఇచ్చారు. ఆయన సారధ్యంలో 25మంది పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా మరో 50మందివరకు జగన్ ప్రభత్వం నియమించింది. ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో కొందరు కోర్టుకెళ్ళడంతో ప్రత్యేక ఆహ్వానితులకు బ్రేక్ పడింది. ఇప్పుడు 25మంది పాలకమండలి సభ్యుల్లో ఆంధ్రప్రదేశ్‌నుంచి 7మంది ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిగిలిన సభ్యులు ఇతరరాష్ట్రాలకు చెందిన రాజకీయాలతో ముడిపడిన వారే. ఈసమయంలో చైర్మన్ సుబ్బారెడ్డిని పూర్తిస్థాయిలో రాజకీయాలకు వినియోగించుకునే దిశగా వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే ఆ దిశగా సుబ్బారెడ్డికి పగ్గాలు కూడా అప్పగించేశారు. దీంతో టిటిడి చైర్మన్ పదవికి ఆయన రాజీనామాచేసే అవకాశం ఉంటుందనేది చర్చమొదలైంది. చైర్మన్ సుబ్బారెడ్డి పదవి నుంచి తప్పుకున్నా, రాజీనామా చేసినా దేవాదాయశాఖ నిబంధనల మేరకు పాలకమండలి పూర్తిగా రద్దయ్యే సూచనలు ఉన్నాయి.

**సందిగ్ధంలో పాలకమండలి సభ్యులు!:** రాష్ట్రంలోని అధికార వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి రానున్న 2024 ఎన్నికలు కీలకం. అధికారపార్టీతో సై అంటూ ఇతర పార్టీల నేతలు కూడా ఎన్నికల పోరుకు సిద్దమవుతున్నారు. దీంతో ఎంతో ప్రాధాన్యత ఉన్న, ప్రతిష్టాత్మక టిటిడి ధార్మిక సంస్థ పాలకమండలి చైర్మన్ నియమాకం కూడా ప్రభుత్వానికి ముఖ్యమే. ఈ పదవిలో ఉన్న నాయకులు ఎవరైనా అటు భక్తులకు ఇటు టిటిడికి సేవలందించి, చిన్న లోపాలు రాకుండా చూసుకోవాలి. రానున్న ఎన్నికల సమయంలో టిటిడి పాలకమండలి నియామకం కూడా కొంత సవాల్‌గా మారింది. జగన్ ఎంతో నమ్మకంతో వున్న వారికే చైర్మన్ పదవి కట్టబెట్టే అవకాశం ఉంది. ఇప్పుడున్న 25మంది సభ్యుల్లో ముగ్గురు నలుగురికి మళ్ళీ ప్రాధాన్యత లభించే సూచనలు లేకపోలేదు. మిగిలిన సభ్యుల ఎంపికలో ముఖ్యమంత్రి సొంతపార్టీకి చెందిన వారికి ప్రాధాన్యత కల్పించాల్సి ఉందనేది పరిశీలకుల విశ్లేషణ. ఇప్పుడు టిటిడి చైర్మన్ కుర్చీకోసం పలువురు నేతలు తమతమ ప్రయత్నాలు సాగిస్తున్నా జగన్ ఎవరికి దేవుని సేవ చేసుకునే అవకాశం కల్పిస్తారో? ఫిబ్రవరి రెండవ వారంలోపు స్పష్టత వస్తుందనే చర్చ జోరుగా ఉంది.

# సుదీర్ఘ విచారణ

రులు తనకు 160 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వడంతో విచారణకు వచ్చానని, ఈ క్రమంలో అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారని, ఇందులో తనకు తెలిసిన అంశాలపై సమాధానాలు చెప్పానని తెలిపారు. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తాను కోరానని, అవసరం అయితే మరోసారి విచారణకు హాజరు కావాల్సి వుంటుందని సిబిఐ అధికారులు వెల్లడించారని, దానికి తాను సిద్దంగా వున్నట్లు చెప్పానని ఆయన తెలిపారు. సిబిఐ అధికారుల సందేహాలను తాను నివృత్తి చేశానని ఆయన తెలిపారు. ఈ కేసులో తన విచారణకు సంబంధించి ప్రజలకు అన్ని వివరాలు తెలియజేయాలనే కారణంగా ఆడియో, వీడియో అనుమతిని కోరారని, అందుకు సిబిఐ అధికారులు అనుమతించలేదని ఆయన తెలిపారు. కాగా వివేకాంద రెడ్డి హత్య కేసును కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని అవినాష్ రెడ్డి తెలిపారు. విచారణకు సంబంధించిన అంశాలను తాను బహిర్గతం చేయలేనని ఆయన వెల్లడించారు. అంతకు ముందు అవినాష్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని లోటస్ ఫాండ్‌లో వున్న వై.ఎస్ సతీమణి విజయమ్మను కలిశారు. విజయమ్మతో భేటీ అయిన తరువాతే అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు.

ఈకేసులో ఇప్పటికే 248 మంది వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు సేకరించడం విదితమే. ఈ వాంగ్మూలం ఆధారంగా సిబిఐ అధికారులు తాజాగా అవినాష్ రెడ్డిని విచారించారని తెలిసింది. 2019 మార్చి నెలలో జరిగిన వివేకానంద రెడ్డి హత్య అప్పట్లో సంచలనం రేపింది. మొదట ఈ కేసును ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ చేబట్టింది. ఈ కే సులో అవినాష్ రెడ్డిపై ఆరోపణలు వచ్చినా ఆయనను ఇప్పటి వరకు విచారణకు పిలువలేదు. తొలిసారిగా సిబిఐ ఆయన్ను విచారించింది. మరోవైపు అవినాష్‌రెడ్డి విచారణ సందర్భంగా వైఎస్సార్సీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిబిఐ కార్యాలయానికి రావడంతో అక్కడ్డ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తకుండా వుండేందుకు పోలీసు లను మొహరించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కూడా మొహరించారు. విచారణ తరువాత అవినాష్ రెడ్డి వెళ్లిపోగా ఆయనతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు.

**మరో ఐదుగురిరి సిబిఐ తాఖీదులు, ఫిబ్రవరి 10న విచారణకు రావాలని ఆదేశం:** ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో ఐదుగురికి సిబిఐ అధికారులు తాజాగా తాఖీదులు జారీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న ఉమాశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి, శివశంకర్ రెడ్డిలకు సిబిఐ తాఖీదులు జారీ చేసింది. వీరిని ఫిబ్రవరి 10వ తేదిన కోఠిలోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని ఆదేశించారు.

## మొఘల్ గార్డెన్స్.. ఇక ‘అమృత్ ఉద్యాన్’

ఇకపై సరికొత్త నామధేయంతో కొనసాగనున్న ఈ ఉద్యానవనాన్ని ద్రౌపది ముర్ము రేపు ప్రారంభించనున్నారు. కాగా ప్రజల సందర్శన నిమిత్తం ఈ అమృత్ ఉద్యాన్‌ను జనవరి 31 నుంచి మార్చి 26 వరకు తెరిచి ఉంచుతారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ ఉద్యానవనం పూర్తిగా వికసించిన రంగురంగుల పువ్వులతో ఆహ్లాదకరంగా ఉంటుంది. 75 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగానే ఈ గార్డెన్స్‌ను అమృత్ ఉద్యాన్‌గా నామకరణంచేస్తున్నట్లు రాష్ట్రపతి ప్రెస్ అకాడమీ డిప్యూటి కార్యదర్శి నవికా గుప్తా తెలిపారు. శీతాకాలంలో ప్రతి ఏటా ఈగార్డెన్స్‌ను సందర్శకులకోసం తెరిచి ఉంచుతారు.

ఈ గార్డెన్‌ను ఎడ్విన్ ల్యూత్యేన్స్ డిజైన్‌చేసారు. 15 ఏకరాల్లో ఈ గార్డెన్‌ను విస్తరించారు. ముఘల్, ఇంగ్లీష్ పద్దతుల్లో వీటిని పెంచుతున్నారు. ప్రధాన గార్డెన్ రెండు ఛానళ్లుగా ఉంటుంది. నలుగుమూలల గార్డెన్ వచ్చేవిధంగా ముఘల్ ల్యాండ్‌స్కేప్‌తో రూపొందింది. మొత్తం ఆరు లోటస్‌ఆకారంలోని ఫౌంటేన్లు నిరంతరం పనిచేస్తుంటాయి. ఈ ఉద్యానవనంలో 2500 రకాల దహిలియాస్, 120 రకాల గులాబీలు ఉంటాయి. ఆర్కిటెక్ట్ కెటి రవీంద్రన్ మాట్లాడుతూ ఈ ఉద్యానవం పేరు మార్చడం సహేతుకం కానేకాదని గార్డెన్‌ను పర్షియన్ స్టైల్‌లోరూపొందించామని అందుకే ముఘల్ గార్డెన్స్ అని పేరుపెట్టారన్నారు. ఎడ్వర్డ్ ల్యూథియేన్స్ వైస్‌రాయ్ హౌస్‌ను డిజైన్‌చేసారని, ఇపుడు ఆభవనాన్ని మనం రాష్ట్రపతిభవన్ అని పిలుస్తున్నా మన్నారు. ఈ భవనం మొత్తం ముఘల్ శైలి ఉట్టిపడుతుందని, ఆయన చెప్పారు. ఎపిజె కలాం, రామ్‌నాథ్‌కోవింద్‌కాలంలో మరిన్ని గార్డెన్స్‌ను అభివృద్ధిచేసారు. వీటిలో రెండు ఔషధ వనమూలికల గార్డెన్స్ ఉన్నాయి. బోన్సాయి గార్డెన్‌కూడాఉంది. రాష్ట్రపతి కలాం మణిపురితరహా మేధోకుటీరాన్ని నిర్మించారు.

## యువ నాయకత్వాన్ని తయారు చేస్తా

బాధపడిందన్నారు. వారి సంగతి రాముడు (చంద్రబాబునాయుడు) చూస్తాడని పేర్కొన్నారు.

**వైఎస్సార్సీది సామాజిక అన్యాయం :** వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక సామాజిక అన్యాయం చేస్తోందని నారా లోకేష్ విమర్శించారు. గత ంలో దివంగత ఎన్టీఆర్ బిసిలకు 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తే చంద్రబాబునాయుడు 34శాతంకు పెంచారన్నారు. అయితే సిఎం జగన్‌రెడ్డి కేవలం 24శాతం మాత్రం అమలు చేస్తుండడంతో 15వేల మందికి ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం లేకుండా పోయిందన్నారు. చంద్రబాబుపై ఉన్న కోపం బిసిలపై చూపుతారా అని ప్రశ్నించారు. బిసిల్లో 140 కులాలు ఉంటే కేవలం 4కులాలకు మాత్రమే ఆర్థికసాయం అరకొరగా ఇచ్చారని మిగతా కులాలను పట్టించుకోలేదన్నారు. గతంలో తాము అమలు చేసిన ఆదరణ పథకాన్ని ఎత్తేశారన్నారు. రాష్ట్రంలో పన్నులు విపరీతంగా పెంచేశారన్నారు. సామాన్యులు బ్రతికే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. ఓ చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కుంటున్నారన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు ఉరితాళ్లుగా మారుతున్నాయని మీటర్ల కొనుగోలులో భారీ స్కాం జరిగిందని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ విధానాలతో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి నెలకొందన్నారు. కాగా పాదయా త్రలో భాగంగా నారా లోకేష్ మార్గమధ్యంలో రైతులు, విద్యార్థులు, ప్రజలను కలిసి వారి సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అర్థాంతరంగా ఆగిపోయిన వాల్మీకి, కురబ సంక్షేమ భవనాన్ని పరిశీలించారు. అనంతరం వాల్మీకి సంఘం, వన్నియకులక్షత్రియ సంఘం నేతలు, కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. నారా లోకేష్ వెంట పాదయాత్రలో ఎంపి రామ్మోహన్‌నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, అమర్‌నాథ్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా॥ సిపాయి సుబ్రమణ్యం, స్థానిక నేతలు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

**29-1-2023 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
అష్టమి మ.01-49; భరణి రా.12-34
వర్జ్యం ఉ.09-57 ల 11-34
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** వృధా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మిథునం:** ప్రముఖులను సందర్శిస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఆకస్మిక గృహ ప్రాప్తి.

**సింహం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల అప్రమత్తత అవసరం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** అకారణంగా ఆందోళన చెందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**మకరం:** ఉద్యోగులకు స్థాన చలనం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# నేత్ర పర్వం.. అరసవిల్లి సూర్యనారాయణ నిజరూప దర్శనం

## ఘనంగా రథసప్తమి వేడుకలు

### స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

### ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన భక్తులు

**శ్రీకాకుళం, జనవరి 28 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవం అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి జయంతి సందర్భంగా నిర్వహించిన రథసప్తమి వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. సూర్య జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హరిజవహర్ లాల్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తొలిపూజలు ప్రారంభించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ దేవాలయ అర్చకుల కమిషనర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.హరి సూర్యప్రకాష్ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ రథసప్తమి పర్వదినాన స్వామివారి తొలిపూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీ సూర్యనారాయణస్వామి నిజరూప దర్శనం ఆనందం కలిగించిందని, స్వామి వారి దర్శనానికి ఆంధ్ర భక్తులే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు పాల్గొనడం విశేషమన్నారు. జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వివిధ శాఖల సమన్వయంతో రథసప్తమి వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. తద్వారా భక్తులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, భక్తుల నిబంధనలు పాటిస్తూ దర్శనాలు చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

**స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు:** రాష్ట్ర పశుసంవర్థక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్‌సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్లు పిరియా విజయసాయిరాజ్, చిన్న శ్రీను, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాసరావు, పాలవలస విక్రాంత్, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

**స్వామి వారిని దర్శించుకున్న అధికారులు:** ప్రిన్సిపల్ సెక్రటరీ ఫర్ హోం, డిఐజి విజయకుమార్, విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.సన్యాసినాయుడు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జిఆర్.రాధిక, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతిరుపతులు, ఇతర అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు.



# రాష్ట్రప్రజలపై స్వామివారి ఆశీస్సులుండాలి

## తిరుమలేశుని దర్శించుకున్న సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు రాష్ట్రప్రజలకు కలగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. మాఘమాసంలో సూర్యజయంతి వేళ దేవదేవుడిని దర్శించుకోవడం సంతోషకరమన్నారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవంగా శనివారం ఉదయం నుండి రాత్రి వరకు జరిగే తిరుమలేశుని వాహనసేవలకు విచ్చేసిన భక్తజనానికి టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు, సేవలు అందిస్తున్నారని సిఎస్ అభినందించారు. డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు శనివారం వేకువజామున ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి అధికారులు జెఇఓ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జవహర్‌రెడ్డి దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని సన్నిధిలో మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను బహుకరించారు. అనంతరం రథసప్తమి వేడుకల సందర్భంగా జరిగిన తొలివాహనం సూర్యప్రభవాహన సేవలో డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

# సప్తగిరుల్లో శాస్త్రోక్తంగా సప్తవాహన సేవలు

## సూర్యప్రభతో మొదలై చంద్రప్రభతో సమాప్తం



**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమిఘడియల్లో శేషాచలంకొండల్లోని సప్తగిరులపై ఒకేరోజు సప్తవాహనాలపై శ్రీమలయప్పస్వామి భక్తులకు కటాక్షమిచ్చారు. సూర్యజయంతి పర్వదినాన శనివారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా బంగారు అశ్వాలతో పూన్చిన బంగారుసూర్యప్రభవాహనాన్ని మలయప్పస్వామి వాహనమండపం వద్ద వేంచేపుచేశారు. ఆలయ అర్చకులు, అధికారుల కర్పూర హారతులతో,అశేష భక్తజనం గోవింద నామస్మరణల మధ్య ఏడుకొండల స్వామి ఉత్సవమూర్తి మలయప్ప ఏడుగుర్రాలున్న సూర్యప్రభ అధిరోహించి మాఢవీధుల్లో ఊరేగారు. రథ సప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీస్తుశకం 1564నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోద యం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. కోవిడ్‌తో రెండేళ్ళ తరువాత మాఢవీధుల్లో రథసప్తమి వాహనసేవలు శని వారం జరగడంతో ఏడు వాహనసేవలను వీక్షించి ఏడుకొం డలవాడి ఆశీస్సులందుకునేందుకు అశేషసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం,ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా టీ,పాలు, కాఫీ, అల్పాహారం, అన్నప్రసాదాలు,తాగునీరు అందించారు. రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైంది సూర్యప్రభవాహనం. మలయప్పస్వామివారు సూర్యప్రభవాహనంపై ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చాడు. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్యభగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.50గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఉదయ త్పూర్వం నుండి ఎంతోమంది భక్తులు ఆసక్తితో నిరీక్షించి భక్తితో పారవశ్యంచెందారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి దంపతులు, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, జిఓలు బాలిరెడ్డి, గిరిధర్, ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, భక్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**వేడుకగా గరుడ,చక్రస్నానం:** రథసప్తమి పర్వదినాన ఒకేరోజు వివిధ సమయాల్లో వరుసగా ఏడు వాహనాలు తొలివాహనంగా సూర్యప్రభ, చిన్నశేష,గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై దేవదేవుడు మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి భక్తకోటిని కటాక్షించారు. చివర వాహనంగా రాత్రి 8గంటలకు చంద్రప్రభ వాహనంపై చల్లని దేవుడు మలయప్ప స్వామి దర్శనమివ్వడంతో భక్తులు మెల్లగా మాఢవీధుల్లోని గ్యాలరీల్లోంచి ఇంటిముఖం పట్టారు. సకలసేవలు భక్తులకు సంతృప్తికరంగా అందించడంతో స్వామివారిని వీక్షించి భక్తులు పులకించారు. వాహనసే వల్లో అత్యంత ప్రధానమైన గరుడసేవ, చక్రస్నానం మహోత్సవాన భక్తులు పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలాచరించి మోక్షం పొందారు. రథసప్తమి పర్వది నం సందర్భంగా శనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దు చేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసి, పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు సుమారు 1.50లక్షల మంది వరకు భక్తులు తిరుమలలో ఉండటం విశేషం.



# ఒబెరాయ్ హోటల్‌కు తిరుపతిలో 20 ఎకరాలు స్థలం

## కేటాయింపులపై పర్యాటకశాఖ ఎండి కన్నబాబు పరిశీలన

**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం. పర్యాటకకేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిలో భాగంగా తిరుపతినగరంలో అలిపిరి రోడ్డులో పర్యాటక స్థలం 20 ఎకరాలను లీజ్ కం రెంట్ విధానంతో ఒప్పందపత్రాలను మార్చుకోవడం జరిగిందని రాష్ట్రపర్యాటకశాఖ ఎండి కన్నాబాబు తెలిపారు. శనివారం మధ్యాహ్నం తిరుపతి అలిపిరిరోడ్డులోని దేవలోక్ వద్ద ఉన్న స్థలాన్ని లీజ్ కం రెంట్ ఒప్పందపత్రాలను ఒబేరాయ్ హోటల్‌లోని ప్రతినిధి రాజారామన్‌శంకర్, పర్యాటక ఎండి కన్నాబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒబెరాయ్ హోటల్స్ ప్రతినిధులకు పూర్ణకుం భం స్వాగతం పలికి భూ కేటాయింపులు వివరించారు. దాదాపు 100 కోట్ల రూపాయలతో ఈప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. పర్యాటకశాఖకు ఆదాయం సమకూర్చడం, వసతుల వంటివి కలగనున్నాయనిచెప్పారు. అలిపిరి వద్ద పర్యాటకశాఖ స్థలం 50 ఎకరాలు ఉండగా ఇందులో జూపార్కుబఫర్‌జోన్‌గా 7.37 ఎకరాలు, 10.32 ఎకరాలలో దేవలోక్‌నిర్మాణాలు, 20 ఎకరాలలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణాలు సాగనున్నాయన్నారు. శనివారం ఈ సందర్భంగా అలిపిరి వద్ద ఒబెరాయ్ హోటల్ ప్రతినిధులకు కేటాయించిన స్థలం హద్దులను చూపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఒబేరాయ్‌హోటల్ సిఇఓ ,ఎండి విక్రమ్ ఒబేరాయ్, కార్పొరేట్ అఫైర్స్ ప్రెసిడెంట్ రాజారామన్‌శంకర్, ఆఫీసర్ కల్లోల కుందా, పర్యాటకశాఖ ఆర్‌డి రమణప్రసాద్, డివిఎం గిరిధర్‌రెడ్డి ,డిటిఓ రూపేంద్రనాథ్‌రెడ్డి ,ఇఇ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సత్యవ్రత భాస్కరక్షేత్రంలో రథసప్తమి వేడుకలు

**శ్రీకాళహస్తి, జనవరి 28 ప్రభాతవార్త:** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణ ఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శనివారం పూజల్లో ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు. ఈ అభిషేకాల్లో ఇఓ వికెసాగర్‌బాబు దంపతులు పాల్గొని పూజలు జరిపించారు. ఆలయ ఇఓ సాగర్‌బాబు పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్యదేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కుకున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు. **సూర్యపుష్కరిణి జలాలతో ..**ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్యపుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. **ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోశనివారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. ఉత్సవంతో పాటు ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు రాగా వాహనాల మండపం వద్ద శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు. పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు. ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్స్పెక్టర్ నాగభూషణం , ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది, ఉత్సవానికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఎఎస్ఐ జనార్ధన్‌నాయుడు పర్యవేక్షించారు.

# భోళాశంకరుని సన్నిధి భక్తులకు పెన్నిధి


## తగ్గని రద్దీ: 20 వేల మంది దర్శనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతు పూజల దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. శనివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 20 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 65 అభిషేకాలు,36 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు.శనిశ్వరాభిషేకాలు 71 జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు.ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్న వారు విచ్చల విడిగా వ్యవహారిస్తున్నారు.వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరిని బయటకు పోమ్మంటే ఏమౌతుందో అనే భావం అధికారుల్లో చోటు చేసుకుంది. గతంలోఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు.అధికారులు అందించిన సమాచారం మేరకు దర్శనం టిక్కెట్లు 2403 అమ్ముడుపోయాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి ప్రసాదాల అమ్మకాలు కూడా సుమారు 20 వేలు దాటాయి.

**ప్యాకేజీలతో భక్తుల నెత్తిన టోపి:** భక్తులు భక్తి భావంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే ఇక్కడ నిలువుదోపిడికి గురౌతునన్నట్లు వాపోతున్నారు. బస్సు దిగినా, కారులో వచ్చినా లాడ్జిలతో పాటు ప్యాకేజిల సంప్రదాయం చోటు చేసుకుంది. గదితో పాటు సుదర్శనం అంటూ మభ్యపెడుతున్నారు. పట్టణంలోని లాడ్జిల్లో హెచ్చుశాతం ఒక వ్యక్తి పర్యవేక్షణలోనే సాగుతుంది. ఆయన ఆటోల వారితో ఒప్పందాలు. తమ లాడ్జిలకే వచ్చిన వారిని తీసుకొస్తే ‘మీకు సగం మాకు సగం’ అంటూ ఒప్పందం చేసుకొని గదులు చూపకుండానే ఆటోల వారు భక్తుల్ని మభ్యపెడుతున్నారు. వారికి చెప్పు మాట ఒక్కటే ఇక్కడ గదుల కొరత తొందరగా తీసుకోండి లేకుంటే గదులు దొరకవు.అంటూ భయపెట్టి ఒప్పిస్తున్నారు. లాడ్జిల యజమాని వద్ద తమ వాటా తీసుకుంటున్నారు. ఇక వారి తిప్పలు వారివే.ఇక ఈ లాడ్జిల నిర్వాహకులు పోలీసు బాసులకు గుట్టు చప్పుడు లేకుండా వారికి కావాల్సిన నజరానాలు అందిస్తున్నారు కాబట్టి వారు ఏం జరిగినా పట్టించుకోరు. చెన్నై నుంచి వచ్చే బస్సులు, రైల్వేస్టేషన్లో రైళ్ళు వచ్చినపుడు ఆటోల వారి హంగామా చూడతరమా? అన్నట్లు మారింది.ఇవన్ని పోలీసులకు తెలుసు కానీ మాకేం సంబంధం అన్నట్లు వ్యవహారిస్తున్నారు. కారణం ఆటోల వారి నుంచి మామూళ్ళు.ఇలా శివయ్య సేవలకు వచ్చే భక్తులు నొచ్చుకునే విధంగా వ్యవస్థ మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరిదిద్దే ప్రయత్నం చేయాలని పలువురు పరిశీలకులు కోరుతున్నారు.



# ఎస్వీబిసిట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీబిసిట్రస్ట్‌కు ఓ దాత 10 లక్షల రూపాయలు విరాళమందించారు. ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర 10లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి శనివారం ఉదయం అందజేశారు. ఈ సంస్థ ఇప్పటికే టిటిడికి 20లక్షలు విరాళంగా అందజేసింది.



# ఆకట్టుకున్న ‘ఆదిత్యహృదయం’ సూర్యాష్టకం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం తిరుమలలో జరిగిన తొలివాహనం సూర్యప్రభవాహన సేవలో టిటిడి తిరుపతి శ్రీవేంకటేశ్వర బాలమందిరంలో చదువుకుంటున్న వందమందికిపైగా విద్యార్థులు ఆలపించిన ‘ఆదిత్యహృదయం’,‘సూర్యాష్టకం’ సంస్కృతశ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమాఢవీధిలోకి సూర్యప్రభవాహనం చేరుకోగానే విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు ఆలపించారు. గతంలోనూ ఏడాదికోసారి జరిగే వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు,ఇతర ఉత్సవాల్లోనూ బాలమందిరం విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర శ్లోకాలను ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. సూర్యుడు సకల రోగనివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత.ఔషధీపతి అయిన చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధిపొందుతున్నాడు. ఈ ఆదిత్య హృదయం, సూర్యాష్టకమ్‌లో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహ ర్‌రెడ్డి దంపతులు, బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్,టిటిడి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి,సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇనాగేశ్వరరావు,ఆలయ డిప్యూటీ ఇఓరమేష్‌బాబు, బాలమందిరం విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మచిలీపట్టణంలో భారీగా దోపిడీ

# 150కాసుల బంగారం, రూ. లక్ష నగదు చోరీ

**మచిలీపట్టణం,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణంలో రాజుపేట లో భారీ గృహదోపిడి జరిగింది. సుమారు రూ.6లక్షలు విలువ చేసే 150 కాసుల బంగారం, రూ.లక్ష నగదును దొంగలు చోరీ చేసారు.ఈ ఘటనను ఆలస్యంగా గుర్తించారు. మచిలీపట్టణంలోని రాజుపేటలో నివాశముంటున్న పద్మనాభుని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి గృహ ప్రవేశానికి వెళ్ళారు. ఆయన శనివారం ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి దగ్గరకు వేసి ఉన్నట్లు గుర్తించారు.ఇల్లంతా చెల్లాచెదురుగా ఉంది.దాంతో భయంతో ఇంట్లో బీరువాలను చూడగా వాటిలో ఉంచిన 150 కాసుల బంగారు నగలు,రూ.లక్ష నగదు దొంగిలించుకుని వెళ్ళినట్లు గుర్తించారు.ఆ వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.జనంరద్దీగా ఉండే ప్రాంతంలో చోరీ జరగడం స్దానికుల్లో భయాందోళనలను కలిగిస్తోంది.పోలీసులు ఈ కేసుకు సంబందించి కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని నేరశోధన చేస్తున్నారు. పాత నేరస్తులపై వారు దృష్టిపెట్టారు.

# పట్టాభి ఒక పనికిమాలిన వ్యక్తి

## ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త :** పట్టాభి ఒక పనికిమాలిన వ్యక్తి. పట్టాబి ఎంతో సేపు ఒకరిపై బురదజల్లే కార్యక్రమం తప్ప ఆయనకు, ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం ఆయన ఉద్దేశ్యం ఈ పనికిమాలిన బోర్డులు, చైర్మన్లు అంటున్నారని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హయాంలో కుల కార్పొరేషన్‌లు ఇవ్వలేకపోయారు కావున పదవులు అనుభవించే వారందరు ప్రజలు సేవలు చేస్తున్నారని అన్నారు వారి చేసే సేవా కార్యక్రమాలకు అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి పదవులు ఎందుకు పూర్వ టీడీపీ ప్రభుత్వం ఎందుకు కార్పొరేషన్‌లు పెట్టలేకపోయిందని అన్నారు. బావనపాడుపోర్టు, మచిలీపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, ఎందుకు వారి హయాంలో నిర్మించలేక పోయారని ప్రశ్నిం చారు. పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చాలని చైర్మన్లు, డెరెక్టర్లు పెట్టడం జరిగింది. ఇవన్నీ టిడిపి హయాంలో ఎందుకు చేయలేకపోయారు. ఎదుటివారి మీద బురద జల్లాలి అనేదే పట్టాబి ప్రధాన ఉద్దేశ్యం. ఇన్ని సంవత్సరాలు పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు మన ప్రభుత్వ నిర్మించి అక్కడి ప్రజల చిరకాలం కోరిక మన రాష్ట్ర ముఖ్యమంత్రి తీరుస్తున్నారని అన్నారు.

# సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమకు అవార్డు

**తడ, జనవరి 28 ప్రభాతవార్త:** తడకు సమీపంలోని శ్రీసిటి పారిశ్రామికవాడలో సిద్ధార్థ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు అతిపెద్ద దిగుమతిదారు అవార్డు లభించింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ అవార్డు లభించినట్లు శ్రీసిటి ప్రతినిధులు తెలిపారు. అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవం 2023 సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉన్నతాధికారులు ఈ అవార్డును కంపెనీ ఎండి నిశ్చల్‌పాధ్యకి అందజేశారు. ఏడాది కాలంలో సిద్ధార్థ లాజిస్టిక్స్ 1.47 లక్షల కోట్ల దిగుమతులతో పాటు 16293 కోట్ల దిగుమతి సుంకం చెల్లించిందన్నారు. పరిశ్రమ సిబ్బంది అత్యుత్తమ పనితీరు, సమష్టి కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కినట్లు నిశ్చల్‌పాధ్య తెలిపారు. ఇది తమకెంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటి ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్భంగా సిద్ధార్థ లాజిస్టిక్స్ వారికి అభినందనలు తెలిపారు. అతిపెద్ద దిగుమతిదారుతో పాటు దిగుమతి సుంకం చెల్లింపుదారుగాను ర్యాంకు సాధించడం పట్ల శ్రీసిటికి కూడా గర్వకారణంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఫ్రీ ట్రేడ్ మరియు వేర్ హౌసింగ్ జోన్ ఒక అవకాశంగా భావించి సిద్ధార్థ లాజిస్టిక్స్ 2014లో ఇక్కడ తన యూనిట్‌ను ప్రారంభించింది. ఇది వివిధ విదేశీ, స్వదేశీ కంపెనీలకు చెందిన డిఫెన్స్ ఏరోస్పేస్, బంగారు లోహాలు తదితర ఉత్పత్తులకు గిడ్డంగి సదుపాయాలను కల్పిస్తూ కస్టమర్లకు ఎంతో ప్రయోజనకరంగా, లాభదాయకంగా ఉంటూ అభివృద్ధి పురోగమన బాటలో పయనిస్తోంది.




సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమకు అవార్డు బహూకరిస్తున్న దృశ్యం

# రైతుల జీవితాల్లో పత్తి కల్లోలం

వాణిజ్య పంటల్లో ప్రధానంగా పత్తి సాగు జూదంగా మారి రైతుల జీవితాలతో ఆటలాడుతోంది. ప్రకృతి వైపరీత్యాలకుతోడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా పత్తి రైతులు తీవ్రఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. ఈమారు వాణిజ్య పంటలు సాగుచేసిన రైతాంగం తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. ఒకవైపు తుఫానులు, భారీ వర్షాలు, వరదలు, మరోవైపు కల్తీ, నకిలీ విత్తనాలు, అంతుబట్టని తెగుళ్ళ,తీరా పంటచేతికొచ్చే సమయానికిమార్కెట్‌లో ధరలు పతనం వెరసి వాణిజ్య పంటలు రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తిదిగుబడి, వాటిధరలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు అంతంత మాత్రంగా దిగుబడి అయినపంట అమ్మబోయేసరికి ధరలు పతనం కావడం జీర్ణించుకోలేకపోతున్నారు. ఫలితంగా భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పత్తి రైతులు నిరాశతోఉన్నారు. వాణిజ్య పంటలను నమ్ముకుని అధికకౌలు చెల్లించి, భారీగా పెట్టుబడులు పెట్టిన కౌలురైతులు మరింత దయనీయంగా ఉన్నారు. మన దేశంలో ఆహార పంట అయిన వరితర్వాత పోటీగా పండిస్తున్న పంట పత్తి అని చెప్పుకోవచ్చు. పత్తి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అధిక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలో పత్తిపంట సాగుపై 60 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగాను, వాణిజ్యం, ప్రాసెసింగ్ లాంటి పరోక్షపద్ధతుల్లో మరో 4.50కోట్లమంది ప్రజలు ఆధారపడి ఉన్నారు.ప్రపంచ వ్యాప్తంగా లెక్క చూసుకుంటే 854.34 లక్షల ఎకరాల్లో పత్తి సేద్యం జరుగుతోంది. ఇందులో భారత దేశంలో 226.65లక్షల ఎకరాలకు సగటు పత్తి సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలోఉన్నా,ఉత్పత్తిలో చాలాదిగువస్థాయిలో ఉంది. చైనా 60.75లక్షల టన్నులతో మొదటి స్థానంలో ఉండగా, అమెరికా రెండో స్థానంలో, భారత్ మూడోస్థానం,పాకిస్థాన్ నాల్గవ స్థానం లోఉన్నాయి.భారతదేశం ప్రపంచ సగటు కన్నా చాలా తక్కువగానేఉంది.ఈ పరిస్థితుల్లోఅంతర్జాతీయ ఏజెన్సీలు2022-23లో ప్రపంచవ్యాప్తంగా పత్తి ఉత్పత్తి తగ్గుతుందని తెలిపాయి.

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఒకప్పుడు తెల్ల బంగారంగా విరాజిల్లిన పత్తిసాగు నేడు రైతుల జీవితాల్లో కల్లోలాన్ని సృష్టిస్తోంది.అతివృష్టి, అనావృష్టి, చీడపీడలతో దిగుబడులు తగ్గడం, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరంగా లేకపోవడం, బహిరంగ మార్కెట్‌లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య నేడు మార్కెట్‌లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. దేశంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 320 లక్షల ఎకరాల్లో పత్తి సాగుకాగా, 350 లక్షల బేళ్ల దూది ఉత్పత్తి అవుతుందని కాటన్ కార్పొరేషన్ అంచనా వేసింది. దేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పత్తి సాగు జరుగుతోంది. దేశవాళి విత్తనాల స్థానే అధిక దిగుబడుల కోసం అంటూ 1965లో పత్తి సాగులో హైబ్రీడ్ విత్తనాలు ప్రవేశించాయి. ఈ విత్తనాల వల్ల కొంతమేర దిగుబడి పెరిగినా, విత్తనాల ఖర్చు, ఎరువులు, పురుగుమందు వాడకం వల్ల పంట ఖర్చు పెరగడంతో రైతాంగానికి ఆశించిన మేర కలిసి రావడం లేదు. ఇక మార్కెట్ విషయానికి వస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరను బట్టి దేశం నుండి ఎగుమతులు ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ మార్కెట్ కన్నా మన దేశ పత్తి ధర తక్కువగా ఉన్నప్పుడు ఎగుమతులు జరిగి ఎక్కువ ఉన్నప్పుడు ఎగమతి స్తంభిస్తోంది. మరోపక్క ప్రపంచ మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత పత్తిపోటీ పడలేకపోతోంది. అందుకు పత్తి రేటు ఎక్కువగా ఉండటమే కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు పత్తి రైతులకు పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తున్నాయి.అమెరికా మొత్తం పత్తి ఉత్పత్తి విలువ 200కోట్ల డాలర్లు. ఇదే సమయంలో అంతకు మించిన సబ్సిడీ రైతులకు అందుతోంది.పెద్దఎత్తున అందుతున్న సబ్సిడీతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల పత్తిని ప్రపంచ మార్కెట్లలో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పత్తి ఎగుమతులు అక్టోబరు నుండి జనవరి కాలంలో దేశంనుండి ఎక్కువగా జరుగుతున్నాయి. 2022-23 సీజన్‌లో పత్తి ఎగుమతి 30 లక్షల బేళ్లుగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ఇండియా అంచనా వేసింది. గత సీజన్ కంటే ఇది30శాతం తక్కువ.అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పత్తి ధరకన్నా 5 నుండి 7 శాతం వరకూ ధర తక్కువగా ఉండటంతో వియత్నాం, బంగ్లాదేశ్‌లు అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరలకు ఒడిదుడుకులు తప్పడం



లేదు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. మార్కెట్లలో పత్తి ధర గత కొంతకాలంగా 6 నుండి 8వేల రూపాయల వరకూ మాత్రమే కొనసాగుతోంది. ఈ పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభంలో 10 వేల రూపాయల వరకూ ధర పలికిన పత్తి ఇప్పుడు కొన్ని మార్కెట్లలో అయితే 6,100 రూపాయల నుండి గరిష్టంగా 7 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో భారీగా నష్టాలు వస్తున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి లింట్, దూదికి, సీడ్ గింజలకు డిమాండ్ పడిపోవడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదికంటే పత్తి దిగుబడి తగ్గినా ధరమాత్రం పెరగడంలేదు. గత ఏడాది సీజన్ ప్రారంభమై నుండి నెమ్మదిగా పెరుగుతూ 14,700 రూపాయలకు చేరింది. అప్పటికే రైతుల వద్ద నుండి 10 నుండి 15 శాతం పత్తి మినహా మిగిలినదంతా దాదాపు వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత ధరను పెంచారు. దీంతో వ్యాపారులు మాత్రం లాభపడగా, రైతులు నష్టాల పాలయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్రస్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తిచేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరో పక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా,తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ప్రస్తుత ధరలను బట్టి ఎకరానికి 10 వేల రూపాయల నుండి 12వేల రూపాయలు మాత్రమేవస్తోంది కానీ పెట్టుబడిమాత్రం ఎకరానికి మెట్ట భూమిలో 30వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. అదే మాగాణి భూముల్లో అయితే మరో 5వేల రూపాయలను ఎక్కువగా ఖర్చు చేశారు. కౌలు రైతులు అయితే నీటి పారకం ఉన్న భూములను ఎకరానికి 20వేల రూపాయలు,మెట్టకు 5వేల రూపాయలకు పైగా గుత్తకు తీసుకున్నారు. వానాకాలంలో తెలంగాణ మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాల్లోనూ పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 48,95,905 ఎకరాల్లో పత్తిసాగైంది.అంతకు ముందు ఏడాది 50,67,151 ఎకరాల్లో సాగు కాగా, దాని కంటే ఈసారి దాదాపు 2లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 26 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 16.62లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ప్రధానంగా గుంటూరు, కృష్ణ, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా వేశారు. అయితే వానాకాలం సీజనులో జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి.అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండో సారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుకు మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈసారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. అంతేకాకుండా అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులు, నకిలీ విత్తనాలు, తెగుళ్ల తదితరకారణాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరానికి 15నుండి 18 క్వింటాళ్లు దిగుబడి ఆశించినా 7నుండి 8 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. మరోపక్క కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా తెలంగాణలో పత్తిసాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీరంగు పురుగు ప్రభావం తదితరకారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5క్వింటాళ్లు కూడా రాలేదని లెక్కతేల్చారు. 2021-22 వానాకాలం సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయింది.ఒక బేలుకు 5.50క్వింటాళ్ల చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తిఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్ళు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం. ●

# 'గ్రేటర్' పరీక్ష!

**ఎ.వి.వి ప్రసాద్**

త్రిపుర

ఎన్నికల తేదీలు తెలియడంతో ఈశాన్యం రాజకీయంగా మరింత బరువెక్కింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్. ఈ మూడు చిన్న రాష్ట్రాలకు ఫిబ్రవరి 16,27న ఎన్నికలు జరుగుతాయి. చూడడానికి విస్తీర్ణంలో చిన్న రాష్ట్రాలే అయినా, రాజకీయంగా పెద్ద రాష్ట్రాలతో సమానంగానే తూగుతుంటాయి. మూడు రాష్ట్రాలలో కలిపి 180 అసెంబ్లీ సీట్లు ఉండడంతో అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దాని ప్రభావం ఎక్కువగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ప్రస్తుతం త్రిపురలో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఐపిఎఫ్‌టి (ఇండైజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) అధ్యక్షుడు,రాష్ట్రమంత్రి అయిన ప్రేమ్‌కుమార్ రియాంగ్, తిప్రామోథా చీఫ్ ప్రద్యోత్‌మాణిక్యదేవ్‌వర్మ మధ్యగతవారం అసోంలో జరిగిన చర్చలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.గ్రేటర్ త్రిపుర ఏర్పాటు కోసం పోరాడే శక్తులన్నీ ఏకం కావాలంటూ రియాంగ్ ఇచ్చిన పిలుపునకు స్పందన అధికంగానే కనిపిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో వామపక్షాలు, ఐపిఎఫ్‌టికి కూడా గణనీయమైన ప్రాబల్యమే ఉంది.2018లోజరిగిన ఎన్నికలలో43.6శాతం ఓట్లు, 33సీట్లతో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటికి, చాలాకాలం నుంచి ఆధిక్యతలో ఉన్న వామపక్షాలు కూడా 44.4శాతం ఓట్లతో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నాయి. అయితే సీట్లుమాత్రం 16కంటె దక్కించుకోలేకపోయాయి. ఆ ఎన్నికల్లో 7.4 శాతం ఓట్లతో ఎనిమిది సీట్లు సాధించిన ఐపిఎఫ్‌టి బిజెపితో కలిసి పోటీచేసింది గాని, ఈఎన్నికల్లో రూటు మార్చుకొనేలా కనిపిస్తోంది. త్రిపురలోని గిరిజన ప్రాంతాలతో ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని రియాంగ్ చాలా కాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదేళ్లలో ఒక్కసారికూడా బిజెపి తనతో ఈడిమాండ్‌పై చర్చించలేదనీ,అందుకే ఈసారి బిజెపితో కలిసినడువరాదని నిర్ణయించామనీ ఆయన అంటున్నారు.గ్రేటర్ తిప్రాల్యాండ్ కోసం2009 నుంచి వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌తోనే రియాంగ్ బృందం గత ఎన్నికల్లో బిజెపితో ఒప్పందం చేసుకొని ఉమ్మడిగా పోటీ చేసింది.ఈ ఎన్నికల్లో రియాంగ్ రూటు మార్చుకుంటే బిజెపి సీట్లు గణనీ యంగా తగ్గే అవకాశాలుంటాయి. గ్రేటర్ త్రిపుర డిమాండ్ చేస్తున్న రాజకీయ పార్టీలో 20సీట్ల దాకా ఉంటాయని రియాంగ్ వాదం. అందువల్ల తమకు మద్దతిస్తేనే బిజెపితో చేయి కలుపుతామని ఆయన అంటున్నారు. నిజానికి, ఎన్నికలు జరగనున్న మూడురాష్ట్రా లలోను బిజెపి భాగంగా ఉన్న కూటములే అధికారంలో ఉన్నాయి. త్రిపురలో పూర్తి మెజారిటీతో గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి చతుర్ముఖ పోరును ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఐపిఎఫ్‌టితో ఈసారి పొత్తు కుదిరే అవకాశం లేకపోవడంతో, ప్రాంతీయ పార్టీలనుబిజెపి ప్రధానంగా ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. 2018లో విప్లవ్‌దేవ్‌ను సిఎంగా ఎంపిక చేసిన బిజెపి ఆయన పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో మాణిక్ సాహాను సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. అయితే వర్గపోరును ఆయన కూడా ఎక్కువగానే ఎదుర్కొంటున్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, సాహాకు సిఎం పదవి ఇవ్వరాదంటూ డిమాండ్లు వినిపిస్తుండడంతో, కొత్త అభ్యర్థికోసం పార్టీ వెదుకుతున్నట్లు సమాచారం.సిఎం అభ్యర్థిని ఇంకా ప్రకటించనప్పటికి, ఆ అంశంపై చర్చోపచర్చలు విస్తృతంగానే సాగుతున్నాయి. సుదీర్ఘకాలం త్రిపురలో అధికారం చెలాయించి గత ఎన్నికల్లో ఓడిన లెఫ్ట్‌ఫ్రంట్ ఈసారి కాంగ్రెస్‌తో చేతులుకలిపి బిజెపిని అధికారంలోకి రాకుండా చేయాలనే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే గతఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్ ఈసారి మాత్రం అంతకంటె ఎక్కువ ఫలితాలు ఎలా సాధించగలదనే ప్రశ్న వినిపిస్తోంది.ఇటీవల అమిత్‌షా రాష్ట్రంలో పర్యటించి 'జన విశ్వాస్ యాత్ర'కు శ్రీకారం చుట్టిన తర్వాత బిజెపి నేతలమధ్య సయోధ్య కుదిరినట్లు కనిపిస్తున్నా, సాహా వర్గం, విప్లవ్‌దేవ్ వర్గాలు పరస్పర విమర్శలు చేసుకుంటూ రోడ్డెక్కుతున్నాయి. ఐపిఎఫ్‌టితో కలిసి ఆయన పోటీచేస్తే బిజెపికి మళ్లీ మెజారిటీ రాకపోవచ్చనే భావిస్తున్నారు. బిజెపికి చెందిన ఓ ఎమ్మెల్యే, మరికొందరు నాయకులు ఇటీవలే తిప్రామోథాలోకి ఫిరాయించారు. మరికొందరు కూడా కొద్ది రోజుల్లోనే ఆపార్టీలోకి వెళ్తారనే వినిపిస్తోంది. అదే జరిగితే బిజెపి కూడా బలహీనపడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోఉన్న తృణమూల్ కాంగ్రెస్ ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ప్రాబల్యం పెంచుకొనడానికి చేస్తున్నకృషిలో భాగంగా ఈసారి త్రిపురలో కూడా పోటీ చేయడానికి సిద్ధమవుతోంది. త్రిపురలో బెంగాలీ భాషమాట్లాడే వారు కూడా గణనీయంగానే ఉన్నందున అక్కడ తనఅదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తోంది. రెండు దశాబ్దాలుపైగా అధికారం చెలాయించిన కమ్యూనిస్టులను మట్టికరిపించిన ఉత్సాహంతో ఈసారి 50సీట్లు గెలవాలని బిజెపి భావిస్తున్నా, ప్రాంతీయ పార్టీలు బలపడడంతో బిజెపికి విజయావకాశాలు సన్నగిల్లాయని విశ్లేషకులు భావిస్తున్నారు.కాంగ్రెస్‌కు దాదాపురెండు శాతం ఓట్లు ఉండగా, ప్రాంతీయ పార్టీలకు దాదాపు 14 శాతం ఓట్లు ఉన్నాయి. ఐపిఎఫ్‌టి, తిప్రామోథా, మరికొన్ని చిన్న పార్టీలు కాంగ్రెస్ కలిస్తే దాదాపు 18శాతం ఓట్లు కనిపిస్తాయి. ఈలోగా మరికొంత బలం పెంచుకోగలిగితే కాంగ్రెస్‌తో కూడిన ప్రాంతీయ పార్టీలకూటమికి విజయావకాశాలు మెరుగుపడతాయి. అయితే ప్రాంతీయ పార్టీలను తనవైపు తిప్పుకోగలిగితే బిజెపి చాలాతేలికగానే 50సీట్లుసాధించగలుగుతుంది. అలా జరగాలంటే గ్రేటర్ త్రిపుర ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏంచేస్తుందో చూడాలి. ●



కమలం

# 'ఉరి'కొయ్యపై ఉద్యమకారులు!

**గన్ని మోహన్**

ఇరాన్

ప్రపంచదేశాల్లో సాధ్యమైనంతవరకూ ఉరి శిక్షను అమలుచేయడం నిలిపివేసినా కొన్ని దేశాల్లో మాత్రం ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి మతఛాందసవాద దేశాల్లో వీటిని మరింతగా అమలు చేయడం చూస్తుంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఇంతటి క్రూరత్వం దాగిఉందా అన్న ప్రశ్న రాకమానదు. ఇటీవలి కాలంలో ఇరాన్ 50 మందికిపైగా ఉరిశిక్షను అమలు చేసిందన్న వార్తలు ప్రపంచాన్ని గగ్గుర్పాటుకు గురిచేసాయి. కొత్త సంవత్సరం ప్రారంభించి నెల రోజులు గడవకముందే 55 మందిని ఉరితీసిన ఇరాన్ పాలకపక్ష వైఖరిని ఇపుడు ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు కూడా మహిళలు బురఖాధారణపై జరుగుతున్న నిరసనల కారణంగా పిన్నవయసువారిని కూడా హింసించి వేధించి చంపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైగా మోరల్ పోలీసింగ్‌పేరిట మహిళలపైనా ఇరాన్‌పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శిస్తుండటం ప్రపంచవ్యాప్తంగా విమర్శల పాలవుతోంది. నిరసనలకు దిగారన్న అభియోగాలపైనే నలుగురు పిన్నవయసులను ఉరితీసింది. ఎక్కువ మంది అంటే 37 మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసి మరణశిక్షను అమలుచేసిందన్న వాదనలు వస్తున్నాయి. ఈ సంఘటనలను అధికారికంగా ప్రభుత్వం ఎక్కడా ఖండించడంలేదు, అలాగని అంగీకరించడం కూడా లేదు. మత్తుమాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో అరెస్టు చేసిన వారికి కూడా ఉరిశిక్ష అమలు చేస్తోంది. ఇరాన్‌లో పాలక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా రానున్న రోజుల్లో కనీసం 107 మందిపై ఈ ఉరిశిక్ష లేదా మరణశిక్షను అమలుచేసే ప్రమాదాలు లేకపోలేదని లేదా మరింత కఠిన శిక్షలు విధించే అంశం ఇరాన్ పరిశీలనలో ఉండి ఉండే ఉంటుందని వినవస్తోంది. వాస్తవానికి ఇటీవలికాలంలో ఇరాన్‌లో మరణశిక్షలు అమలుచేయడం మరింతగాపెరిగింది. ఇస్లామికి రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అమలుచేస్తున్న ప్రతి మరణశిక్ష కూడా రాజకీయకోణం నుంచి చూసి అమలు చేస్తున్నదేనని, సమాజంలో ప్రభుత్వం పట్ల భయం కలిగించే విధంగాను, అరాచకం జరుగుతుందన్న ఆందోళనను కలిగించేందుకే ఈ మరణశిక్షలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం నుంచి వీటిపై అంతగా స్పందన లేకపోవడం, చైతన్యం లేకపోవడం కూడా ఒక కారణంగా మానవహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. భారీ ఎత్తున విమర్శలు ఎదురవుతున్నా ఇరాన్ మాత్రం తన తీరును మార్చుకోవడంలేదు. నిరసనలనుంచి తప్పించేందుకు భయపెట్టి వారిని నిరసనలు మాన్పించేందుకు ఇరాన్ ఇలాంటి క్రూరత్వానికి పాల్పడుతున్నదని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. మెహసా అమ్ని అనే 22 ఏళ్ల యువతి మృతి అనంతరం ఇప్పటివరకూ కూడా ఇరాన్‌లో భారీ ఎత్తున నిరసనలు పెరుగుతున్నాయి. దేశంలో మహిళల వస్త్రధారణకు విధించిన ఆంక్షలు, మార్గదర్శకాలను నిరసన తెలిపిన ఆమెను ఎథికల్ పోలీసులు అదుపులోకి తీసుకుని హింసించడం వల్లనే చనిపోయింది. ఇరాన్‌లో అమలు చేస్తున్న ఉరిశిక్షలు ప్రభుత్వ ప్రాయోజిత హత్యలేనని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం కూడా భావిస్తున్నది. ఎక్కువ శాతం అదుపులోనికి తీసుకున్నవారిని పోలీసులు తల్లికిందులుగా వేలాడదీసి కొట్టడం, విద్యుత్‌షాక్‌లు ఇవ్వడం, తలకు తుపాకీని గురిపెట్టి మరీ కాలు స్తామని బెదిరించి మానసికంగా హింసించి వేధించి మరీ హత్యలు చేస్తున్నారని అమ్నెస్టీ వంటి హక్కుల సంస్థలు ఆందోళనతో ఉన్నాయి. ఇరాన్‌లో మరణశిక్ష లేకాదు ఎక్కడ నిరసనలకు పాల్పడినా శిక్షలు కూడా కఠినంగానే అమలవుతున్నాయి. వృషణాలపై ఐస్‌ను పెట్టి మరీ వేధించడం, చనిపోయేంతవరకూ వారిని కొట్టి హింసించడం, ఎలుకలు ఉన్న గదుల్లోకి పంపించి రోజుల తరబడి వేధించడం వంటి చర్యలు అక్కడ మామూలయిపోయింది. ఆసుపత్రులకు చేర్పించడం అనేది అక్కడి దర్యాప్తు అధికారులకు అసలు తెలియదు. ఇలాంటి విచక్షణారహిత, క్రూరమైన శిక్షలను అమలు చేయడం అనేది ఒక్క ఇరాన్‌కే చెల్లిందన్న వార్తలను కూడా కొట్టిపారేయలేం. ప్రజాస్వామిక దేశాల్లో అయినా ఇలాంటి ఘాతుకాలపట్ల చైతన్యం రావాలి. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఇందుకు వేదిక కావాలి. ఎంత ఆదేశం అంతర్గత వ్యవహారం అయినా వందలాది మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసే మరణశిక్షలను అమలు చేయడం హింసించి మరణానికి కారకులు కావడం అనేది సభ్యసమాజం అంగీకరించని అంశం. ఇతర దేశాలతో పోలిస్తే ఇరాన్‌లో ఇలాంటి శిక్షలు అమలు చేయడం కొత్తేమీ కాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు పాల్పడినా, ఆందోళనలు చేపట్టినా, ఉద్యమాలు నడిపినా వారిని అదుపులోకి తీసుకుని వారిని కుటుంబ సభ్యులకుసైతం తెలియనీయకుండా చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు. అంతేకాకుండా అదుపులోకి తీసుకున్నవారిచేత కెమేరా ముందు నిలుచోబెట్టి నిర్బంధంగా నేరం అంగీకరింపచేయడం వంటివి కూడా చేస్తుంటారు. మాటవినని, దర్యాప్తు అధికారుల ఆదేశాలు పెడచెవిన పెడితేచాలు ఎక్కడలేని హింసాత్మక కార్యాచరణ తక్షణమే అమలుకు వస్తుంది. ఉత్తరకొరియాలో ఇలాంటి సందర్భాలు మరింత ఎక్కువనే చెప్పాలి. నియంతపాలన, లేదా ఏకపక్ష పాలన విధానం అమలవుతున్న దేశాల్లో వీటిని ఎక్కువ అమలు చేస్తుంటారు. సంఘ విద్రోహులు, డ్రగ్స్ మాఫియాకు అమలు చేసే ఇలాంటి క్రూరమైన శిక్షలను ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై అమలుచేస్తున్న ఇరాన్ పాలకులు క్షమార్హులు కాదన్నది నిర్వివాదాంశం. ●




ఇరాన్

# మోటారు వాహనాల చట్టసవరణను రద్దు చేయాల్సిందే!



నీలం సంపత్

ప్రపంచ వాహనాల సంపదలో కేవలం ఒక శాతం వాహనాలను మాత్రమే కలిగివున్న మనదేశం ప్రపంచ రహదారి ప్రమాదాల్లో మాత్రం 11శాతం వాటాను మోస్తున్న అప్రతిష్టతో యేటా4.12 లక్షల రహదారి ప్రమాదాల్లో 1.53లక్షల మంది రోడ్డు యూజర్ల ప్రాణాలను కబళిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రహదారి ప్రమాదాలలో ఎవరు ప్రాణాలను కోల్పోయినా వారి న్యాయాత్మక వారసులు, బంధువులు ఆ గుండెకోతనుండి బయట పడటానికి ఎంత కాలం పడుతుందో ఇదమిత్తంగా చెప్పలేం. మరోవైపు గ్రామీణ భారతంలో సరైన వైద్యసదుపాయాలు లేక బీమాపై ఎలాంటి అవగాహన లేక అమెరికా లాంటి అగ్రరాజ్యంతో పోలిస్తే ప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య చాలా ఎక్కువే. ఈనేపథ్యంలో ప్రమాదాలో మరణించిన వారి ప్రాణాల విలువను డబ్బుల రూపంలో వెలకట్టడం అసాధ్యమే అయినా ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికిఆర్థికంగా ఎంతోకొంత సాంత్వన చేకూర్చడంతోపాటు ప్రమాదాల్లో విధ్వంసానికి గురై తుక్కుగా మారిన లక్షల రూపాయల విలువైన వాహనాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతనుండి బీమా సంస్థలువైదొలగకుండా చేయడానికి అవసరమైన సకలచర్యలను ప్రభుత్వాలు తీసుకోవాల్సిందే. నిజానికది వాటి రాజ్యాంగపరమైన బాధ్యతగా అభివర్ణించకతప్పదు. 1939లో బ్రిటిష్ పాలనలో జారీ చేయబడిన ఈ చట్టం రహదారి ప్రమాదాలలో మరణించిన వారి న్యాయాత్మక వారసులు కుటుంబ సభ్యులకు సముచిత పరిణామలో నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను వివిధ బీమా సంస్థలూ ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందేనని చెప్పే క్రమంలో సదరు పరిహారాన్ని ఏ గరిష్ట పరిమితి లేకుండా ఎప్పుడైనా క్లెయిమ్ చేసే వెసులుబాటును కల్పించింది. తద్వారా రహదారి ప్రమాదాలలో వ్యక్తులు మరణించినప్పుడు ఆ భయంకర మానసిక వేదన నుండి సదరు కుటుంబాలు బయటపడటానికి చాలా సమయం పడుతుందనీ, ఆ తర్వాతే నష్టపరిహారం కోసం బీమా సంస్థలను ఆశ్రయించాలనే ఆలోచన అనివార్యంగా వస్తుందనే కఠోర సత్యాన్ని గుర్తించిన నేపథ్యంలో ఎంతోమానవీయ కోణంలో, మరెంతో ప్రాక్టికల్‌గా రహదారుల ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల సభ్యుల మానసిక వేదనను పరిగణనలోకి తీసుకున్న పరాయిపాలకులు చట్టంలో ఈ విధానాన్ని పొందుపరచడం అభినందనీయమే.ఆ తర్వాత ఓ యాభైఏళ్లపాటు ఎలాంటి మార్పులూ, చేర్పులు లేకుండా కొనసాగిన ఈ చట్టానికి సెక్షన్ 166(3)ని జోడించడం ద్వారా 1988వ సంవత్సరంలో రహదారుల ప్రమాదాలలో మరణించిన వారుసంబంధిత బీమాసంస్థల నుండి నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి ఓ ఆరు నెలల కాల పరిమితిని నిర్ణయించి ఆ గడువు ముగిసినతర్వాత ఎలాంటి పరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది.అసలే అనేక సాంకేతిక కారణాలు క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన పత్రాలు, రకరకాల కొర్రీల సాకుతో ప్రమాదాలలో మరణించినవారి కుటుంబాల సభ్యులకు నష్టపరిహారాన్ని ఎగవేయడానికి ప్రయత్నించే మెజారిటీ బీమా సంస్థలకు ఈ సెక్షన్ వెన్నుదన్నుగా నిలిచిందని చెప్పకతప్పదు.తదనంతరం ఓఐదు సంవత్సరాల విశ్లేషణ, అంతర్మథనం తర్వాత1994లో ప్రభుత్వం తనతప్పును తానే సరిచేసుకునే క్రమంలో మోటార్ వెహికల్ చట్టంలోని సదరు గరిష్ట కాల పరిమితి నిబంధనను తొలగిస్తూ మానవీయ కోణాన్నిమళ్లీ ఆవిష్కరించిందని చెప్పకతప్పదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19,20లను గౌరవిస్తూ ప్రభుత్వాలు తమది సంక్షేమ రాజ్యమేనని రుజువు చేసుకోవాలంటే ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేయాల్సిందే. అయితే దానికి భిన్నంగా ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నా అవి రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో 2019లో ఇరవైఐదేళ్ల క్రితంరద్దు చేసిన మోటార్ వాహనాల చట్టం1988లోని సెక్షన్ 166(3) మళ్లీ పునరుద్ధరించడం ద్వారా ప్రజల సంక్షేమానికి భంగం కలిగించే బీమా క్లెయిమ్ కోసం గరిష్ట కాలపరిమితితో పాటు నష్టపరిహారం ఐదు లక్షలకు మించి ఉండకూడదనే నిబంధనను మళ్లీప్రవేశపెట్టింది. 1994 లోనే చరమగీతం పాడిన సదరు అమానవీయ ఆరు నెలల గరిష్ట కాలపరిమితి నిబంధనను మళ్లీచేర్చడం ద్వారా రహదారి ప్రమా





దాలలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని తిరస్కరించే వెసులుబాటును ఓ కానుకగా బీమా సంస్థలకు అందించడంతోపాటు, నష్టపరిహారం ఐదులక్షలకు మించరాదనే నిబంధనలు, ఈ దేశంలో ఎంతో బలమైనవైన బీమా సంస్థల లాబీయింగ్ లోబడి కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యలేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనితో రహదారి ప్రమాద కారణాల బాధిత కుటుంబాలు ఆరు నెలల్లోపు నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయని పక్షంలో వారికి శాశ్వతంగా నష్టపరిహారం దూరమై వారి కుటుంబాలు ఆర్థిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ఇకపోతే మొత్తం రోడ్డు ప్రమాదాలలో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మరణిస్తున్నవారు 30 శాతం కాగా వారి విషయంలో కేవలం 90రోజులలోనే నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాలనే నిబంధన అత్యంత అమానవీయమైనదిగా అభివర్ణించక తప్పదు. గతేడాది తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఓ రహదారి ప్రమాద మరణం నష్టపరిహారం కేసు విచారణ సందర్భంగా ఇటీవలే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ యమ్.వి. యాక్ట్‌లోని ఈ ఆరు నెలల కాలపరిమితి నిబంధన అమానవీయమైనదే కాదు, రాజ్యాంగ విరుద్ధమైనదని తేల్చి చెప్తూ ఈ నిబంధనను పునఃపరిశీలించాల్సినందిగా కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి,మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు ఆదేశాలనిస్తూ ఫిబ్రవరి రెండవ తేదీలోపు కేంద్ర ప్రభుత్వ స్పందనను తెలియచేయాలని అటార్నీజనరల్‌ను కోరడం గమనార్హం.సదరు కేసులో ప్రతివాదిగా ఉన్న ఐ.సి.ఐ.సి.ఐ లాంబార్డ్ కంపెనీకి సైతం నోటీసులు ఇస్తూ ఈ కేసును విచారించి పరిష్కరించడానికి సహకరించాల్సిందిగా సీనియర్ న్యాయవాదియైన పి.శ్రీరఘురాం అమికస్ క్యూరీగా నియమించడం ఈ అమానవీయ సెక్షన్ రద్దువైపు ఓ ముందడుగుగా భావించాల్సిందే. రోడ్డు ప్రమాదాలలో విగతజీవులవుతున్న వారిలో మెజారిటీ మృతులు మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు చెందినయువకులే. వారి కుటుంబాల ఆకలి తీర్చే బాధ్యతను నెరవేరస్తున్న వారే కావడం బహిరంగ రహస్యమే. రోడ్డుప్రమాదాలలో వారి అకాల మరణం, వారి కుటుంబాలకు తీర్చలేని ఆర్థిక నష్టాన్ని చేకూరుస్తున్నందున సంక్షేమ రాజ్యం వారి కుటుంబాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చే విధంగా నిర్ద్వంద్వంగా ఆరునెలల గరిష్టకాల పరిమితిని తొలగించాల్సిందే. దానితోపాటు ప్రమాదాలలో జరిగిన నష్టాలను శాస్త్రీయంగా లెక్కించకుండా నష్టమెంత జరిగినా పరిహారం మాత్రం ఐదు లక్షలకు మించరాదనే నిబంధనను సైతం రద్దు చేయాల్సిందే. ఈ దేశంలో రహదారి ప్రమాదాలు ఓ మహమ్మారి రూపాన్ని సంతరించుకుంటూ యేటా లక్షలసంఖ్యలో జనహననంతోపాటు వేల కోట్ల రూపాయల ఈ దేశ సంపదను విధ్వంసం చేస్తున్నాయి.ఓవైపు రోడ్డు ప్రమాదాలలో మరోవైపు సదరుప్రమాదాల మరణాలలో దేశంలోనే తెలంగాణరాష్ట్రం తొలి పదిస్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టకలిగివున్న నేపథ్యంలో సదరు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదరహిత ప్రయాణయోగ్యమైన రోడ్ల నిర్మాణంతోపాటు సదరు రోడ్లపై ప్రాణాంతకాలుగా మారుతున్న బ్లాక్‌హోల్స్‌ని గుర్తించి తొలగించాలి. అదేవిధంగా వెహికల్ ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయాలి.సరైన డ్రైవింగ్ లైసెన్సులతోపాటు నైపుణ్యాలు గలవ్యక్తులే వాహన చోదకులుగా వ్యవహరించేలా తగుచర్యలు తీసుకోవడంతోపాటు కాలానుగుణంగా డ్రైవర్లకు పునశ్చరణ శిక్షణ అనివార్యంగా ఇప్పించాల్సిందే.మరోవైపు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇంకా మెడికో లీగల్ కేసుల సమస్య ఎదురవుతుందేమోనని పౌరులు అపోహలో ఉన్నారు.కాబట్టి గుడ్ సమరిటన్ లాప్రకారం గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను సమీప ఆస్పత్రులకు చేర్చే సందర్భంలో సదరువ్యక్తులకు పోలీసులు ఏ రకమైన ఇబ్బందులకు గురిచేయరు.దానికి అదనంగా ప్రమాదబాధితుల ప్రాణాలను కాపాడిన తృప్తి, ప్రభుత్వ ప్రశంసతోపాటు ఐదువేల నుండి లక్ష రూపాయల వరకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించబడతాయి. ఈ మార్గదర్శకాలపట్ల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలతోపాటు యన్.జి.ఓలు నిర్వర్తించాల్సిందే. తద్వారా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. వీటన్నింటిని గాలికొదలి యేటా జనవరి మాసంలో ఓవారం రోజులు రోడ్డు భద్రతాఉత్సవాలతో, పెద్ద పెద్ద హోర్డింగ్‌లూ, ప్రకటనలకే ప్రభుత్వాలు పరిమితమై ఉంటే రహదారి ప్రమాదాల రక్కసి కబంధహస్తాల నుండి రోడ్ యూజర్లని కాపాడటానికి ఐరాస్టే,ఐరాడ్ లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత రహదారి ప్రమాదాల నివారణ పథకాలెన్ని ప్రవేశపెట్టినా ఆశించిన ఫలితాలను రాబట్టుకోవడం అసాధ్యమే. ●

# అమెరికాలో పోలీసుల హింసకు ఓ యువకుడు మృతి

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాలో పోలీసుల తీరు మరోసారి వివాదాస్పదంగా మారింది. కొన్నిరోజుల క్రితం ఓ యువకుడిపై జరిపిన హింసాత్మక దాడి ఘటన వివరాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. పోలీసుల దౌర్జన్యం వల్ల తీవ్ర గాయాలపాలైన యువకుడు మూడు రోజుల తర్వాత మరణించాడు. పోలీసులు ఆ యువకుడి పట్ల ప్రవర్తించిన తీరుకు సంబంధించిన ఫుటేజ్‌ను అధికారులు బహిర్గతం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..మృతుడి పేరు టైర్ నికోల్స్(29).. ట్రాన్స్ పోర్టు కంపెనీ ఫెడ్‌ఎక్స్‌లో పని చేసేవాడు. మెంఫిస్ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించాడనే కారణంతో ఈ నెల 7న అతడిని పోలీసులు ఆపారు. తాను ఏ తప్పూ చేయలేదని యువకుడు చెబుతున్నా పోలీసులు అతడని వాహనంలో నుంచి నేలపైకి లాగారు. నికోల్స్ చేతులు విరగ్గొట్టమని ఓ పోలీస్ అధికారి ఆదేశించడం వీడియో ఫుటేజ్‌లో వినిపిస్తోంది. అతడు వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఎలక్ట్రిక్ షాక్ వెపన్ వాడారు. చాలాసేపు అతడిని కొట్టారు. అతడు బాధతో విలవిల లాడు తున్నా కనికరం చూప కుండా హింసించారు. జనవరి 7న ఈ ఘటన జరగ్గా.. చికిత్స పొందుతూ నికోల్స్ 10న మృతి చెందాడు. నికోల్స్ మరణంతో ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ఘటనపై అధ్యక్షుడు జోబైడెన్ స్పందించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ వీడియో ఫుటేజ్ ప్రజల్ని ఆగ్రహానికి గురి చేస్తుంద్ధి అంటూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనకు పాల్పడిన ఐదుగురు నల్లజాతి పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. వారిపై హత్యానేరం కింద అభియోగాలు నమోదు చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన నికోల్స్ కూడా నల్లజాతీయుడే కావడంతో జాతి వివక్ష సమస్య లేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 93 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,530

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,530కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,949మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,739కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,103కి చేరగా,79,88,601 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,29,605కి చేరింది.అందులో 67,56,850మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,72,826 చేరింది.అందులో 40,32,352మంది కోలుకున్నారు.

## బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదు?

**తిరువనంతపురం, జనవరి 28:** ప్రధాని నరేంద్ర మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశ విదేశాల్లో పెను దుమారమే రేపింది. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులను బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌ని ఆదేశం చింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఈ డాక్యుమెంటరీని ప్రతిపక్షాలు, వాటి అనుబంధ విద్యార్థి సంఘాలు ప్రదర్శి స్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల గొడవలు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదని బిబిసిని ప్రశ్నించారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా బాగా రాణిస్తోందని, దీంతో విదేశీ డాక్యుమెంటరీ నిర్మాతలునిరాశకు గురయ్యారని ఎద్దేవా చేశారు. న్యాయవ్యవస్థ తీర్పుల కన్నా ఆ డాక్యుమెంటరీని నమ్ముతున్న వారిని చూసి తాను చింతిస్తున్నానని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆరిఫ్‌ఖాన్ ఇది భారతదేశం జి20 అధ్యక్ష పదవిని చేపట్టిన సమయం. ఈ డాక్యుమెంటరీని తీసుకురావడానికి ఈ నిర్దిష్ట సమయాన్నే ఎందుకు ఎంచుకున్నారు? ప్రత్యేకించి భారతదేశం తన స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేదని, దేశం ముక్కలవుతుందని స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అంచనావేసిన వారి నుంచి వచ్చిన డాక్యుమెంటరీ ఇది అని అన్నారు.



బిబిసిని ప్రశ్నించిన కేరళ గవర్నర్

# బ్రిటన్‌ప్రధానికి సొంతపార్టీనుంచే అసమ్మతి

**లండన్, జనవరి 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్ సొంతపార్టీ సభ్యులనుంచే మరోసారి తిరుగుబాటును ఎదుర్కొంటున్నారు. పోర్నోగ్రఫీ వెబ్‌సైట్‌లను పిల్లలు యాక్సెస్ చేయకుండా నిరోధించే చట్టాన్ని మరింత కఠిన తరంచేయడానికి ప్రయత్నిస్తోంది. దీనితో అశ్లీల విడియోలు పొందేందుకు స్పష్టమైన వయసును నిర్ధారించాల్సి ఉంది. ఆన్‌లైన్‌భద్రతా బిల్లు సవరణల ప్రకారం చట్టంగా మారిన ఆరు నెలల్లోపు అన్ని పోర్న్ వెబ్‌సైట్‌లు వయసు ధృవీకరణ వ్యవస్థలను తప్పనిసరిగా అమలుచేయాలి. హానికరమైన కంటెంట్‌ను తొలగించడంలో విఫలమైతే టెక్‌సంస్థల యాజమాన్యాలు జైలుశిక్షను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఈ నెల ఆరంభంలో టోరీ ఎంపిల తిరుగుబాటు అనంతరం చట్టసభల నుంచి వచ్చిన డిమాండ్లను ప్రధాని సునాక్ ఆమోదించారు. అయితే మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా చట్టాలు సాధారణం కావాలని ప్రభుత్వం వాదిస్తుండగా పోర్నోగ్రఫీ చిన్నారులకు హానికరమని తక్షణ చట్టం అవసరమని కన్సర్వేటివ్‌సభ్యులు వాదిస్తున్నారు. ఇంటర్నెట్‌ను పిల్లలు వినియోగిస్తున్న సమయంలో ఈవెబ్‌సైట్‌ల బారిన పడకుండా వారినినిరోధించేందుకు రూపొందించిన ఆన్‌లైన్ సేఫ్టీ బిల్లును ఎగువసభ ఆమో దించింది. కొత్తసవరణలు ఫిబ్రవరిలో చర్చకువచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌జూదంకోసం విని యోగించిన కఠినమైన వయసు ధృవీకరణ పద్ధతులను ఉపయో గించడం ద్వారా 18 ఏళ్లపైబడి ఉన్నారని నిరూపించాలని డిమాండ్ చేసారు. ఐడికార్డు లేదా క్రెడిట్‌కార్డు వివరాలను ఉపయోగించడం అయితే పెద్దలకు మాత్రమే సైట్‌లకోసం టెక్‌సంస్థలు వయసు తనిఖీలనుప్రవేశపెట్టడానికి ప్రయత్నించడం ఇదేమీ తొలిసారికాదు. 2017 డిజిటల్‌ఎకానమి చట్టం వయసుధృవీకరణ నిబంధనలను కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆమోదించలేదు. తప్పనిసరిగా వయసుధృవీకరణకు స్పష్టమైన టైమ్‌టేబుల్ నిబద్ధత అవసరం అనిసవరణలను పర్యవేక్షిస్తున్న కన్సర్వేటివ్ పీర్‌జేమ్స్ బెథెల్ వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల్లో చాలా లొసుగులున్నాయి. వాటి అమలు టైమ్‌టేబుల్‌కూడా సరిగాలేదన్నారు. వెబ్‌కామ్‌లేదా ఫోన్‌కెమేరాతో వారి ముఖాన్ని విశ్లేషించి వయసును అంచనావేసే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంతో సహా ధృవీకరణకు సంబంధించిన ఇతర విదానాలకు ఎలాంటి గుర్తింపుపత్రాలు అవసరంలేదని యోతి రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించినవారు ఈ విదానాన్ని ఇప్పటికే వినియోగిస్తున్నట్లు తేలింది. భారత సంతతికిచెందిన రిషి సునాక్ గత ఏడాది అక్టోబరులోబ్రిటన్‌ప్రధానిగా ఎంపికయి చరిత్రసృష్టించారు. అంతకుముందుప్రధానిగా ఎంపికయని లిజ్‌ట్రస్ నెలరోజులకే రాజీనామాచేసారు.




## సరిహద్దులో ఇండియా, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చు - అంచనా వేసిన భారత్

**న్యూఢిల్లీ, జనవరి 28:** వాస్తవాధీన రేఖ వెంబడి చైనా కొన్నేళ్లుగా ఆక్రమణలకు పాల్పడుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఇటీవల డిజిపిల సదస్సులో సమర్పించిన ఓ నివేదికలో ఆందోళనకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతంలో చైనా తన సైనిక స్థావరాలను ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో భారత్, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చని భారత్ అంచనా వేస్తున్నట్లు అందులో పేర్కొంది. ఈ నివేదికను విశ్లేషిస్తూ ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ కథనాన్ని వెలువరించింది. కొన్నేళ్లుగా భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రతా దళాల నుంచి నిఘా సంస్థలు సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రాంతంలో తమ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా చైనా సైన్యం మౌలిక సదుపాయాలను ముమ్మరంగా చేపడుతోంది. కొన్నేళ్లుగా జరిగిన ఘర్షణలు, ఉద్రిక్తతలను విశ్లేషిస్తే 2013,14 తర్వాత ప్రతి రెండు, మూడేళ్లకు వీటి తీవ్రత మరింత పెరిగింది. ఇలా ఇరు దేశాల సైనిక శక్తుల మధ్య ఘర్షణలు తరచూ చోటుచేసుకుంటున్నాయి అని తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలోనే తూర్పు లద్దాఖ్‌లో చాలా గస్తీ పాయింట్లను భారత్ కోల్పోయిందని తెలిపింది. తూరు లద్దాఖ్‌లో 2020లో జరిగిన ఘర్షణల్లో 24 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇరు దేశాల నడుమ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే సైనికాధికారుల మధ్య పలు దఫాల్లో చర్చలు జరగడంతో అవి కొలిక్కి వస్తున్నట్లే కనిపించాయి. కానీ ఇదే సమయంలో రెండు వర్గాల మధ్య మరోసారి ఘర్షణ చోటుచేసుకోవడంతోపాటు భారత భూభాగాన్ని చైనా ఆక్రమిస్తోందని తెలియడంతో అవి మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.



## భారీగా పతనమైన పాక్ రూపాయి విలువ

## ఒక్కరోజే రూ.34 క్షీణత



**కరాచీ, జనవరి 28:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. ఆ దేశ రూపాయి విలువ భారీగా పతనమైంది. తాజాగా డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి విలువ రూ.262.60గా నమోదైంది. 1999 తర్వాత మొదటిసారి ఒక్కరోజే రూ.34 క్షీణించింది. మార్కెట్ ప్రారంభంలో రూ.265కు పడిపోయిన రూపాయి విలువ..ఒక దశలో రూ.266కు దిగిపోయి చివరకు రూ.262.60 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సూచనతో ద్రవ్య మారకపు రేటుపై నిబంధనలను తాజాగా పాకిస్థాన్ సడలించింది. ఆ తర్వాత రూపాయి విలువ భారీగా పతనం కావడం గమనార్హం. రూపాయి విలువ పతనం కావడం వల్ల దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరుగుతాయన్నది తెలిసిందే. ఇప్పటికే ఇంధనం, ఆహారం ధరలు పెరగడంతో సతమతమవుతున్న పాక్ ప్రజలు మరింత ఇబ్బందులపాలు కానున్నారు. ఫిబ్రవరిలో ఐఎంఎఫ్ నిధులు విడుదల చేస్తుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాక్ ఆర్థిక పరిస్థితి శ్రీలంకకన్నా దిగజారిన దుస్థితి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పాక్..అంతర్జాతీయ సాయం కోసం ఎదురు చూస్తోంది.

## సామాజిక మాధ్యమాలపై ఫిర్యాదుల పరిశీలనకు మూడు ప్రత్యేక కమిటీలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** సామాజిక మాధ్యమాలు, ఇతర ఇంటర్నెట్ ఆధారిత వేదికల్లోని సమాచారం, ఇతర అంశాలపై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు గ్రివాన్సెస్ అప్పిలేట్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రతి కమిటీలో ఒక చైర్‌పర్సన్, వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి ఇద్దరు పూర్తికాల సభ్యులు, పరిశ్రమకు సంబంధించిన విశ్రాంత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉంటారని, వీరి పదవీకాలం మూడేళ్లని పేర్కొంది. ఫిర్యాదులపై తొలుత ఆయా సామాజిక మాధ్యమాలు చేపట్టిన చర్యలపై వినియోగదారులు సంతృప్తి చెందకపోతే ఈ కమిటీలను సంప్రదించవచ్చు. నోటిఫికేషన్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం తొలి కమిటీ అధ్యక్షుడు కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిధిలోని భారత సైబర్ నేరాల నిరోధక సమన్వయ కేంద్రం సిఇఒ. సభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి అశుతోష్ శుక్లా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సునీల్ సోని. రెండో కమిటీ అధ్యక్షుడు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పాలసీ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఇంఛార్జి జాయింట్ సెక్రటరీ. సభ్యులు ఇండియన్ నేవీ రిటైర్డ్ కమొడోర్ సునీల్‌కుమార్ గుప్త, ఎల్ అండ్ టి ఇన్ఫోటెక్ మాజీ ఉపాధ్యక్షుడు కవీంద్రశర్మ. మూడో కమిటీ అధ్యక్షుడు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వశాఖలో సీనియర్ సైంటిస్ట్ కవితా భాటియా. సభ్యులు భారతీయ రైల్వే మాజీ ట్రాఫిక్ సర్వీస్ అధికారి సంజయ్ గోయెల్, ఐడిబిఐ ఇంటెక్ మాజీ ఎండి, సిఇఒ క్రిష్ణగిరి రఘోత్తమరావు.

## చివరి దశకు చేరుకున్న రాహుల్ జోడోయాత్ర

## అవంతి పోరా నుంచి భారీగా సాగిన పాదయాత్ర

### రేపు శ్రీనగర్‌లో భారీ బహిరంగసభ

**శ్రీనగర్, జనవరి 28:** భద్రతాలోపాలకారణంగా నిలిపివేసిన జోడోయాత్రను రాహుల్‌గాంధీ జమ్ములో మళ్లీ పునరుద్ధరించారు. జమ్ము ప్రాంతంలోని అవంతిపోరానుంచి ప్రారంభించారు. దక్షిణకాశ్మీర్ లోని ఖ్యాజిగండ్‌ప్రాంతంలో భద్రతా లోపాల కారణంగానే తనను యాత్రను నిలిపివేయాలని ఒత్తిడిచేసారని రాహుల్ ఈసందర్భంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కూడా భద్రతా లోపాలు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లి ఖార్జున్‌ఖర్గే ఈమేరకు హోంమంత్రి అమిత్‌షాకు సైతం లేఖరాని వెంటనే జోక్యంచేసుకోవాలని కోరారు. రానున్న రెండురోజుల్లో భారీ ఎత్తున జనం వచ్చే అవకాశం ఉందని అందువల్ల తమ నాయకుడికి భద్రతను పెంచాలని కోరారు. 30వ తేదీ శ్రీనగర్‌లో తుదివిడత కార్యక్రమం జరుగుతుందని, అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరికొందరు కీలక రాజకీయ పార్టీల నుంచి ప్రముఖులు హాజరవుతున్నందున భద్రతను పెంచాలని ఖర్గే తన లేఖలో పేర్కొ న్నారు. అవంతిపోర, పుల్వామా ప్రాంతా ల్లోని గులామ్ అహ్మద్ మీర్ మాట్లాడుతూ భద్రతా లోపాలవల్లనే యాత్ర రద్దయిందని, వేలాదిగా ప్రజలు జోడోయాత్రలో చేరేందుకు ముందుకు వచ్చారని, తొమ్మిది కిలోమీటర్ల పొడవున ఉన్న టన్నెల్‌లో భద్రత లేమి కనిపించిందని ఆరోపించారు. జోడోయాత్ర ముగింపుసభకు అన్ని కీలక రాజ కీయ పార్టీలకు చెందిన నాయకులు, అధ్యక్షులకు లేఖలు రాసారు. వీరిలో కొందరు వస్తున్నట్లు చెప్పారు. మరికొందరురాలేమని కూడా చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇప్పటికే తాను రాలేకపోతున్నట్లు స్పష్టంచేసారు. సుదీర్ఘ పాదయాత్రనునిర్వహించిన రాహుల్ గాంధీని పార్టీశ్రేణులు అభినందిస్తున్నాయి. 3500 కిలోమీటర్లమేర 145 రోజులపాటుజరిగిన ఈయాత్ర దేశవ్యాప్తంగా పార్టీశ్రేణులను ఆకర్షించింది.

## కూలిన 3యుద్ధ విమానాలు

### మధ్యప్రదేశ్‌లో సుఖోయ్..మిరాజ్ ఢీ - ఓ పైలట్ మృతి, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు - రాజస్థాన్‌లో కూలిన మరో యుద్ధ విమానం

**మొరెనా,భరత్‌పూర్, జనవరి 28:** భారత్ వాయుసేనకు శనివారం భారీ నష్టం జరిగింది. రెండు రాష్ట్రాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో మూడు యుద్ధ విమానాలు అగ్నికి ఆహూతయ్యాయి. మధ్యప్రదేశ్‌లో శిక్షణలో ఉన్న రెండు ఫైటర్ జెట్లు కూలిపోయాయి. యుద్ధ విమానాలు ఒకదానికొకటి ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. అటు రాజస్థాన్‌లోనూ ఓ యుద్ధ విమానం కూలింది. మధ్యప్రదేశ్ ఘటనలో మొత్తం ముగ్గురు పైలట్లు ప్రమాదంలో చిక్కుకోగా, వారిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి..రోజువారీ శిక్షణలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ఎయిర్ బేస్ నుంచి గాల్లోకి ఎగిరిన సుఖోయ్..30, మిరాజ్..2000 విమానాలు కాసేటికే ఒకదానికొకటి ఢీకొని కుప్పకూలాయి. మొరెనా ప్రాంతంలో శకలాలు పడినట్లు సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సుఖోయ్‌లో ఇద్దరు, మిరాజ్‌లో ఒక పైలట్ ఉన్నట్లు వాయుసేన అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా, ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరు పైలట్లను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై భారత వాయుసేన దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఘటనపై వాయుసేన చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి. .రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నివేదించారు. పైలట్ల పరిస్థితిపై రాజ్‌నాథ్ ఆరా తీశారు. ఇటు రాజస్థాన్ భరత్‌పూర్‌లో ఓ విమానం నేలకూలింది. తొలుత అది ఛార్టర్డ్ విమానం అనుకున్నారు. తర్వాత అది కూడా వాయుసేనకు చెందిన యుద్ధ విమానమేనని తేలింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## రష్యా దాడిలో 10మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**కీవ్, జనవరి 28:** రష్యా జరిపిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో తమ దేశానికి చెందిన 10మంది పౌరులు మరణించారని ఉక్రెయిన్ తెలిపింది. మరో 20 మంది గాయపడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరణించినవారిలో ఖేర్సన్‌కు చెందిన ఇద్దరు, డోనెట్స్క్‌కు చెందిన ఇద్దరున్నారని తెలిపింది. శుక్రవారం ఈ ఘటన జరగ్గా..గురువారం రష్యా జరిపిన దాడిలో 11మంది ఉక్రెయిన్‌వాసులు మరణించారు. తమ దేశానికి అత్యాధునిక యుద్ధ ట్యాంకులను సరఫరా చేస్తామని అమెరికా, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో రష్యా దాడులను ఉధృతం చేసిందని ఉక్రెయిన్ పేర్కొంది. మరోవైపు తమ దేశంలో కలిపేసుకున్నామని చెబుతున్న డోనెట్స్క్, లుహాన్స్క్, జపోరిజియా, ఖేర్సన్‌లను మాస్కో టైమ్ జోన్‌లోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఇప్పటివరకూ అవి కీవ్ టైమ్‌జోన్‌లో ఉండేవి.

## ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయాలి



**ముంచంగిపుట్టు, జనవరి 28 ప్రభాతవార్త**

ముంచింగిపుట్టు మండలం పెదగూడ గ్రామపంచాయితీ దొరగూడ గ్రామానికి చెందిన ఆదివాసులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, రోడ్డు నిర్మాణానికి ఏదైనా సమస్య ఉంటే ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయాలని దొరగూడ గ్రామం నుంచి పంచాయితీ సచివాలయ కేంద్రం వరకు పాదయాత్రగా కాలినడకన నడిచి వచ్చి సర్పంచ్‌కు మెమోరీండం అందించారు. కార్యక్రమం మొదలెట్టి ముందు దొరగూడ గ్రామంలోని గ్రామ దేవత అయిన సంకుదేవుడకు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు రాజు, రామకృష్ణ, ప్రసాద్, దొరగూడ యూత్, మహిళలు, లక్ష్మీనారాయణ, కృష్ణారావు, గంగాధరం, నారాయణ, పూజారి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న జగనన్న ప్రభుత్వం

**ముంచంగిపుట్టు, జనవరి 28 ప్రభాతవార్త**



మండల పరిధిలో కుమడ పంచాయితీలో స్థానిక కుమ్మడా గ్రామంలో జలజీవన మిషన్ జెజెఎం నిధులతో సుమారుగా రూ.10లక్షల వ్యయంతో 20వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచినీటి కష్టాలు తీర్చడానికి ప్రతి గ్రామంలో కొంత నిధులను కేటాయిస్తూ మంచినీటి కష్టాలని తీరుస్తున్నారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత గిరిజన ప్రాంతా అభివృద్ధి ఒక్క జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమైందని 10 లక్షల రూపాయల నిధులను కేటాయించి 20వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మిన పనులు నాణ్యత ప్రమాణాలను పాటించి ధృఢత్వంగా నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టర్లకు చెప్పడం జరిగిందని మంచినీటి కష్టాలు తీరు తున్నందుకు ఆ గ్రామ మహిళలు ఎంతో ఆనందంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ముంచింగిపుట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున స్థానిక సర్పంచ్ కిలో ముత్తమ్మ స్థానిక ఎంపీటీసీ కిమ్ముడు రాజులమ్మ జోలాపూట్ సర్పంచ్ నీలకంఠం, అర్జున్, తిరుపతిరావు గ్రామ సచివాలయం కన్వీనర్స్ పాంగి పులిరాజు, కూడా కోటేశ్వరరావు, భాస్కరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం



**ముంచంగిపుట్టు, జనవరి 28 ప్రభాతవార్త**

ఇటీవల స్వర్గస్తులైన సహ ఉద్యోగి కీ.శే. స్వర్గీయ మరం శ్రీనివాస్ పడాల్ భల్లుగుడ (జి.పి.యస్.) ప్రధానోపాధ్యాయులు కుటుంబానికి మనోధైర్యాన్ని కల్గిస్తూ ముంచంగిపుట్టు మండలంలో పనిచేయుచున్న గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు.

## ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు కుమ్మరిపుట్టులో ఒరియా నాటకం

### ప్రారంభించిన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, జనవరి 28 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు కుమ్మరిపుట్టు గ్రామంలో దారెల సర్పంచ్ పాండురంగ స్వామి అధ్వర్యంలో ఒరియా నాటకన్ని ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలో మొట్ట మొదటి సారిగా అన్న చెల్లి మధ్య ప్రేమానురాగాలకు అద్దం పట్టే విధంగా ఒరియా నాటకాన్ని ప్రదర్శించారు. ఒరిస్సా రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఇలాంటి మంచి నాటకాన్ని ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందని ప్రజలకు నాటకాల వల్ల మనస్సుకు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. చవిటియా గోపాలం, సమరెడ్డి ఆనంద్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## గిరి నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

### ట్రైబల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తాం -ప్రత్యేక శిక్షణ, రుణాలు ఇప్పిస్తాం -ఆరోగ్య పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం -పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు

**అరకులోయ, జనవరి 28 ప్రభాతవార్త**



మండలంలోని పెదలబుడు పంచాయితీ పరిధిలో ఉన్న గిరి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రత్యేక ప్రణాళికను తయారు చేస్తున్నట్లు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తెలిపారు. శనివారం పెదలబుడు పంచాయతీ పరిధిలో ఉన్న గిరి నిరుద్యోగులతో గిరి గ్రామదర్శిలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా యువత–ఉపాధి మార్గాలు అనే అంశంపై చర్చించారు. 150 మంది వరకు హాజరైన గ్రామ యువత తమ అభిప్రాయాలను పాలక మండల సభ్యులతో పంచుకున్నారు. తమకున్న ప్రతిభా నైపుణ్యాలు తమకు కావలసిన అవసరాలను వేదిక వద్దకు తీసుకొచ్చారు. సాంప్రదాయ వంటలు, గిరిజన రుచులు, ఆరోగ్య పర్యాటకం, ఐటీడీఏ పరిధిలో ఉన్న సంస్థలలో స్వయం ఉపాధి తదితర అంశాలపై యువత విపులంగా తమ అభిప్రాయాలను పంచుకుంది. అనంతరం సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ పెదలబుడు పంచాయతీ పరిధిలో వివిధ నైపుణ్యాలు కలిగిన యువత ఉందని విషయం తనకు స్పష్టంగా అవగాహన వచ్చిందని ఇక్కడికి వచ్చిన వారి అభిప్రాయాల ప్రకారమే వారికి స్వయం ఉపాధి మార్గాలు చూపించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి మ్యూజియం, పర్యాటక సంస్థల్లో స్వయం ఉపాధి మార్గాలను ఎలా పెంచుకోవాలి? అక్కడ యువతకు ఉపాధి కల్పించేందుకు రుణాలను ఏ విధంగా తెప్పించుకోవాలన్న విషయాలు చర్చించిన అనంతరం యువత అభిప్రాయం తగ్గట్టుగా కృషి చేస్తామని చెప్పారు. వివిధ రంగాలలో నైపుణ్యం కలిగినటువంటి యువతకు ముద్ర వంటి రుణాలను ఇప్పించి వారికి స్వయం ఉపాధి దిశగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

### స్పెషల్ ట్రైబల్ ఫుడ్ కోర్టు ఏర్పాటు


అరకు అనేసరికి ప్రత్యేకమైనటువంటి గుర్తింపు పొందిన పర్యాటక ప్రాంతం కావడంతో వేల సంఖ్యలో పర్యాటకులు ఇక్కడకి వస్తున్నారని గిరిజన సాంప్రదాయ వంటకాల గురించి ఎక్కువగా ఆరా తీస్తున్నారని సర్పంచ్ దాసుబాబు అన్నారు. ఈ నేపథ్యంలో పెదలబుడు పంచాయితీ పరిధిలో యువతకు గిరిజన సాంప్రదాయ రుచులు, వంటకాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ తీసుకున్న యువత ద్వారా వారికి రుణాలను ఇప్పించి ప్రత్యేకంగా గిరిజన ఆహార వంటకాలు ఉండేలా స్పెషల్ ట్రైబల్ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు గిరిజన సంప్రదాయ వంటకాలతో కూడిన ఫుడ్ కోర్టు ఎక్కడా ఏర్పాటు చేయలేదని అది తొలిసారిగా అరకులోనే ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటించారు. తమ తాత ముత్తాతల కాలం నుంచి గిరిజనులు తినే వంటకాలు అన్నీ కూడా ఈ ఫుడ్ కోర్ట్‌లో లభించేలా చూస్తామని అన్నారు.

### ఆరోగ్య పర్యాటకం అభివృద్ధి చేస్తాం

గిరిజనులు ఆరోగ్యంగా ఉండేందుకు తమ పూర్వీకుల కాలం నుంచి తీసుకుంటున్న ఆరోగ్య చర్యలపై ప్రత్యేకంగా ఆరోగ్య పర్యాటకాన్ని టూరిజం డెవలప్ చేస్తామని చెప్పారు. అందులోనే యోగా, చిన్నచిన్న అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వాటి నుంచి ఉపశమనం పొందేందుకు తమ గిరిజన పూర్వీకులు నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆరోగ్య సూత్రాలు, చిట్కాలు పాటించారన్న విషయాలపై ఈ ఆరోగ్య పర్యాటకంలో తెలియజేస్తామని పేర్కొన్నారు. దీనికోసం ప్రత్యేకంగా యువతకు శిక్షణలు ఇస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల మనస్సు మారాలని వెంకటేశ్వర స్వామికి సంఘాల నాయకుల పూజలు

**అరకులోయ, జనవరి 28 ప్రభాతవార్త**



ఆదివాసీలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలకు భంగం కలుగుతుంటే, ఆదివాసీల నుంచి శాసన సభ, పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు మాట్లాడక పోవడం శోచనీయని, పాలకులు ఆదివాసీల పక్షాన నిలబడేలా వారి మనస్సు మార్చాలని కోరుతూ శనివారం అరకులోయలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామికి వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో స్వామి ముందు సంఘాల నాయకులు వేడుకున్నారు. ఆదివాసీ యువతకు గుండె కాయలాంటి జిఒ నెం.3ని కొన్ని నిరాధారసాకులు చూపించి జిఒ.3ని కోర్టు కొట్టివేసినపుడు, ఆదివాసీ ప్రతినిధులు స్పందన కరువైందన్నారు. అలాగే 1/70 చట్టం అమలులో నిర్లక్ష్యం అవుతుంటే నోరుమెదపని ఆదివాసీల నాయకత్వం, బిసి అగ్రకులాల ప్రజా ప్రతినిధులు మమ్మలని ఎస్టి జాబితాలో చేర్చండని బోయవాల్మికి, బెంతో ఒరియాలు నాయకత్వం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్థాయిలో చక్రం తిప్పుతుంటే ఆదివాసీ ప్రజాప్రతి నిధులు మౌనం వహిస్తున్నారన్నారు. చట్టాల అమలు, రక్షణ విషయంలో ఏ సందర్భంలో కూడా ప్రజాప్రతినిధులు, రాజ్యాంగ బద్దంగా పదవులు దక్కించుకున్నవారు మాట్లాడక పోవడం ఆదివాసులకు తీరని శాపంగా మారిందని, ఇకనైనా చట్టాల రక్షణ కోసం పాలకుల విధానం ఆదివాసీల పక్షాన ఉండేలా వారి మనస్సును మార్చాలని వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు, వెంకటేశ్వర స్వామికి పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ సలహాదారులు మరియు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి, బహుజన టీచర్స్ ఫెడరేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొరతం ఈశ్వరరావు, స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టి విభాగం రాష్ట్ర కన్వీనర్ గొల్ల వరహాలు దొర, హార్టికల్చర్ యూనియన్ ప్రతినిధులు లకే బొంజుబాబు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి నందో, మట్టిచెట్టు రంగ నాయుడు, అస్ దేముడు, ఆదివాసీ జేఏసీ ప్రతినిధులు గొల్లోరీ అద్దు, లోకోయా పోతురాజు, కొర్ర నాగరాజు అల్లాంగి రామక్రిష్ణ, బలిజ కోటేశ్వర రావు, కోడా చందు, ప్రధాని సురేష్,

## 30 నుంచి కుష్టు వ్యాధి అవగాహన ప్రచారణ కార్యక్రమం

పీఎం పాలెం, జనవరి 28 ప్రభాతవార్త

జిల్లా లెప్రసీ, టీబీ నివారణ అధికారి, విశాఖపట్నం వారు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 30నుంచి 13 వరకు స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన ప్రచారణ కార్యక్రమం జిల్లా కుష్టు ఎయిడ్స్, క్షయ అధికారి వారి ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల వారు గ్రామ, వార్డు పరిధిలో ప్రజా ప్రతినిధులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని కుష్టు వ్యాధి నివారణ పట్ల అవగాహన కల్పించి కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత, కళంకం పారద్రోలుటకు కృషి చేయాలని, గ్రామస్థాయిలో ఆశా, అంగన్వాడీ ఎఎన్ఎం ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనవలెనని తెలిపారు. కుష్టు వ్యాధి గ్రస్తులు లేదా కుటుంబ సభ్యులకు ఉచితంగా సాంకేతిక విద్యలో ఉచిత శిక్షణ అందజేసి ఉపాధి కల్పన జరుగుతుందని అవసరమైన అంగవైకల్యం గల వ్యాధి గ్రస్తులకు స్వీయ రక్షణ, వస్తు సామగ్రి, ఎంసిఆర్ చెప్పులు పంపిణీ చేయబడునని ఎయిడ్స్, లెప్రసీ అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

## గొట్టిపల్లి హైస్కూళ్లను సందర్శించిన జిల్లా విద్యా శిక్షణ పరిశీలన బృందం

ఆనందపురం, జనవరి 28, ప్రభాతవార్త



ఆనందపురం మండలం గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు, మానిటరిం గ్ అధికారి శ్రీనివాసరావు డైట్ లెక్చరర్ గొట్టేటి రవిలతో కూడిన జిల్లా పరిశీలన బృందం సందర్శించారు. అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. ఎక్కువ తరగతులలో సిలబస్ సకాలంలో పూర్తిగా కాకపోవడాన్ని గుర్తించి ప్రశ్నించారు. విద్యార్థులు ప్రాథమిక తరగతులలో వర్క్ బుక్స్ సకాలంలో పూర్తి చేయి పోవడాన్ని పిల్లలు వ్రాసిన వర్క్ బుక్స్ నోట్స్‌లను సకాలంలో ఉపాధ్యాయులు పరిశీలించక పోవడానికి గుర్తించారు. ఈ విషయమై ఉపాధ్యా యులు ప్రశ్నించగా వెంటనే పూర్తి చేస్తా మని అన్నారు. అభ్యసన అభివృద్ధి కార్యక్రమం పాఠశాలలో అమలు అవుతున్న తీరులను పరిశీలిం చారు. రెండు నెలల నుంచి విద్యార్థుల స్థాయి అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందకపోవడాన్ని ఉపాధ్యా యులను ఆయన ప్రశ్నించారు. కార్యక్రమాన్ని ఆశించిన స్థాయిలో నిర్వహించకపోవడాన్ని ఎత్తిచూపారు. ఉపాధ్యాయులందరూ టీచింగ్ నోట్స్‌లు రాసి ఉండడాన్ని గమనించి ప్రశంసించారు. వాటిని తరగతి గదులలో సకాలంలో సక్రమ రీతిలో తగిన బోధనోపక రణాలతో అమలు చేస్తే పిల్లల స్థాయి మెరుగు పడుతుందని వీటి అమలులో శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల బోధనా సమయం పాఠశాల సమయం విద్యార్థుల అభివృద్ధి కోసం వెచ్చించాలని, పూర్తికాని సిలబస్‌ను అదనపు సమ యాన్ని వినియోగించి పూర్తి చేయా లని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలలో జరిగే అకడమిక్ కార్య్ర కమాలు అన్నిటిని కూడా ప్రధానోపాధ్యాయులు సమర్థవం తంగా పర్యవేక్షణ తప్పనిసరిగా చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థుల స్థాయిలను పరిశీలించారు సకాలంలో సిలబస్ పూర్తికావ డాన్ని పిల్లలు చురుకుగా సమాధానాలు చెప్పడాన్ని ప్రిన్సిపల్ ప్రశంసించారు. మంచి ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించారు.

## బర్సింగిమెట్టలో ఘనంగా బిచ్చా పార్బ్ పండుగ

జి.మాడుగుల, జనవరి 28 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయితీ బర్సింగిమెట్ట గ్రామంలో బిచ్చా పార్బ్ పండుగలో జి. మాడుగుల ఎంపీపీ కొర్రా పద్మ మాట్లాడుతూ ఆది వాసీ బిడ్డలుగా మన సంప్రదాయాలను, థింసా నృత్యాలను కుటుంబా సమేతంగా జరుపుకోవాలని చెప్పారు. మాజీ ఎంపీటీసీ ఎం.అప్పారావు, వార్డు మెంబర్ ఎం.శోభన్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు జి.ఆనంద్, కె.రాంబాబు, కె.సుందర్‌రావు, పి.చిట్టిబాబు, కృష్ణ, సత్తిబాబు, కొండబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్లాయిపుట్టులో పర్యటించిన కేంద్ర బృందం సభ్యులు

ముంచంగిపుట్టు, జనవరి 28 ప్రభాతవార్త



పీవీటీజీ గిరిజనుల జీవన విధానంపై అధ్యయనం చేసేందుకు శనివారం మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ అర్లాయిపుట్టు గ్రామంలో కేంద్ర బృందం పర్యటించింది. సకొంజు బీహారీ కంపెనీ సెక్రటరీ (ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ), గిరిజన సంక్షేమ అఫైర్ కమిటీ న్యూఢిల్లీ ప్రతినిధి ఎం.వెంకటేశ్వర రావు, ఐటీడీఏ ఏపీవో డీఆర్ శ్రీనివాసరావు, ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లతో కూడిన బృందం సభ్యులకు గిరిజన సంప్రదాయంలో గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం అర్లాయిపుట్టు గ్రామ పీవీటీజీ గిరిజనులతో బృందం సభ్యులు సమావేశమయ్యారు. వారి జీవన విధానం, స్థితిగతులు, ఆచార కట్టుబాట్లు తదితర వివరాలు తెలుసుకున్నారు. భాషా విధానం, పంటలు, అటవీ ఉత్పత్తుల సేకరణ, కొలిచే దేవతలు తదితర అంశాలపై వారితో మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చిన మార్పులపై బృందం సభ్యులు తెలుసుకున్నారు. తమ పిల్లలు ఉన్నతంగా చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నట్లు పీవీటీజీ గిరిజనులు తెలిపారు. అనంతరం బృందం సభ్యులు మాట్లాడుతూ అధ్యయన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాలను కలుపుతూ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు,అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు, కమ్యూనిటీ భవనం, పంటలకు గిట్టుబాటు ధరలు, ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు తదితర అంశాలను లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్ బృందం దృష్టికి తీసుకువెళ్లారు. వెలుగు ఏపీఎం దేవమంగ్, సీడీపీవో రాజేశ్వరి, ఏపీవో సూరిబాబు, ఈవోపీఆర్డీ ప్రేమ్‌సాగర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భావనా ఋషి స్వామి ఉత్సవ పందిరిరాట

నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త



ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే పద్మశాలీల కులదైవం మార్కండేయ భావన ఋషి స్వామి ఉత్సవ పందిరిరాట కార్యక్రమానికి ఉత్సవ కమిటీ శనివారం ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి పట్టణంలోని పలివెల వీధిలో ఉన్న భావనా ఋషి స్వామి సన్నిధి ఆవరణలో ఉత్సవం నిర్వహించే చోట వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఈ పందిరిరాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాదెరాజు, సొసైటీ చైర్మన్ గిడుతూరి నాగబాబు, నిర్వాహకులు కొల్లూరి మహేష్, జాగరపు కుమార్, మునుకోటి అప్పన్న, తిప్పన అంబీ, గుర్జల త్రిమూర్తులు, గొడుగుల గోవింద, మాచర్ల వీరబాబులు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రతీ ఏటా జరిగే భావనా ఋషి సంబరాన్ని ఫిబ్రవరి 6న నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ఉత్సవానికి జిల్లా (ఉమ్మడి) నుంచి భక్తులు వస్తారని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రధానంగా ఈ ఉత్సవాలలో శూలాల సంబరం ఆకట్టుకుంటుందని, ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

## నేడు పాడేరు మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం

పాడేరు, జనవరి 28 ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని ఈ నెల 29వ తేది ఆదివారం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ఆలయ కమిటీ చైర్మన్ కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆలయం ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలం నాయుడు తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం అనంతరం అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోందని, దీంతో ఈ సారి కూడా తీర్థ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకి ప్రసాద వంపిణీ ఆలయ ఆవరణంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సంతూర్ వారి బహుమతి ప్రదానం జరుగుతుందని మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం అమ్మవారి పాదాలు, ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల లో ఊరేగించనున్నట్టు ఆయన చెప్పారు. అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి తీర్థ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కోరారు.

### ఆకర్షణీయంగా ఆలయానికి రంగులు

అమ్మవారి తీర్థ మహోత్సవం పురస్కరించుకుని ఆలయ కమిటీ అమ్మవారి ఆలయానికి ప్రత్యేక రంగులు వేయించింది. ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయమైన రంగులతో ముగ్గులు వేయించారు.

## ఆర్వి నగర్‌లో రోడ్డు ప్రమాదం ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

గూడెం కొత్తవీధి, జనవరి 28 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం ఆర్వి నగర్ ప్రధాన రహదారిలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చింతపల్లి మండలం చిలకలమామిడి గ్రామానికి చెందిన మధు భార్య పిల్లలు ధర్మపురం నుండి స్వగ్రామమైన చిలకలమామిడి వెళ్తున్న సమయంలో జీకేవీధి దాటి ఆర్వి నగర్ సమీపంలో చేరుకోగా కూడా రాంబాబు వెనుకనుండి వస్తున్న ద్విచక్ర వాహ నాన్ని గమనించకుండా మలుపు తిప్పుతుండగా వెనకనుండి వస్తున్న వాహనం బలంగా ఢీకొట్టడంతో పల్సర్ బైక్‌లో ఉన్నటువంటి పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆర్వి నగర్ ఆస్పత్రికి తరలించగా వైద్యాధికారి మహేష్‌బాబు చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం చింతపల్లి సిహెచ్‌సికి తరలించారు.

## ట్రైకార్ చైర్మన్ తల్లి భౌతిక కాయాన్ని నివాళి అర్పించిన: టీడీపి నాయకులు

పాడేరు, జనవరి 28 ప్రభాతవార్త



పాడేరు మండలం సుకురుపుట్టు గ్రామంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు తల్లి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొన్ను దొర సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, తాడేపుట్టు సూపర్ సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య సుకురుపుట్టు గ్రామానికి చేరుకుని శతక బుల్లిబాబు భౌతిక కాయాన్ని నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. టీడీపీ నాయకులు స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌చే అబద్దాలు చెప్పించిన రాష్ట్ర ప్రభుత్వం, అధికారులపై చర్యలు తీసుకోవాలి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం రోజు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌చే అబద్ధాలు చెప్పించిన రాష్ట్ర ప్రభుత్వం, అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం గవర్నర్ ప్రసంగంలో గత సంవత్సర కాలంలో ఏమి చేశాం, చేయబోవు కార్యక్రమాలు వివరించడం ఆనవాయితీ అన్నారు. అయితే కనీసం ఏమీ చేయకపోయినా చేసినట్లు గవ ర్నర్ చేత చెప్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యావిధానం గత మూడున్నర సంవత్సరాలు కాలంలో 30వేల పాఠశాలలు మూసివేశారన్నారు. ఈ విషయం గవర్నరికి తెలియదా అని ప్రశ్నించారు. రైతులు పండించిన పంట గిట్టుబాటు ధర లేక కొనేవాడు లేక రైతులు గగ్గోలు పెడుతున్నారని, సుగర్ ఫ్యాక్టరీలు మూసివేశారన్నారు. వైద్యరంగం ఆసుపత్రిలో డాక్టర్ లేరన్నారు. లంచాల సంస్కృతి పెరిగి పోయిందని విమర్శించారు. ముఖ్యంగా అసుపత్రుల్లో జనరేటర్లకు డీజిల్ కొట్టినందుకు కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందన్నారు. రహదారులు సిమ్మింగ్ పూల్స్‌ను తలపిస్తున్నాయన్నారు. నిత్యం ప్రజలు సోషల్ మీడియా ద్వారా తన భావాలను వ్యక్తపరుస్తున్నారని, కానీ గవర్నర్ తన ప్రసంగంలో 5181 కిలోమీటర్లు రోడ్లు వేశామని చెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తానని చెబుతున్నారని, తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో 80 శాతం పూర్తి చేసిన పనులు నేటికీ కనీసం 5 శాతం పనులు కూడా చేయలేదన్నారు. మరి ఏ విధంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వంలో 25 లక్షలు ఇళ్లు కడతానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి కనీసం 25 వేలు కూడా కట్టలేదన్నారు. లక్షా 80వేలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులు మాత్రమే ఇస్తున్నారన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు ఎక్కడా లేదన్నారు. మరి దానికి మొదటి బహుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. చదువుకునే పిల్లలకు యూనిఫామ్స్ మూడు జతలు ఇస్తామన్నారని అవి ఇవ్వలేదన్నారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను, పూర్తిగా దారి మళ్లించిందని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించడం జరిగిందన్నారు. అమ్మబడి సంవత్సరానికి 15000 ఇస్తున్నామన్నారని, 15000 కాదు 13000 మాత్రమే ఇస్తున్నారని ఇది కూడా మీ అధికారులకి తెలియదా అని సూటిగా ప్రశ్నించారు. గణతంత్ర దినోత్సవం రోజు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌చే అబద్ధాలు చెప్పించిన రాష్ట్ర ప్రభుత్వం, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సైకిల్ యాత్రతో మన్యం స్థితిగతులను అధ్యయనం చేస్తున్న స్విట్జర్లాండ్ దేశీయుడు

గూడెం కొత్తవీధి, జనవరి 28 ప్రభాతవార్త

సైకిల్ యాత్రతో స్విట్జర్లాండ్ దేశానికి చెందిన జ్యాయికిమ్ మన్యం అందాలను తిలకిస్తూ గూడెం కొత్తవీధి చేరుకున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విభిన్న మైన వాతావరణంతో మన్యం అందాలు చూపరులను ఎంతగానో ఆకట్టు కుం టున్నాయని ఉన్నారు. 2022 మే 27న స్విట్జర్లాండ్ దేశం నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించారని 2023 జనవరి 27 నాటికి 18 వేల కిలోమీటర్లు ప్రయా ణించానని జ్యాయికిమ్ తెలిపారు. మన్య ప్రాంత ప్రజల జీవన విధాలను, కట్టుబట్టలను అధ్యయనం చేస్తూ ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఇరాన్ డెహ్రాడూన్ వంటి దేశాల్లో యాత్ర కొనసాగించానని మరిన్ని దేశాలు సైకిల్ యాత్ర చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

## సుర్లపాలెం గ్రామంలో కానరాని నాడు-నేడు పనులు : తెదేపా

జి.మాడుగుల, జనవరి 28 ప్రభాతవార్త



మండలం గెమ్మెలి పంచాయితీ సుర్లపాలెం గ్రామంలో ఎంపీపీ స్కూల్ జి.మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ టీం సదర్శించారు. మూడు సంవత్సరాల క్రితం తుఫాను కారణంగా అధ్వాన్న స్థితిలో ఉన్న భవనం, నాడు నేడు కార్యక్రమంలో కూడా స్కూలు పూర్తికాని పరిస్థితి నెలకొందని స్కూళ్లలో సుమారు 50 మంది పిల్లలు ఉన్నారు కానీ అక్కడ గోడ మీద రాసి చదువు చెప్పే పరిస్థితి స్కూల్లో కనబడుతోందని కనీసం బ్లాక్ బోర్డ్ కూడా ఏర్పాటు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని పట్టించుకునే పరిస్థితి లేదని స్కూల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని వాపోయారు. తెలుగుదేశం పార్టీ జీ మాడు గుల మండల అధ్యక్షులు వంతల, కొండలరావు, పంచాయితీ అధ్యక్షులు మాతే, లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ జి.అప్పలనాయుడు, యువ నాయకులు, వి.చిరంజివి, బాబురావు, బెన్నాలింగం, టిఎన్ఎస్ఎఫ్ అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొండపల్లి నితిన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా రథ సప్తమి వేడుకలు

నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రథ సప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. సూర్యోపాసకులు, మహి ళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యక్ష దైవం సూర్యనారా యణ మూర్తిని పూజించారు. ఉపమాక దుర్గా భవానీ పీఠంలో గురు భవానీ దవరసింగి రాంబాబు ఆధ్వర్యంలో రథ సప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్య కవచం, సూర్య దండకం, సూర్య స్తోత్రం, సూర్య అష్టోత్తర శతనామార్చనలతో స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక నైవేద్యాలు, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సూర్య ఆరాధన, ఆదిత్య హృదయం పఠనం, సూర్య నమస్కారాలు వల్ల ఆరోగ్యం, విజయం సిద్ధిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు, గురువు తరువాత కనిపించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణ మూర్తి అన్నారు.

## ఉప్మాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చెంగల

నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త




తనకు ఎంతో గుర్తింపునిచ్చి, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి వుంటానని మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు అన్నారు. శనివారం సాయంత్రం ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఉపమాక వెంకన్న అంటే తనకు ఇలవేల్పని, ఇక్కడ కొలువైన స్వామి ఎంతో మహిమాన్వితుడన్నారు. ఇకపై నియోజకవర్గం ప్రజలకు అండగా అందుబాటులో వుంటానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ ఇంటికి లబ్ధి చేకూరుతుందని, వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీ గెలుస్తుందన్నారు. జగన్ను రెండోసారి సీఎం కావడమే తన లక్ష్యమని చెంగల అన్నారు. ఆయన సోదరుడు హరినాథ్ కూడా దర్శించుకున్నారు.

## నిరాహార దీక్షలు చేస్తున్న నాయకులకు జారీ చేసిన నోటీసును తక్షణమే ఉపసంహరించుకోవాలి

**అధికార్ల రాకపోకలకు ఆటంకం అంటూ నోటీస్ జారీ చేయడం అన్యాయం -నోటీస్ జారీ చేసే శ్రద్ధ సమస్యల పరిష్కారంపై అధికారులకు లేదు**

పాడేరు, జనవరి 28 ప్రభాతవార్త



గిరిజన విద్యార్థుల మరణాలపై జ్యుడీషియల్ విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని, హెల్త్ అసిస్టెంట్‌ను నియమించాలని, శాంతియుతంగా 41 రోజు నిరాహార దీక్షలు చేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులకు పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ పోలీసులతో దీక్ష శిబిరం టెంటు తొలగించాలని జారీ చేసిన నోటీసు తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాస్ డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాస్ మాట్లాడుతూ గిరిజన వ్యతిరేక పీవో గోపాలకృష్ణను సరెండర్ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో సంఘాల ప్రతినిధుల అనుమతి నిరాకరణ సర్కిలర్‌ను రద్దు చేయాలని, గిరిజన విద్యార్థుల చర్మవ్యాధుల నివారణకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేస్తూ గత 41 రోజులుగా పాడేరు ఐ.టి.డి.ఏ వద్ద శాంతియుతంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న గిరిజన ప్రజా సంఘాల వేదిక రిలే నిరాహారదీక్షలను జనవరి 29 తేదీ లోపల నిలిపివేయాలని నోటీస్ జారీ చేయడం గిరిజన చరిత్రలో ఏనాడూ లేదని, పోలీస్ నోటీస్ జారీ చేయడంపై ప్రజా సంఘాల వేదిక నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ నిరంకుశత్వానికి గిరిజన హక్కులు, చట్టాలను బలికకుండ ప్రజా సంఘాలు, రాజకీయా పార్టీలు ప్రభుత్వ వైఖరిని ఖండించాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక, నాయకులు చిన్నారావ్, బత్తిరి నరేష్, లతకూమరి, స్వరూప, వి.నారాయణ, అరుణ, లతా, కృష్ణవేణి, పుష్ప, చంద్రకళ, కళావతి, పి లక్ష్మయ్య, కుమారి, కె రాము, భవాని తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ శతక బుల్లిబాబు మాతృమూర్తి కొండమ్మ అంత్యక్రియల్లో ఎంపీ, ఎమ్మెల్యే

పాడేరు, జనవరి 28 ప్రభాతవార్త



ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాతృమూర్తి శతక కొండమ్మ శుక్రవారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వైసిపి శ్రేణులు కుటుంబ సభ్యులు అరకు ఎంపీ జి.మాధవి, భర్త శివప్రసాద్, అరకు ఎమ్మెల్యే పాల్గుణ, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు గ్రామస్తులు సుకురుపుట్టు గ్రామానికి చేరుకొని కొండమ్మ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. అలాగే ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబును పరామర్శించి సానుభూతి తెలియచేస్తూ సంతాపం తెలిపారు. శతక కొండమ్మ అంతిమయాత్రలో అధిక సంఖ్యలో పలువురు పాల్గొని తుది వీడ్కోలు పలికారు. స్థానిక స్మశాన వాటికలో ట్రైకార్ చైర్మన్, కుమారుడు శతక బుల్లిబాబు అంత్యక్రియలు నిర్వహించారు.

### చైర్మన్‌కు పలువురు పరామర్శ

మాతృమూర్తిని కోల్పోయిన చైర్మన్ శతక బుల్లిబాబును అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి శివప్రసాద్ దంపతులు, ఎమ్మెల్యే పాల్గుణ డా.తమర్భ నరసింగరావు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు బంధువులు పరామర్శించి ఓదార్చారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ తమర్భ నర్సింగరావు, ఎస్టి కమిషన్ సభ్యురాలు లిల్లీ, యువనేత గొడ్డేటి మహేష్‌బాబు, నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బివికే పాఠశాలలో సూర్య నమస్కారాలు

పాడేరు, జనవరి 28 ప్రభాతవార్త



రథసప్తమి పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో గల స్థానిక విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల (బి.వి.కె) లోని విద్యార్థిని విద్యార్థులు సూర్య నమస్కారాలు శనివారం ఉదయం చేశారు. ఇందులో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి ఉత్సవాలు

పాడేరు, జనవరి 28 ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు మండలం సూకురుపుట్టు శ్రీ సూర్యనారాయణస్వామి రథస ప్తమి ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ సూర్య హెూమం జరిగింది. శ్రీ సత్యమాల దీక్ష స్వాములు శోభయాత్ర ఇరుముడితో భక్తులు అధిక సంఖ్యలో దీక్ష విరమణ చేశారు. మూడురోజుల పాటు భజన కార్యక్రమాలు థింసా నారాయణ సేవ అన్నసంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో కేశవనంద మహారాజ స్వామి పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గిరిజన అర్చకుల సంఘం అధ్యక్షులు కూడా రామకృష్ణ పరమహంస అధ్యక్షతన జరిగింది. ఏజెన్సీ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## 30న బహుజన చైతన్య సభ : బిఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు

నర్సీపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



బిఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 30న నర్సీపట్నం సిబిఎం కాంపౌండ్ వద్ద జరిగే బహుజన చైతన్య సభను జయప్రదం చేయాలని బిఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు పిలుపునిచ్చారు. ఈమేరకు సభకు సంబంధించిన ఆటో ప్రచారాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న బహుజన రాజ్యాధికార యాత్ర నర్సీపట్నం ఈనెల 30న వస్తున్న నేపథ్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బహుజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ బహుజన వాది అయిన పెద కుమార్‌బాబు మాస్టారు ఈ ఆటో ప్రచార రథానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాధర్, అప్పలనాయుడు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ ఉమెన్ 13వ అంతర్ జిల్లాల హాకీ పోటీలు

యలమంచిలి, జనవరి 28 ప్రభాతవార్త



పట్టణంలో రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి 13వ అంతర్ జిల్లా జూనియర్ ఉమెన్స్ హాకీ పోటీలను శనివారం నాడు జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెటి ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలలో వివిధ జిల్లాల నుంచి 16 టీమ్‌లు పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ రవి సుభాష్ హాకీ క్రీడ అంటే యలమంచిలికి పెట్టిన పేరు అని, రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి అనకాపల్లి జిల్లాకు వచ్చిన టీమ్‌లన్నింటికి శుభాకాంక్షలు తెలిపుతూ క్రీడల ద్వారా భౌతిక, మానసిక, ఉత్తేజాలు కలుగుతాయన్నారు. అనంతరం పోటీలలో పాల్గొంటున్న అనకాపల్లి జిల్లా జట్టు టీ షర్ట్స్‌ని ఆవిష్కరించారు. తదుపరి జిల్లా హాకీ అడ్ హక్ కమిటీ కోఆర్డినేటర్ కొఠారు నరేష్ మాట్లాడుతూ యలమంచిలికి హాకీ క్రీడ ప్రసిద్ధి చెందినది కాబట్టి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠన్ శెట్టి ప్రత్యేక శ్రద్ధ చూపించి హాకీ క్రీడకు సంబంధించిన అభివృద్ధి చేయాలని కోరారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఆహారాన్ని సమకూర్చిన రాయి గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్ హాక్ కమిటి కన్వీనర్ ఆడారి వీరునాయుడు, కో ఆర్డినేటర్ కొఠారు నరేష్, సభ్యులు జి.వి.రెడ్డి, కె.సాయి, రాంబాబు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో భాగంగా సుందరపు విజయ్ కుమార్ పర్యటన

యలమంచిలి, జనవరి 28 ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త సుందరపు విజయ్ కుమార్ మేజర్ గ్రామపంచాయితీ ఏటికొప్పాక గ్రామ దేవత శ్రీ బండి మాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం జనవాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏటికొప్పాక గ్రామంలో ఆయన ప్రతీ ఇంటికి వెళ్తూ ప్రస్తుత ప్రభుత్వ విధానం ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ను గెలిపిస్తే ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రజలకు ప్రజారంజక పాలన అందిస్తారన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, అన్నం బాబ్జీ, బొద్దపు శ్రీనివాసరావు, కోలగాని భాస్కర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో యువకుడు మృతి

యలమంచిలి, జనవరి 28 ప్రభాతవార్త

మున్సిపాలిటి స్మశానవాటిక సమీపంలో పట్టణానికి చెందిన యువకుడు శనివారం ఉదయం ఉరి వేసుకుని మృతి చెందినట్లు పట్టణ ఎస్సై కె.పాపినాయుడు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి షేక్ బషీర్(20) అనే యువకుడు స్మశాన వాటిక సమీపంలో శనివారం ఉదయం సుమారు 7గం.ల ప్రాంతంలో ఉరి వేసుకుని మరణించినట్లు యువకుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 108 సార్లు సూర్య నమస్కారాలు

మాధవధార, జనవరి 28 ప్రభాతవార్త



రథసప్తమి సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో 108 సార్లు సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమానికి బాలభాను విద్యాలయం నుంచి విద్యార్థిని విద్యార్థులు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక

**వనభోజన కార్యక్రమానికి కళింగ కుటుంబ సభ్యులను ఆహ్వానించిన పేడాడ రమణి కుమారి**

మాధవధార, జనవరి 28 ప్రభాతవార్త



కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక (వనభోజన) కార్యక్రమం ఈనెల 29వ తేదీ ఆదివారం మాధవధారలో గల మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేడాడ రమణకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా కళింగ బృందంతో కలిసి కళింగ నగర్, నరసింహనగర్, సీతన్న గార్డెన్స్‌లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారామ్, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాసు, కింక కార్పొరేషన్ చైర్మన్ తిలక్ పాల్గొంటారు.

## ఫ్యాన్సీ నెంబర్‌పై ప్రత్యేక డ్రైవ్

**73 కేసులు నమోదు - ఒక వాహనం సీజ్**

మాధవధార, జనవరి 28 ప్రభాతవార్త



విశాఖ నగరంలో శనివారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బోయపాలెం, ఎన్.ఎస్.టిఎల్, మద్దిల పాలెం, గాజువాక వద్ద ప్రత్యేక తనిఖీలను నిర్వహించి ఫ్యాన్సీ నెంబర్ కలిగిన 73వాహనాలపై కేసులు నమోదు చేసి ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ తెలిపారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు

మాడుగుల, జనవరి 28 ప్రభాతవార్త

రథసప్తమి సందర్భంగా శ్రీ సీతారామస్వామి దేవాలయం నందు గ్రామ పురవీధులలో శనివారం తెల్లవారుజామున నగర సంకీర్తన కార్యక్రమంలో అనంతరం శ్రీ సీతారామ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఆదిత్య హృదయం, ఆదిత్య హెూమం నిర్వహించి శ్రీ సూర్యభగవాన్‌కి గోక్షిరన్నం నైవేద్యం సమర్పించారు. సందర్భంగా ఆలయంలో సీతారాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం పి బలరాం, బి అప్పలరాజు, జి.సురేష్, సాధన శ్రీను, టి కొండజీ, వై.లక్ష్మి, జి దేవి, బి జ్యోతి పలువు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి :సిఐటియు

ముంచంగిపుట్టు, జనవరి 28 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలంలో వివిధ ప్రజాసంఘల ఆధ్వర్యంలో స్థానిక సామాజిక భవనంలో పత్రిక విలేక రుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈసందర్భంగా గిరిజన సంఘం గిరిజన మహిళ సంఘం సీఐటీయూ ఎస్ఎఫ్.ఐ ప్రజా విద్యార్థి ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ ఎదురుగా శాంతి యూతంగా విద్యార్థులు మరణాలపైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆశ్రమ పాఠశాలల్లో ఉపద్యాయులపైన అక్రమంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సస్పెండ్‌లు రద్దు చెయ్యాలని గిరిజన వసతి గృహల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని ఆశ్రమ పాఠశాలలో ప్రజా విద్యార్థి సంఘాలు ప్రవేశించకుండ గిరిజన సంక్షేమ వసతి గృహలలో జీఓ జారీ రద్దు చేయాలని మెనూ సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని గిరిజన ప్రజా ప్రతినిధులను కించపరుతున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి తక్షణమే సస్పెండ్ చెయ్యాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అంతర్జాతీయ అధికారి, పాడేరు పోలీసులు అధికారులు ఉద్యోగ జేసీ నాయకులు కలిసి ప్రజా సంఘాల ఐక్యవేదిక చేస్తున్న శాంతి యూత న్యాయపోరాటం దీక్షకు తొలగించాలని నోటీసులు జారీచేయటం సరైన పద్ధతి కాదని గిరిజన సంఘం మండల కార్యదర్శి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాంగి భీమరాజు వంతల లైకోన్ జి.నారాయణ జినబంధు కొర్ర దోంబ్రు విజయ లక్ష్మి పాల్గొన్నారు.

## పట్టాబి ఒక పనికిమాలిన వ్యక్తి

**ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి**



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

పట్టాబి ఒక పనికిమాలిన వ్యక్తి. పట్టాబి ఎంతో సేపు ఒకరిపై బురదజల్లే కార్యక్రమం తప్ప ఆయనకు, ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం ఆయన ఉద్ధేశ్యం ఈ పనికిమాలిన బోర్డులు, చైర్మన్లు అంటున్నారని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హయాంలో కుల కార్పొరేషన్‌లు ఇవ్వలేకపోయారు కావున పదవులు అనుభవించే వారందరు ప్రజలు సేవలు చేస్తున్నారని అన్నారు మిగతా 11లో



యువగళంలో పాల్గొన్న పార్లమెంట్ ఇంచార్జి ఎం.శ్రీభరత్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
(విశాఖపట్నం-ప్రభాతవార్త)

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాధ్



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ శనివారం పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి కుమారుడు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ లీలా స్రవంతి వివాహ వేడుకల్లో స్థానిక సాగరమాలా కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగింది. ఈ వివాహానికి అమర్నాధ్ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ కుమారుడు శరత్‌చౌదరి, జ్ఞానిత వివాహ మహోత్సవం శుక్రవారం బెంగళూరులో జరిగింది. నూతన వధూవరులు శనివారం విశాఖకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి అమర్నాధ్ దంపతులు వధూవరులను ఆశీర్వదించారు.

## సూక్ష్మ కళాకారుడు ఇంటికి జిల్లా కలెక్టర్

**స్వాగతం పలికిన కుటుంబసభ్యులు - కళారూపాలను చూసి ఆశ్చర్యానికి గురైన కలెక్టర్ - శభాష్ వెంకటేష్**



నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

రాష్ట్రపతిచే ప్రశంశలందుకున్న గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత సూక్ష్మకళాకారులు మండలంలోని చినదొడ్డిగల్లుకు చెందిన ఎంటెక్ విద్యార్థి గెట్టం వెంకటేష్ ఇంటికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ శెట్టి శనివారం వచ్చారు. జిల్లా కలెక్టర్ చినదొడ్డిగల్లు గ్రామానికి ఒక విద్యార్థి ఇంటికి వస్తున్నారని తెలియడంతో సంతోషంతో ఒక్కసారిగా కలెక్టర్‌ను స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. సూక్ష్మకళాకారులు గెట్టం వెంకటేష్ కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు గెట్టం సూరిబాబు, సత్యవతిలతో పాటు మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, సుధాకర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మిగతా 11లో

## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**-మార్చి 1 నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలి డాక్టర్ విధానం**

**: ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలందిస్తోన్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 1 నుంచి రాష్ట్రంలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. ఈ విధానం కింద రక్తపోటు, మధుమేహం బాధితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్లో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్దానంలో త్రాగునీటి కోసం 700 కోట్లు ఖర్చు చేస్తోందని అన్నారు. ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు విధిగా ఆసుపత్రులు సందర్శించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మిగతా11లో

## సింహాద్రినాథుని దర్శించుకున్న రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రోజా



సింహాచలం, జనవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రోజా, ఎమ్మెల్సీ కళ్యాణి శనివారం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ అధికారలు, వైదికులు మంత్రికి సాంప్రదాయంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని మంత్రి రోజా స్వామి వారిని ప్రార్ధించుకున్నారు. అంతరాలయంలో అర్చకులు మంత్రి రోజా పేరున ప్రత్యేక పూజలు చేశారు. బేడా మండపంలో ఆశీనులైనా మంత్రికి నాదస్వర వాయిద్యాలు, వేద పండితుల మంత్రాల నడుమ అర్చకులు ఆశీర్వదం చేశారు. అధికారులు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మంత్రి రోజాతో పాటు శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. దేశ ప్రజలందరికీ శ్రీ స్వామివారి కృపాకటాక్షాలు వుండాలని ప్రార్ధించారు.



## శ్రీశారదా పీఠం వార్షికోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

విశాఖలో శ్రీ శారదా పీఠంలో శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ స్వరూపానందేంద్ర మహాస్వామి పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి వారికి ఫలపుష్పాలు సమర్పించి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పీఠంలో వేంచేసి ఉన్న రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యపీఠపూజ, శారదా స్వరూప రాజశ్యామల మహా మంగళ హారతిలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి శిద్దా రాఘవరావును ఆశీర్వదించి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్ధప్రసాదాలు, పీఠం జ్ఞాపిక అందజేశారు.







**రథసప్తమి సందర్భంగా రైల్ క్లబ్‌లో శనివారం ఉదయం సూర్యనమస్కారాలు చేస్తున్న రైల్వే డిఆర్‌ఎం అనూప్ సత్పతి ధర్మపత్ని పారిజాత సత్పతి**

## ఘనంగా రథసప్తమి వేడుకలు





6లో

## మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

మైలపల్లి లక్ష్మణ్‌రావు, వి.జగ్గారావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మూడో రోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలతో జగన్‌మెహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని నిరంతరం ప్రజలకు సేవలు అందించాలనే తపనతో ఎక్కువ పనిచేసి తక్కువ మాట్లాడే ముఖ్యమంత్రి అని ప్రజలకు ఇంకా ఏమైనా చేయాల్సిన పనులు అందించాల్సిన సంక్షేమ పథకాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొనుటకు మమ్మల్ని గడప గడపకు మీ మద్యకు పంపుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శ్రీనివాసరావు మూడోవ రోజు 267 ఇళ్ల గడప గడపకు తిరిగి జగనన్న 3ఏళ్ల పరిపాలనలో కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగితెలుసుకోవడం జరిగింది. అర్హత కల్గిన ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్త కంఠంతో చెప్పడం జరిగిందన్నారు. ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా అని స్థానికులను ముత్తంశెట్టి అడగితెలుసుకున్నారు. బ్రమ్మణ వీధి, గుప్తవీధి, శివాలయం రోడ్డు, పండవీధి, రొట్ల వీధి ముత_ంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు వీధి లైట్లు, స్తంభాలు ఏర్పాటు, త్రాగునీరు సౌకర్యార్ధం పైపలులైన్‌లు వేయాలని, కొంతమంది లబ్దిదారులు కొత్తగా ఇళ్ల పట్టాటలు ఇప్పించమని సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిష్కరంపై సంపూర్ణ హామీఇచ్చిన ముత్తంశెట్టికి ఆనందతో ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



జీవీఎంసీ వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జిలు వార్డు ప్రెసిడెంట్‌లు సచివాలయం కన్వీనర్‌లు ఆయా పదవుల్లో ఉన్నవారు ముఖ్యనాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న గండి బాబ్జి



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం ప్రారంభించిన యువగళం పాదయాత్రలో భాగంగా కుప్పం పిఈ స్ మెడికల్ కాలేజీ నుంచి ప్రారంభమైంది. ఈ నేపధ్యంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజాం ఇంచార్జి కొండ్రు మురళి పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రతో మన్యం స్థితిగతులను అధ్యయనం చేస్తున్న స్విట్జర్లండ్ దేశీయుడు



వార్త 6లో..

## నేడు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవం



వార్త 6లో..

## ప్రభుత్వాలు మారినా ఇంకా కొన్ని ప్రాంతాల్లో మారని విద్యార్థుల తలరాతలు
### కొత్త హరిజనవాడలో కొంతమంది విద్యార్థుల నేలచదువులు

పాయకరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త



ప్రభుత్వాలు మారినా ఇంకా కొన్ని ప్రాంతాలలో విద్యార్థుల తలరాతలు మారడంలేదు. అనకాపల్లిజిల్లా పాయకరావపేటలోని కొత్తహరిజనవాడ పాఠశాలలో కొంతమంది విద్యార్థులునేలచదువులు చదువుతున్నారు. అసలే చలికాలం కటికనేల మీద కూర్చుని చిన్నారు లఇబ్బంది కరంగా చదువుకుంటున్నారు. వివరాలలోనికి వెళితే కొత్తహరిజనవాడలో రెండుప్రాథమిక ఉన్నతపాఠశాలలు ఉన్నాయి. ఇందులో ఒకపాఠశాల ఒకపాఠశాల పూర్తిగాపాడైపోవడంతో ఈపాఠశాల నిర్మాణానికి మౌళికవసతులు సదుపాయానికి నాడునేడుఫేజ్-2 కింద రూ1కోటి27లక్షలు 25వేలు మంజూరయ్యాయి. అయితే ఇటీవల ఈపాఠశాలపనులు మొదలయ్యాయి. సుమారు 6నెలల క్రితం ఆపాఠశాలలో ఉండే 40మంవిద్యార్థులు కొత్తహరిజనవాడలో ఉన్న మరోపాఠశాలకు షిఫ్టుచేసారు. ప్రస్తుతం ఉనకొత్తహరిజనవాడ పాఠశాలలో రెండు పాఠశాలలకు చెందిన 181మంది విద్యార్థులకు విద్యాభోదజరుగుతుంది. రెండుపాఠశాలలకు చెందిన విద్యార్థులు ఒకేచోట చదవడంతో ఉన్న ఒక్కపాఠశాల ఇరుగ్గా మారింది. విద్యార్థులకు తరగతి గదులు చాలక పాఠశాల వరండాలో కొంతమంవిద్యార్థులు విద్యనభ్యశించవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఒకక్లాసురూములోవరండాలో నాలుగోతరగతి చదువుతున్న విద్యార్థులు నేలమీద కూర్చుని విద్యను అభ్యశిస్తున్నారు ఈవిద్యార్థులు నేలమీద కూర్చోవడం ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు నేలమీదకూర్చోపెట్టి పాఠాలు చెపుతున్నారు. అసలే చలికాలం కావడంతో విద్యార్థులు కిందకూర్చుచదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. మిగిలిన విద్యార్థుల మాదిరిగానే వీరుకూడకూర్చునేందుకు బల్లలు ఏర్పాటుచేస్తే బాగుంటుంది. నాడునేడు కింద నిర్మిస్తున్నకొత్తహరిజనవాడలోని పాఠశాలకు సాధ్యమైనంత తొందరగా పూర్తిచేస్తే విద్యార్థులకతరగతి గదులు పూర్తిగా సరిపోయి సౌకర్యవంతంగా విద్యను అభ్యశించే అవకాశం ఉంటుంది. ఇది ఇలా ఉండగా పాఠశాలలోని నలుగురు విద్యార్థులు ఉపాధ్యాయులుచెప్పిన మాట వినకుండా తమకు నచ్చినట్లు వ్యవహరిస్తున్నారని వీరివల్ల కాస్త ఇబ్బందికరంఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాతవార్తతో అన్నారు. ఈవిషయం ఎంఈదృష్టికి తీసుకువెళ్ళారా అని ప్రధానోపాధ్యాయులను అడగ్గా విద్యార్థులు వాళ్ళేసర్దుకుంటారఊరుకున్నామని సమాధానం చెప్పారు. అవసరమైతే ఎంఈఓ దృష్టికి తీసుకువెళతామని చెప్పారు.

## 31న జెడ్డంగిలో జగన్నన విద్యాభారతి పథకం ప్రారంభం : ఎంపిడిఓ కోసు బాపన్నదొర

రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో ఈనెల 31 తేదీన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జగన్నన విద్యా భారతి పథకంలో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. రాజవొమ్మంగి, లాగరాయిలో ఇదే కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచులు సమక్షంలో జరుగుతుందని అన్నారు.

## 31న జెడ్డంగిలో మండలస్థాయి ఉపాధిహామీ పథకంపై సమావేశం

రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త

ఈనెల 31 తేదీన జెడ్డంగి సచివాలయంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన మండలస్థాయి జరుగుతున్న ఉపాధిహామీ పథక పనులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం యంపిపి గోము వెంకటలక్ష్మి ఆద్వర్యంలో జరుగుతుందని ఎంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. సొసైటీ చైర్మన్, సర్పంచులు, యంపిపి, జెడ్‌పిటిసి, మండల కోఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు, ఏపిఒ, టిఏ, ఎఫ్ఏలు హాజరు కావాలని యంపిడిఓ బాపన్నదొర తెలియజేస్తున్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త



జనసేనపార్టీ అధికారంలోనికి వస్తే ఎస్సీ ఎస్టీలకు సంపూర్ణసాధికారికత సబ్‌ప్లాన్ అమలకు ప్రత్యేక టాస్కుఫోర్సు ఏర్పాటు చేసామని అలాగే అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరగనున్నట్లు జనసేన పార్టీ రాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ మంగళగిరిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వెల్లడించినట్లు జనసేన రాష్ట్రప్రధానకార్యదర్శి బోడపాటి శివదత్ తెలిపారు. శనివారం ఈ సంధర్భంగా బోడపాటి శివదత్ తెలియచేస్తూ గతరోజున మంగళగిరిలో రిటైర్డు ఐఎఎస్ వరప్రసాద్ అధ్యక్షతజరిగిన సమావేశంలో జనసేన పార్టీశ్రేణులతో పాటుగా తానుకూడా ప్రత్యేక సమావేశంలో మాట్లాడే అవకాశంతో పాటుగా అరుదైన గౌరవం ఇచ్చిన పవన్‌కళ్యాణ్, పిఎసి చైర్మన్ నాదెండ్లమనోహర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు శివదత్ తెలిపారు. ఎస్సీ ఎస్టీలకుసబ్‌ప్లాన్ అత్యధిక ప్రాధాన్యత, బడుగు బలహీన అణగారిన అలాగే అధికారానికి నోచుకోలేని వారికిజనసేన పార్టీ పెద్దపీట వేయడం జరుగుతుందని పవన్‌కళ్యాణ్ చెప్పడం జరిగిందన్నారు. సమావేశఏర్పాటు కమిటీ నిర్వాహకులకు బుద్దుడు విగ్రహాన్ని జనసేన రాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ రాష్ట్రస్థాయి పలుసంఘాలు, పార్టీ జనరల్‌సెక్రటరీ పెదపూడి విజయకుమార్,అరకు పార్లమెంట్ ఇంచార్జు గంగులయ్య, జనసేన పార్టీ కీలకశ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు శివదత్ తెలియజేశారు.

## ఐదు రోజుల వ్యవధిలో ఐదు పశువులు మృతి
### ఖననం చేసిన సర్పంచ్, సచివాలయ సిబ్బంది

కొయ్యూరు, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలోని మర్రివాడ పంచాయతీలోని మర్రివాడ, పిడతమామిడి, గుడ్డపల్లి గ్రామాల పరిసరాల్లో ఐదు రోజుల వ్యవధిలో ఐదు పశువులు వింతవ్యాధితో మృతిచెందడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పశువులలు రైతులు ఎవరూ ముందు కు రాకపోవడంతో సర్పంచ్ మాదల సత్యవతి నేతృత్వంలో మాజీసర్పంచ్ మాదలచిన్నారావు, పంచాయతీకార్యదర్శి ఆగూరుఅశోక్‌కుమార్, సచివాలయసిబ్బంది, వార్డుమెంబర్లు, వాలంటీర్లు, మరికొంతమంది గ్రామస్థులు ముందుకొచ్చి శనివారం ఓ పశువు కళేబరాన్ని ఖననంచేసారు. ఇదిలా ఉండగా ఐదు రోజుల వ్యవధిలో ఐదుపశువులు మృతిచెందడానికి వాటికి సోకిన వ్యాధి అంతుచిక్కక స్థానికులు ఆందోళన చెందుతూ, పశువైద్యశాఖ అధికారులు స్పందించి పంచాయతీల్లో పశువైద్యశిబిరం నిర్వహించాలని కోరుతున్నారు.

## ఆర్.కంఠారంలో ఆధ్యాత్మికంగా 'పునరాగమనం' హిందుత్వంలోకి చేరిన 39 మంది క్రైస్తవులు

కొయ్యూరు, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలోని రేవళ్లపంచాయితీ, ఆర్. కంఠారంలో సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శనివారం నిర్వహించిన పునరాగమనం, ప్రత్యేకపూజా కార్యక్రమాలు ఆధ్యాత్మికంగా, ఆడంబరంగా సాగాయి. గ్రామానికి చెందిన 20కిపైగా కుటుంబాలకు చెందిన 39మంది క్రైస్తవులు తిరిగి హిందూమతం పుచ్చుకున్నారు. ఈ పునరాగమన కార్యక్రమాన్ని పూజారులు సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించారు. ప్రత్యే కపూజలు నిర్వహించిన అనంతరం మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు, కండువాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రోచ్ఛారణ నడుమ హోమం నిర్వహించి హిందూమత స్వీకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గాంబికాపీఠం నుండి విచ్చేసిన సాయిబాబు రాజబాబు, ఎస్ఎస్ఎఫ్ మండలకన్వీనర్ మామిడిసోమరాజు, రాజవొమ్మంగి మండలం నుండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని వేదమంత్రాలతో కుంకుమపూజ, లక్ష్మీగణ పతిహోమం నిర్వహించారు.

## కుమారపురంలో పాఠశాల పునర్ ప్రారంభం

గొలుగొండ జనవరి 28,ప్రభాతవార్త



మండలంలో సిహెచ్ నాగాపురం పంచాయితీ శివారు కుమారపురంలో ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ యలమందలి రమణాపుండరాల ప్రారంభించారు. నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల బాస్కరనాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారి కృషితో 9ఏళ్ల తరువాత గ్రామంలో పాఠశాల పునర్ ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బాస్కరనాయుడు మాట్లాడుతూ నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ ఆదేశాలతో పాఠశాల తెరుచుకోని కుమారపురం గ్రామ పిల్లలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న నాగాపురం పాఠశాలకు ఇక్కడి పిల్లలు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇక నుండి ఆ కష్టాలు ఉండవని స్థానికంగానే పాఠశాల మరలా తెరుచుకోవడంతో పిల్లలు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అప్పటిలో పిల్లలు తక్కువగా ఉన్నారని విద్యాశాఖ అధికారులు అప్పటి ఎంఇఓ రమణ పాఠశాలను తొలగింపు సిఫార్సు చేసారు. దీంతో ఈ గ్రామానికి విద్య దూరం అయ్యింది. పునర్ ప్రారంభం కావడంతో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పిల్లవాడిని పాఠశాలకు పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,స్థానిక గ్రామ పెద్దలు పిల్లలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థుల వసతి భవనం ప్రారంభం
### ఇమ్మానియేల్ సేవలు ప్రసంశించిన జర్మన్ ప్రతినిధులు

మాకవరపాలెం జనవరి 28 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు సాధారణ విద్యతోపాటు వైద్యవిద్యను సైతం అందుబాటులో తీసుకొచ్చి వారి సేవలందిస్తున్న ఇమ్మానియేల్ మినిస్ట్రీష్ అధినేత రెవ,కె.జీవన్‌రాయ్ అభినందనీయులని ఎకార్డ్ గ్రాఫ్(చైర్మన్, నెతాంజ, జర్మనీ)కొనియాడారు. ఈమేరకు శనివారం మండలంలోని కొండలఅగ్రహారంలో ఉన్న ఇమ్మానియేల్ సంస్థ అధ్వర్యంలో నిర వ్రహిస్తున్న ఇమ్మానియేల్ నర్సింగ్ కళాశాల విధ్యార్థులకు నూతనంగా నిర్మించిన వసతి భవనం(హాస్టల్ భవనం) జర్మన్ ప్రతినిధులచే ప్రారంభోత్సవం జరిపించారు. ఇమ్మానియేల్ అసుపత్రి సూపరిండిండెంట్ డాక్టర్ నళినిరాయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు జర్మన్ ప్రతినిధులు పాల్గోన్నారు. ఈసందర్భంగా ఇమ్మానియేల్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో యువతీ,యువకులకు అందుబాటులో ఉన్నతమైన విద్యను అందిస్తున్న జీవన్‌రాయ్ దంపతులు అదర్శనీయులని మార్కస్‌స్కాంజ్(సి.ఇ.ఓ,నెతాంజ్,జర్మనీ) అభినందించారు. నర్సింగ్ విధ్యార్థులకు విలాసవంతమైన అన్ని వసతులతో కూడిన నూతన భవనం నిర్మించడం వలన వీరి శిక్షణ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవకాసం ఉందన్నారు. కార్యక్రమంలో జీవన్‌రాయ్ మాట్లాడుతూ ఇమ్మానియేల్ అధ్వర్యంలో కొండల అగ్రహారంలో అసుపత్రి నర్సింగ్ కళాశాల తామరంలో ప్రాధమిక విధ్య నుంచి ఉన్నత విధ్యవరకూ బి.ఇ.డి వంటి ఉపాధ్యాయ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. నర్సింగ్ విధ్యపూర్తిచేసిన విధ్యార్థులు ఇప్పటికే ప్రభుత్వం అసుపత్రిలతో పాటు కార్పోరేట్ అసుపత్రుల్లో సైతం మంచి ఉపాధి అవకాసాలు దక్కినట్లు జీవన్‌రాయ్ తెలిపారు. ప్రధానం శిక్షణ కాలంలో విధ్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగ కుండా అవసరమైన పూర్థిస్థాయిలో విశాలమైన తరగతి గదులుతోపాటు ఈరోజు నూతనంగా ప్రారంభించిన హాస్టల్ భవనం విధ్యార్థులకు అత్యంత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా ప్రముఖ సంఘకాపరులు బిషఫ్,కె.ప్రతాఫ్‌సింన్హా (డైరెక్టర్ సాలమన్‌మినిస్ట్రీ,రాజమండ్రి) బిషఫ్‌కె.అర్.సింగ్(డైరెక్టర్, ఎసిఐఎం,విశాఖపట్నం) వారి సారధ్యంలో నూతన భనంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇమ్మానియేల్ పాఠశాల విధార్యర్థులు వివిద వేషధారణతో సాంప్రదాయ పద్దతిలో అలరించిన నృత్యాలు పలువురను అకర్శించాయి. కార్యక్రమంలో అట్టహాసంగా జరిగిన నూతన భవన ప్రారంభోత్సవానికి జుత్తా గ్రాఫ్ బియాతే బెహంకెలతోపాటు అనకాపల్లి విశాఖపట్నం తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన వివిద సంఘాల ప్రతినిధులు దైవజనులు అధిక సంఖ్యలో ఇమ్మానియేల్ సంస్థ సహచరులు,అభిమానులు హాజరయ్యారు.

## ఏన్నాళ్ళు ఈ మురుగుతో సాహవాసం.. మాకేంటి ఈ దుస్థితి



గొలుగొండ జనవరి 28, ప్రభాతవార్త

గ్రామంలో నివాసం ఉండాలంటే మురుగునీటితో సహవాసం చేయాల్సిందే.. వీధిరోడ్లు పూర్తిగా చిన్న పాటి చెరువును తలపిస్తు,విధులు అయితే మురుగు కూపంగా దర్సినం ఇస్తున్నాయి. ప్రతి నిత్యం ఇంటి నుండి బైటకు రావాలన్నా..ఇంటికి చేరాలన్నా ఈ మురుగునీటిలో తడవాల్సిందే. వీధికాల్వల్లో ప్రవహిం చాల్సిన మురుగు ఇంటిమందే తిష్ట. ఇదీ ఏటిగైరం పేట గ్రామం దుస్థితి. ప్రతీ నిత్యం బైటకు ప్రవహించాల్సిన మురుగు కాల్వలు ఏక్కడ కక్కడ నిలిచి పోవడంలో ఒకేదగ్గరు ఊరు మద్యంలో చెరుగా మారింది. మరో విధీలో చిన్న పాటి గెడ్డను తలపిస్తుంది. రెండు సంవత్సరాలుగా ఇదే తీరు. వర్షాలు పడితే బారీ గెడ్డను తలతన్నుతంది. ఏవ్వరికి చెప్పినా పట్టించుకోలదని ఈ పరిస్థితిలో మగ్గుతున్న వారు అందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుంచి వస్తున్న మురుగు నీటి ప్రవాహనికి అడ్డంగా బడాబాబులు భూములను ఏత్తుచేసి మాభూమిలోకి మురుగు చేకుండా అడ్డకట్టలు వేసారు. దీంతో ప్రవాహం అగిపోయి గ్రామాన్ని చుట్టుముడుతుంది. శాశ్వత పరిష్కారం లేక ప్రజలు పడుతున్న అవస్దలు వార్ణాతీతంగా చెప్పవచ్చు. గడప గడపకు కార్యక్రమంలో జరిగిన సమయంలో మరీ అధ్వాన్నంగా ఉండేది. అప్పటిలో ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్ విషయం స్వయంగా పరిశీలించినా నేటీ మెక్షం కలగలేదని స్థానికలు చెబుతున్నారు. ఏప్పటి మాకు ఈ మురుగు నీటి నుండి మెక్షంకల్పిస్తారు మహిప్రభో అంటూ వేడుకుంటున్నారు. ఏళ్లతరబడి ప్రతీ నిత్యం ఇలా మురుగుతో సాహవాసం చేయాల్సిందేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజా జీవనంలో అరోగ్య పరిరక్ష అంటూ నిత్యం చెబుతున్న అధికారలు ఇటువంక చూసిన పాపాన పోలేదని చెబుతున్నారు. ఈ సమస్యపై ఇఓపిఅర్‌డి రఘురాం వివరణ కోరగా కాల్వ నిర్మాణానికి భూమి యజమాని నిరాకరిస్తు డటంతో లస్యం అవుతూ వస్తుంది. కొంత మేర కాల్వ నిర్మాణం జరిగిందని త్వరలో పరిష్కారం చేస్తామని కార్యదర్సి అప్పారావు తెలిపారు

## ప్రజాగర్జనకు కార్మిక కుటుంభాలతో హాజరవ్వాలి

గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఈనెల 30న తలపెట్టనున్న ప్రజాగర్జనలో కార్మికులు తమ కుటుంభ సభ్యులతో హాజరై కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు పంపాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ పిలుపునిచ్చారు. గర్జన నేపధ్యంలో శనివారం ప్లాంట్ కొవ్వొత్తుల జంక్షన్ వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆస్తి అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేటర్‌లకు దారాదత్తం చేసే కుట్రలో భాగమే ప్రైవేటీకరణ అని ఆరోపించారు. ప్రైవేటీకరణ అయిన ఏ సంస్థ పేదు మనుగడలో లేదని దీంతో ఆయా కార్మిక కుటుంభాలు రోడ్డున పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గ ఆలోచనలు మానుకొని ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే ఉండే విధంగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, ఎస్ఏనాయుడు, బీఎంకె నాయక్, మద్ది అప్పల రాజు, సీహెచ్ సుదర్శనం, పీవీ రమణమూర్తి, వంశీ, జీవీ సుబ్బయ్య, కుమార్, వెంకటపతిరాజు, బాలస్వామి, నర్సింగరావు, సుబ్బారావు, కృష్ణారావు, దేముడు, డి.మోహన్, గంగవరం గోపి, శ్రీలేఖ పాల్గొన్నారు.

## వడ్లపూడిలో పాదయాత్ర

గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త



వడ్లపూడి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో వడ్లపూడి జంక్షన్ నుండి కణితి గాంధీ బొమ్మ వరుకు శనివారం పాదయాత్ర నిర్వహించారు. జనవరి30వ తేదీ ఉక్కునగరం తృష్ణగ్రౌండ్‌లో జరిగే ఉక్కు ప్రజాగర్జన కార్యక్రమం విజయవంతం చేయమని కోరుతూ పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, 72వ వార్డు కార్పొరేటర్ స్టాలిన్, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, కెఎస్ఎన్‌రావు, డీవీఆర్, రామకృష్ణ, జ్యోతిప్రసాద్, భాస్కర్, రాము, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గ సర్పంచ్‌ల ఫోరమ్ కన్వీనర్‌గా గోవిందరావు

మాకవరపాలెం జనవరి 28 ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజవర్గ సర్పంచ్‌ల ఫోరమ్ కన్వీనర్‌గా బొడ్డుగోవిందరావును అధిష్టానం నిర్ణయించినట్లు అయన తెలిపారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరులకు అందించి సమాచారం మేరకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అశీస్సులతో నియోజవర్గ సర్పంచ్‌ల ఫోరమ్ కన్వీనర్‌గా తనను నియమించినందుకు ధన్యవాధాలు తెలియజేసారు. మాకవరపాలెం మండలంలోని చామంతిపురం గ్రామపంచాయితీ సర్పంచ్‌గా కొనసాగుతున్న బొడ్డుగోవిందరావు తనకు కన్వినర్‌గా నియమించడం పట్ల తనకు మరింత భాధ్యత పెరినట్లుగా భావిస్తున్నట్లు తెలిపారు.

## చిక్కాల జన్మదిన వేడుకల్లో మంత్రి అమర్‌నాథ్

పాయకరావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెంటకోటలో జరిగిన వ్యవసాయ సలహామండలి చైర్మన్, ఉత్తరని యోజక వర్గపరిశీలకులు చిక్కాల రామారావు జన్మదిన వేడుకల్లో శనివారం ఎపిఐటి శాఖామంత్రి గుడి వాడ అమర్‌నాద్ పాల్గొన్నారు. కేక్‌కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు జనపరెడ్డిశేషారత్నం, నక్కపల్లిపిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలితాతబాబు, సూరకాసులగోవిందు, వైకాపాసీనియర్ నాయకులులొడ గలచంద్రరావు, శీరంనరసింహమూర్తి, గొర్లబాబూరావు, గవరకార్పోరేషన్ చైర్మన్ బొడ్డేటిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ విలువ విద్యార్థి దశలోనే తెలియాలి

గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త



అమ్మ విలువను విద్యార్ధి దశలోనే తెలియజేసి నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో అమ్మకు వందనం కార్యక్రమంను రధసప్తమి సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్కూల్ శ్రీనగర్‌లో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లుల పాదాలకు పూజల చేశారు. నేటి ఆధునిక కాలమందు నిరాదరణకు గురవుతున్న అమ్మ విలువను పిల్లలకు తెలియజేయడానికి మెరుగైన నైతిక విద్య ప్రమాణాలు అందించాలని లక్ష్యంతో ఈ పాదపూజ చెయ్యడం జరిగిందని స్కూల్ యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో 5వందల మంది తల్లులు, డైరక్టర్లు, ప్రిన్సిపాల్, టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వీరసింహారెడ్డి విజయోత్సవ వేడుకలు



గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త

గాజువాక స్టీల్‌సిటీ నందమూరి ఫ్యాన్స్ అధ్యక్షులు నమ్మి గౌరీశ్వరరావు ఆధ్వర్యంలో వీరసింహారెడ్డి విజయోత్సవ వేడుకలు గాజువాక డిపో దరి శ్రీశ్రీశ్రీ గోకుల యాదవ్ సామాజిక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సినిమాలలో సోలో హీరోగా వచ్చి అత్యధిక కలెక్షన్లు సాధించి సంక్రాంతి విజేతగా నిలిచిన నందమూరి బాలకృష్ణకి అభిమానులు అభినందించారు. అదే వజధంగా విజయోత్సవ కేక్ కటింగ్ చేసి అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఫ్యాన్సు గౌరవ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, చైర్మన్ పిల్ల శంకర్‌రావులు మాట్లాడుతూ అభిమాన సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌వీ ప్రసాద్‌శర్మ, ఉరుకూటి ఎల్లాజీ, సీహెచ్ ఈశ్వరరావు, లోపింటి రమణ, ఎస్.సూర్య, ఎదురు శ్రీను, ఆర్.అప్పలరాజు, వి.గోపియాదవ్, బి.చిన్న, బాలకృష్ణ, సీహెచ్ రాము, బోర సుందరారావు, పుర్రె చందు, కర్రి అశోక్, వి.కొండలరావు, ఆర్‌కె స్టూడియో బుజ్జి, వై.రమణ, జి.శ్రీను, జి.షణ్ముఖగురునాధ్ తదితర నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడు

గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త



గాజువాక 76వ వార్డు బాలచెరువు శివాలయంలో రథసప్తమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు జిలకర్ర రమణ, భువనేశ్వరి ఆధ్వర్యంలో సూర్యభగవానుడికి విశేష పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణం రెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత కోటి జీవరాశులకు ఆహారం అందించే ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడు అని రథసప్తమి రోజున సూర్యభగవానుడి పూజలో పాల్గొనే వారికి ఆరోగ్యంతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్నారు. మన పూర్వీకులు నుండి ప్రతి రోజు ఉదయాన్నే సూర్యనమస్కారాలు చేస్తే ఆరోగ్యంగా ఉంటామని నానుడి ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, ఆనంద్, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, రామనాయుడు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల లోగో ఆవిష్కరించిన ఎంపీ జీవీఎల్, హీరో సుమన్



గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త

ఆల్ ఇండియా వాడొకై కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించబోవు 19వ డబ్ల్యూకెఐ అంతర్జాతీయ కరాటే పోటీల లోగోను శనివారం మురళీనగర్‌లో గల హేమ అబోడ్స్ నందు జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపి జీవీఎల్ నరసింహారావు ఇండియా వాడొకై కరాటే సంఘం అధ్యక్షులు సినీనటులు సుమన్, జనసేన నాయకులు బొడ్డేపల్లి రఘు, గాజువాక బిజెపి అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు, బొత్స సురేష్, అంగరాము, కరాటే సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ చిగురుపల్లి సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలు జిల్లాల కరాటే కోచ్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన

గాజువాక, జనవరి 28, ప్రభాతవార్త



విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్‌రేట్ పరిధిలో 2022 సంవత్సరంలో 147మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం వలన తమ ప్రాణాలును కోల్పోయి ఉన్నారు. ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా రోడ్డు ప్రమాదాలలో వాహనదారుల ప్రాణనష్టం జరగకుండా ఉండుటకు గాను, విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ తగు ఆదేశాలను జారీ చేసి ఉన్నారు. ఇందులో భాగంగా శనివారం గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి పాత గాజువాక కూడలి వద్ద గాజువాక ట్రాఫిక్ సీఐ ఆర్.సత్యనారాయణరెడ్డి, ఎస్సై పి.లప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని ద్విచక్ర వాహనదారులకు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియజేయడంపై అవగాహన కార్యక్రమ నిర్వహించారు.



అనకాపల్లి ఎంపీ కొణతాల సత్యవతి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు (గాజువాక, ప్రభాతవార్త)

## చిక్కాల పుట్టిన రోజు వేడుకలు






నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

జిల్లా వ్యవసాయమండలి చైర్మన్ చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలను నక్కపల్లి ఓ హోటల్లో వైకాపా నాయకులు శుక్రవారం రాత్రి నిర్వహించారు. పీఎసిఎస్ అధ్యక్షులు సూరకాసుల రామలక్ష్మి భర్త వైకాపా నాయకుడు సూరకాసుల గోవింద్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు కేక్‌ను చిక్కాల రామారావు చే కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ నక్కపల్లి అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సీనియర్ పార్టీ నాయకులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్ల నాగ అప్పలరాజు లతో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇచ్చిన స్థలంలో ఇళ్లు కట్టుకోవాల్సిందే : జిల్లా కలెక్టర్

నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త



ప్రభుత్వం ఇచ్చిన జగనన్న లే అవుట్లలో లబ్ధిదారులు పక్కాగా ఇళ్లు నిర్మించుకోవాల్సిందేనని, ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి సూచించారు. మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి వచ్చిన ఆయన శనివారం జగనన్న లే అవుట్లను పరిశీలించారు. ఎంత మందికి స్థలాలు ఇచ్చారు. ఎంత మంది గృహాలు కట్టుకున్నారు. ఇంకా ఎంత మంది కట్టుకోవాల్సి ఉంది అనేది డిఇ విజయకుమార్, ఎండీవో దెందుకూరి సీతారామరాజు, తహాశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రిలను అడగ్గా ప్రధానమైన చోట్లు కట్టుకోవడం జరిగిందని, స్థలాలు అనుకూలంగా లేని చోట్ల కట్టుకోలేని చెప్పడంతో ఇది సరైన పద్ధతి కాదని, కట్టుకోవాల్సిందేనని, లబ్ధిదారులకు చెప్పండి అని కలెక్టర్ చెప్పడంతో మండల స్థాయి అధికారులు సిద్ధమయ్యారు. చినదొడ్డిగల్లు, డొంకాడలకు సంబంధించి లే అవుట్లు గ్రామానికి దూరంగా ఇచ్చారని, స్థలాలు అనుకూలంగా లేవని, వీటిని రద్దు చేసి భూమి కొనుగోలు చేసి స్థలాలు కేటాయించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, సర్పంచ్ జి.చంద్రరావు, వెలగా బాబ్జీ, మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, సుధాకర్‌లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం స్థలం కొనే పరిస్థితిలో లేదని, తరువాత ఆలోచిస్తామని, ప్రస్తుతం కట్టుకోవాల్సిందేనని వారికి కలెక్టర్ సూచించారు. డొంకాడలో ఉన్న లే అవుట్లకు రహదారి విషయమై కలెక్టర్‌కు వీసం నానాజీ వివరించగా రహదారులకు స్థలాలు కొనుగోలు చేయడానికి కుదరదని, ప్రత్యామ్నాయం చూసుకోవాల్సిందేనని చెప్పారు. ఇవో ఆర్టీ వెంకటనారాయణ, డిటి నీరజ, ఎఇ కృష్ణ, ఇవో పీవిపి రాజశేఖర్, ఎంఇవో డివిడి ప్రసాదులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సత్యవతి కుమారుని వివాహంలో దంపతులను ఆశీర్వదించిన వైసీపీ శ్రేణులు



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

శనివారం అక్కయ్యపాలెం సాగరమాల కన్వెన్షన్ హాల్ అనకాపల్లి ఎంపీ బి.సత్యవతి కుమారుడు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ లీలా స్రవంతిల వివాహం జరిగిన నేపధ్యంలో పలువురు వైసీపీ శ్రేణులు ఆశీర్వదించారు. ఈ నేపధ్యంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, ఎలమంచిలి శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డిలు పాల్గొన్నారు.





# గీతం దంత కళాశాలలో సాఫ్ట్ టిష్యూ లేజర్ వర్క్‌షాప్



రుషికొండ, జనవరి 28, ప్రభాతవార్త

గీతం దంత కళాశాల ఆసుపత్రి పెరియోడాంటిక్స్ విభాగం ఆధ్వర్యంలో సాఫ్ట్ టిష్యూ లేజర్ పై గత రెండు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి 136 మందికి పైగా దంత వైద్యులు హాజరయ్యారు. గీతం దంత కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ విజయరామరావు. ముఖ్యఅతిధిగా హాజరై దంత వైద్యంలో సాఫ్ట్ టిష్యూ లేజర్ ప్రాధాన్యతను వివరించారు. చెన్నై లోపి రామచంద్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ వైద్యులు డాక్టర్ వంశీరావు, డాక్టర్ రామ శబరీష్, డాక్టర్ కిషోర్ హాజరై శిక్షణా అంశాలను వివరించారు. సాఫ్ట్ టిష్యూ లేజర్ విధానాన్ని వివరించడానికి 7లేజర్ యూనిట్లను ఏర్పాటు చేశారు. వైద్యులకు ప్రత్యే లేజర్ చికిత్స తెలుసుకునే ఏర్పాటు చేశారు.

# కుగ్రామం నుంచి ప్రపంచ స్థాయికి...

**- వరల్డ్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో అడవి అగ్రహారం యువకుడు నమ్మి మారునాయుడు - గ్రామస్థాయి నుంచి క్రీడలపై ప్రభుత్వాలు వసతులు ఏర్పాటు చేయాలి : మారునాయుడు - నేడు నమ్మి నాయుడ్ని సన్మానించనున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, వెనుకబడిన వర్గాల రాష్ట్ర నాయకులు బోడె రామచంద్ర యాదవ్**



జ్ఞానాపురం, జనవరి 28, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాకు ప్రపంచ ఖ్యాతి లభించింది. ఆర్మీలో ఉద్యోగం చేస్తూ మారుమూల ప్రాంతానికి చెందిన యువకుడు ప్రపంచ స్థాయి బాడీ బిల్డింగ్‌లో ఛాంపియన్‌గా నిలిచి మట్టిలో మాణిక్యంలా మెరిశాడు. ప్రపంచస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు ఇటీవల థాయిలాండ్‌లో నిర్వహించారు. దానిలో 40కి పైగా దేశాలు పోటీ పడగా మనదేశానికి చెందిన నమ్మి మారు నాయుడు ద్వితీయస్థానం కైవసం చేసుకున భారత ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చేరవేశాడు. ఆసియన్ ఛాంపియన్‌షిప్ పోటీలు మాల్దీవుల్లో నిర్వహించారు. అక్కడ కూడా 39 దేశాలు పాల్గొనగా అక్కడ బ్రాంజ్ మెడల్‌ను మారునాయుడు సాధించారు. గత డిసెంబర్‌లో పంజాబ్‌లో జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో బంగారు, సిల్వర్ మెడళ్ళు సాధించి ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టాడు. చిరు గ్రామం నుంచి పట్టుదలతో నిలబడి తన దేశానికి ఎనలేని కీర్తి తీసుకొచ్చిన నమ్మి మారునాయున్ని ఈనెల 29వ తేదీన అడవి అగ్రహారం గ్రామంలో భారీస్థాయిలో సత్కరించడానికి సామాజిక కార్యకర్త గోకాడ జాన్సీ ఏర్పాట్లు చేస్తున్నారు.



ఉమ్మడి విశాఖ జిల్లా చీడికాడ మండలం అడవిహారం గ్రామంలో యాదవ కులంలో పుట్టిన నమ్మి మారు నాయుడు భారత ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారు. కుగ్రామం నుంచి ప్రపంచ స్థాయికి ఎదగడంలో ఆ గ్రామ ప్రజలు ఎంతగానో సహాకరించినట్టు మారు నాయుడు ప్రభాతవార్తకు తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా అంటే తాజాగా అనకాపల్లి జిల్లాకు చెందిన ఈ మొనగాడు తన జబర్‌దస్త్ పోటీని భారత్ తరుపున చూపించి అబ్బుర పరిచారు. కండల వీరునిగా ఆర్మీలో పేరున్న నమ్మి మారు నాయుడు సాధించిన విజయంతో భారత ఆర్మీ అతనికి గౌరవ మర్యాదలతో ఆహ్వానం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున పర్యాటకశాఖ మంత్రి రోజా మారు నాయుడును జ్ఞాపికతో సత్కరించారు. మారుమూల కుగ్రామంలో జన్మించి, ఎలాంటి వసతులు లేని ప్రాంతం నుంచి భారత రక్షణరంగంలో సైనికునిగా ప్రవేశించి దేశ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలోకి తీసుకెళ్ళిన మారు నాయుడ్ని ఎంతగా సత్కరించినా తక్కువే అవుతుంది. మట్టిలో మాణిక్యంలా ఉన్న ఇలాంటి ఎంతోమంది యువ క్రీడాకారులకు ప్రోత్సాహం లేకపోవడంతో వారంతా గ్రామాల్లో పశువులను తోలుకుంటూ బతికేస్తున్నారు. మారునాయుడు లాంటి ఒకరో ఇద్దరో వెలుగులోకి రావడంతో మనమంతా చప్పట్లు కొట్టి ఆ సమయానికి ప్రోత్సహించి మరచిపోతున్నాము. గ్రామాల్లో నెలకొన్న యువ సామర్ధ్యాన్ని వెలికితీయాలన్న ఆలోచనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయకపోవడంతో గ్రామీణం ఆవేదన చెందుతుంది. దేశంలో అనేకమంది క్రీడాకారులు గ్రామాల నుంచి వచ్చినవారే. వారి స్వయం కృషి, పట్టుదలతో బారత్‌ను క్రీడా పోటీల్లో ప్రపంచం ముందర నిలబెడుతున్నారు. దీనికి ప్రభుత్వాలు ఏమి చేయాలన్న ఆలోచన చేయకపోవడంపై తాజాగా చర్చ మొదలైంది. యాదవ కులంలో పుట్టి స్వయంగా బాడీ బిల్డింగ్‌లో ఉన్న ఆసక్తితో నమ్మి మారునాయుడు స్వయం కృషితో ఎదిగి నేడు భారత్ కూడా బాడీ బిల్డింగ్‌లో సత్తా చాటగలదని ప్రపంచానికి చూపించారు. చిన్నప్పటి నుంచి మేకలు, ఆవులు కాసుకుంటూ ఒకవైపు జీవనం సాగిస్తూ మరో చేత్తో పుస్తకం పట్టుకుని అంతోఇంతో చదువుకుని ఆర్మీకి ఎంపిక కావడంతో మారు నాయుడు అనుకున్న విజయ శిఖరాలకు చేరినట్టు ఆయన చెప్పారు. ఆర్మీ కూడా తనకు ఎంతగానో ప్రత్సాహాన్ని ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఇదంతా బాగానే ఉన్నా ప్రపంచ స్థాయిలో భారత్‌కు ఎనలేని కీర్తి పతాకాన్ని తీసుకొచ్చిన నమ్మి నాయునిపై ఎలాంటి ప్రశంసల జల్లు కురిపించడం లేదు. క్రికెట్‌లో ఏదైన ఘనత సాధిస్తే స్థలాలు, పొలాలు, డబ్బులు ఇలా ఒకటేమిటి దేశ వ్యాప్తంగా ఉహించనంతగా ఘనత వహించిన క్రీడాకారులను ఆదుకుంటున్నారు. మరి మారు నాయుడు చేసిన తప్పేంటి. మారు మూల అదీ కాకుండా బిసి కులమైన యాదవుల్లో పుట్టడమే ఆయన చేసుకున్న పాపంలా ఉంది, దేశస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మారునాయునికి ఎలాంటి ప్రోత్సాహం అందలేదు. ఇదంతా మారునాయుడు మరింత ఉజ్వల భవిష్యత్‌కు అవరోధంగా మారేలా ఉంటాది. ప్రపంచంలో క్రికెట్ మాత్రమే క్రీడగా పరిగణిస్తారా, ఇతర క్రీడల్లో భాగమైన బాడీ బిల్డింగ్‌కు ప్రోత్సాహాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉండదా... పేదలు, మధ్యతరగతి క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడంలో ఎందుకు ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయన్న ప్రశ్నకు సమాధానం లభించదు. ఇదే అగ్రకులంలో నాయుడు జన్మించి ఉంటే ఈపాటికి నాయున్ని ప్రభుత్వాలు నెత్తిన పెట్టుకుం టాయని బిసి వర్గాలు మదనపడుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 40కు పైగా దేశాలు బాడీ బిల్డింగ్ ఛాంపియన్ కోసం పోటీ పడగా మారు నాయుడు ద్వితీయ స్థానంలో నిలిచారు. దేశ, విదేశాల్లో జరిగిన అనేక పోటీల్లో నమ్మి నాయుడు పాల్గొని బంగారు, సిల్వర్ మెడల్స్ సాధించి తాను పుట్టిన గ్రామానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నాడు. ఇలాగే ఎంతో మంది క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేకపోవడంతో గ్రామస్థాయిలోనే నిలిచిపోతున్నారు. వీరందరికీ చేయూతను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. గెలుపొందిన వారితో సంప్రదించి వారు కోరుకున్న క్రీడలకు మౌళిక వసతులను కల్పించి గ్రామస్థాయి నుంచి యువతను క్రీడాభిమానులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత రాజకీయలకు అతీతంగా ప్రభుత్వాలే నిర్వహించాల్సి ఉంది. దీనికోసం ప్రజలు, క్రీడాకారులు ఉద్యమించాల్సిన అవసరం కూడా ఉంది.

# భూలోకానికి వెలుగునిచ్చే తేజోస్వరూపుడు సూర్యభగవానుడు



సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం వరహాలక్ష్మినరసింహా స్వామి వారి ఆలయం, కృష్ణాపురం గోశాలలో రధసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ విశ్వమంతటికి వెలుగునిచ్చే తేజోస్వరూపుడు. అటువంటి సూర్యుని జయంతిగా నిర్వహించే రధసప్తమి వేడుకలు సింహాద్రినాధుని బేడా మండపం పక్కన రధంపై, కృష్ణపురం గోశాలలో నూతనంగా నిర్మించిన సూర్యనారాయణ స్వామివారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకస్వాములు సింహాద్రినాధుని సూర్యనారాయణునిగా ప్రత్యేకంగా అలంకరించి రాతిరధం పైన, కృష్ణాపురం గోశాలలో సూర్యనారాయణుని అధిష్టింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఆలయంలో ప్రతిఏటా రధసప్తమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. రధసప్తమి రోజు తెల్లవారుజామున ఆగమశాస్త్ర సంప్రదాయం ప్రకారం ఆదిత్యుడికి క్షీరాభిషేకం నిర్వహించారు. సూర్యప్రభ వాహనం అధిరోహించి తిరువీధుల్లో విహరించారు. సూర్యోదయ వేళ శ్రీవారు వాయువ్య వైపునకు విచ్చేసి, ఉదయభాను కిరణాలు తనపై ప్రసరిస్తుండగా కర్పూర హారతి స్వీకరించి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంలో అశేష భక్తుల నారాయణ నారాయణ అంటూ కీర్తనలతో సింహాచలం ప్రతిధ్వనించింది. అనంతరం స్వామివారి నిత్యకల్యాణం రాతిరధంపై నిర్వహించడం జరిగింది. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తిరువీధుల్లో విహరిస్తున్న స్వామివారికి భక్తులు కర్పూర హారతులు, నైవేద్యాలు సమర్పించి తన్మయత్వానికి గురైయ్యారు. అనంతరం గోశాలలో పూర్ణాహుతి కార్యక్రమం, ప్రసాదాలు భక్తులకు దేవస్ధానం వారు అందజేశారు. అనంతరం ఆలయ స్ధానాచార్యులు టిపి రాజగోపాల్ మాట్లాడుతూ మాఘపాదివారాలలో సూర్యవ్రతం ఎంతో గొప్పది. రధసప్తమి మరీ ప్రశస్తమైనది. కారణం ఇప్పటి బ్రహ్మకల్పాదిలో (శ్వేతవరహ కల్ప ప్రారంభంలో) అంటే సుమారు నేటికి నూటతొంబై ఏడు కోట్ల సంవత్సరాలకు పూర్వం ఈ మూడు శుద్ధ సప్తమినాడు ఏకచక్రరధారూఢుడై సూర్యుడు ఆవిర్భవించాడు. ఆయన అధిరోహించిన రధం కాల చక్రమని తాత్త్విక వ్యాఖ్యానం. అందుకని ఈ రోజుకు రధసప్తమి అని పేరు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణధికారి ఏఈఓ నరసింహారాజు పర్యవేక్షణలో సింహచలం దేవస్ధానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఇతర ప్రముఖులు స్వామిను దర్శనం చేసుకొని సేవించుకున్నారు. కొండ దిగువన గోశాలలో ఉన్న సూర్యభగవానుడు విగ్రహం వద్ద ఆలయ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింహచలం దేవస్ధానం దర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఏఈఓలు నరసింహారాజు, వై.శ్రీనివాసారావు, జంగం శ్రీనివాసు, పర్యవేక్షకులు పిల్లా శ్రీనివాసరావు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సర్కిల్ కార్యాలయంలో లిఫ్ట్, క్రెచ్‌ల ప్రారంభం

## సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోషరావు



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

65 సంవత్సరాలు పూర్వం నిర్మించబడిన మూడు అంతస్తుల రాతి కట్టడం మీద అంతస్తులకు చేరుకొనుటకు వయసు మీరిన ఉద్యోగులు, ఫించను వ్యవహారాల కోసం పదవీ విరమణ చేసిన ఉద్యోగులు చాలా అవస్థలు పడేవారు వీరి సౌలభ్యం కోసం పది మందిని ఒకేసారి తీసుకుని వెళ్ళగలిగే ఆధునాతన లిఫ్టును ఎపిఇపిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేశారు. ఈ లిఫ్ట్ ఏర్పాటు వలన దాదాపు 250 మంది ఉద్యోగులకు సుమారు 600 మంది ఫించనుదారులకు, సర్కిల్ కార్యాలయంనకు వచ్చు వందలాది వినియోగదారులకు చాలా సౌలభ్యంగా ఉంటుందని లిఫ్ట్‌ను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు ప్రారంభించారు. లిఫ్ట్‌ను త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలలోకి తీసుకువచ్చిన సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ యల్ మహేంద్ర నాధ్‌ను అభినందించారు లిఫ్ట్‌ను ఉపయోగించి పనితీరును పరిశీలించిన డైరెక్టర్లు, సిజిఎంలు



సంతోషం వ్యక్తపరిచారు. సుమారు రూ. 28 లక్షలతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ పూర్తి బాడి అయిన డైరెక్టర్ ఆపరేషన్ బి రమేష్ ప్రసాద్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ డా.ఎవివి సూర్యప్రతాప్, డైరెక్టర్ ఫైనాన్స్ హెచ్‌ఆర్ డిడి చంద్రం, ఉమెన్ డైరెక్టర్ అనసూరి రాధిక చీఫ్ జనరల్ మేనేజర్ ఒసిఎస్ వి విజయలలిత, విశాఖ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ యల్ మహేంద్ర నాధ్, జోన్-1 కార్యనిర్వాహక ఇంజనీరు జి సత్యన్నారాయణ సీనియర్ అకౌంట్స్ఆపీసర్ కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీర్లు సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు రెవెన్యూ అధికారుల, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నేత సీతబాబు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి బూడి



నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

వైకాపా రాష్ట్ర కార్యదర్శి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు దత్తుడు సీతబాబు కుటుంబాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి డిప్యూటీ సీఎం బూడిముత్యాల నాయుడు శనివారం పరామర్శించారు. తంగేడిలో తన ఇంటికి వెళ్లిన మంత్రి ముత్యాల నాయుడు సీతబాబుకు ధైర్యం చెప్పారు. ఇటీవల సీతబాబు భార్య చనిపోయిన విషయం తెలిసిందే. మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్సీ సాగి సూర్యనారాయణరాజు,డిసిసిబి మాజీ చైర్మన్ చంటిబాబురాజు, రాంబాబు రాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు చేకూరి శ్రీరామచంద్రరాజు, ఉపమాక మాజీ ఎంపీటీసీలు మనబాల తాతారావు, కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ కొల్నాటి బుజ్జిలు, పరామర్శించిన వారిలో ఉన్నారు.

# దుర్గాభవాని అమ్మవారి ఆలయంలో శ్రీ కళ్యాణిలక్ష్మీ, సంతానలక్ష్మీ, నూకాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ



అగనంపూడి, జనవరి 28, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు పెదమడక సూది కొండపై వేచేసిన శ్రీమాత దుర్గా భవాని ఆలయం గర్భగుడిలో శ్రీ అమ్మవారి మూల విరాట్ విగ్రహము ఆలయ ప్రాంగణంలో శ్రీ కళ్యాణి లక్ష్మీ, శ్రీ సంతాన లక్ష్మీ, శ్రీ నూకాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యేక పూజలతో హోమం చేసి ప్రారంభించారు. శ్రీమాత దుర్గాభవాని ఆలయ గోపురంపై పాలు మంచినీళ్ల బూరెలతో అభిషేకం చేశారు. వచ్చిన అతిధులుకు ఆలయ దర్మకర్త బల్ల పైడ్రాజు సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా 85వ వార్డు ఇంచార్జి ఇల్లపు ప్రసాద్ మాట్లాడుతూ బల్ల పైడిరాజు గ్రామ పెద్దలు కలుపుకొని ఎంతో శ్రమపడి ఈ సూది కొండపై శ్రీమాత దుర్గాభవాని అమ్మవారి ఆలయానికి అనుసంధానంగా అమ్మవార్ల విగ్రహంలు ప్రతిష్టంచడం అగనంపూడి ప్రజలకు అదృష్టమని ఆలయానికి వచ్చిన భక్తులు సౌకర్యం కొరకు విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో మంచినీటి కొళాయిలు రోడ్డు వెయ్యడానికి కృషఇ చేస్తానని అన్నారు. 85వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జి గవరసోమశేఖర్ ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రధసప్తమి రోజు విగ్రహాలు ప్రతిష్టించడం చాలా శుభకరమని, బల్ల పైడ్రాజు కరణం లక్ష్మీ ఆలయానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఉక్కు నిర్వాసితులకు జీవనాధారమైన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించుటకు కేంద్ర ప్రభుత్వంలో మార్పు రావాలని ఉక్కు పెద్ద గర్జన సమావేశం విజయవంతం కావాలని ప్రార్ధించారు. ఆలయ ధర్మకర్త కొండయ్య వలస సచివాలయ కన్వీనర్ పైడ్రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడీపీ నాయకులు వంకర రాము, జనసేన పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాస్ పామల వసంతరావు కరణం అప్పారావు, కరణం లక్ష్మీ, బల్ల శ్రీదేవి,పెదమడక, అగనంపూడి పునరావాసకాలనీ నుంచి భక్తులు ముఖ్యంగా మహిళలు అధికసంఖ్యలో హాజరై తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

# టాటా ఏఐఏ వైటాలిటీ రైడర్స్ ప్రయోజనాలు

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

అందుబాటులోని స్వచ్ఛమైన ప్రభావవంతమైన జీవిత భీమా కవరేజీలలో ఒకటిగా టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ సాధారణంగా పాలసీ దారులకు రక్షించడంతో పాటుగా వారి కుటుంబ సభ్యులను సైతం జీవితంలోని అనిశ్చిత నుంచి కాపాడుతాయి. వర్క్‌షెడ్యూల్స్ మాత్రమే మనల్ని బిజీగా మార్చడమే కాదు జీవన విధానం పై కూడా ప్రభావం చూపుతుంటాయి. టా ఏఐఏ లైఫ్ సంపూర్ణ రక్ష సుప్రీమ్ వైటాలిటీ ప్రొటెక్షన్ రైడర్ ఇప్పుడు వెల్‌నెస్ ప్రయోజనాలతో రక్షణను తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తు సైతం మెరుగ్గా ఉండాలని అందిస్తుంది. అదే సమయంలో వారికి తగిన ప్రోత్సహాకాలునూ అందిస్తుంది. వెల్‌నెస్ ప్రోగ్రామ్‌ను నమోదు చేసుకున్న ఎడల వినియోగదారుల ఆప్‌ఫ్రంట్ డిస్కౌంట్‌గా 5శాతం రాయితీని ప్రీమియంపై పొందగలరు.మెరుగైన కవరేజీని టాటా ఏఐఏ వైటాలిటీ ప్రొటెక్షన్ రైడర్, టాటా ఏఐఏ వైటాలిటీ హెల్త్ రైడర్‌తో పొందవచ్చు.


# వెదురువాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

## ఎలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త


అచ్చుతాపురం మండలం వెదురువాడ సచివాలయం వెదురువాడ గ్రామంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎలమంచిలి నియోజకవర్గం యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డీసీసీబీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ జగనన్న పరిపాలనలో వాళ్ల కుటుంబాలకు అందినసంక్షేమ పథకాల ద్వారా వారికి చేకూరిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైన పథకాల అందని కుటుంబాలకు తక్షణమే వారికి



ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ప్రభుత్వం అధికారులను ఆదేశించడం అయినది. ఓటిఎస్ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడమేనది ఈకార్యక్రమం అనంతరం సచివాలయం సిబ్బందికి వాలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే కన్నబాబు రాజు సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ఫ్రూఫ్ బ్యాగ్స్‌ను వాలంటీర్లకు చిరుకానుకగా తేజ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈకార్యక్రమంలో అచ్చుతాపురం, మునగపాక రాంబిల్లి మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ ఫలాలు

## 50వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు వుడాకోలని-2 సచివాలయం మాధవదార తెన్నేటినగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు 50వ వార్డు కార్పొరేటర్ వావిల ప్రసాద్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్కూల్కి వెళ్లే పిల్లలు దగ్గర నుంచి 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు వరకు కూడా



అందరికి అన్ని రకాలుగా నవరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పధకాలను ప్రవేశపెట్టారని ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే నిజాయితీ నిబద్ధత, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వాన్ని మన అందరం కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మన అందరం జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు అధ్యక్షురాలు పి సునీత, డైరెక్టర్లు నూకరాజు, రాయుడు శ్రీను, ప్రసున్నరెడ్డి, ఐ రవికుమార్, 50వ వార్డు నాయకులు భాగాతి విజయ్, కృష్ణారావు, మాస్టర్ యం లక్ష్మీ పాతపట్నం రామ్మోహన్, నారాయణస్వామి, యుంవి రెడ్డి, సోని, చిరంజీవి త్రినాధ్, నారాయణరావు, రాంబాబు, పూజారి రాము, సీపాన రాము, శివాజీ జగదీష్, సీనియర్ నాయకులు షేఖ్, బాబ్జి, చిన్నా, రాఘవులు, గురువోజి, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆకాంక్ష



అనకాపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

స్ధానిక గవరపాలెంలో కొలువై ఉన్న గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంరతి గుడివాడ అమర్నాధ్ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు మంత్రి అమర్నాధ్ కు ఘన స్వాగతం పలికారు ఈసందర్భంగా మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో ఇక్కడ గౌరి పరమేశ్వరుల ఉత్సవాల నిర్వహించడం ముదావహమని అన్నారు. ఈ ఉత్సవానికి తరలివచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉత్సవాలు సజావుగా జరిగేందుకు కమిటీ సభ్యులు చక్కని ఏర్పాటు చేశారని అభినందించారు. అనకాపల్లి ప్రజలు అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, డా.రామమూర్తి కొణతాల మురళీకృష్ణ, రాష్ట్ర యువజన విభాగం పెతకంశెట్టి జగన్మోహన్‌రావు, ఆళ్ళ నాగేశ్వరరావు, సకల గోవింద్, మూనూరు శ్రీను, కలగా గున్నయ్యనాయుడు, మలసాల కిషోర్, గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అనీల్ నీరుకొండ హాస్పిటల్ గుండె, స్కానింగ్ పద్ధతుల మీద అవగాహన సదస్సు



విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త


అనీల్ నీరుకొండ హాస్పిటల్ సంగివలస నందు శనివారం, ఆదివారం పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్ధులకు, వైద్య కాలేజ్ ఉపాధ్యాయులకు గుండె పనీతీరు, స్కానింగ్ పద్ధతుల మీద రెండు రోజుల పాటు అవగాహన సదస్సును పిజిఐ చండీగర్ నుంచి స్పెషలిస్ట్ బృందం డాక్టర్ల చే 2డిఈసిహచ్ఓ వర్క్‌షాప్ సదస్సును నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ కె శ్రీధర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఉపమెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రత్నకుమారి సుజాత ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఇది ఇనస్తిషియా విభాగాధిపతి డాక్టర్ వింజమూరి ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది. రోజుకు 40 పీజీలు, డాక్టర్లు రెండు రోజులకు సుమారు 80 మంది పిజి డాక్టర్లు ఈ సదస్సులో పాల్గొనడం జరిగింది.

# హెడ్ వార్డర్ సంపతిరావు సత్యనారాయణకు రాష్ట్రపతి మెడల్



ఆరిలోవ, జనవరి 28, ప్రభాతవార్త

విధి నిర్వహాణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకుగాను విశాఖ కేంద్ర కారాగారంలో హెడ్ వార్డర్‌గా విధులు నిర్వహిస్తున్న 1995 బ్యాచ్‌కు చెందిన సంపతిరావు సత్యనారాయణ రాష్ట్రపతి మెడల్‌ను అందుకున్నారు. గణతంత్ర వేడుకలు దినోత్సవం పురష్కరించుకొని మంగళగిరిలో రాష్ట్ర జైలుశాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజెన్స్ యుత మహామ్మద్ హాసన్ రెజా చేతుల మీదుగా రాష్ట్రపతి మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తన 28 సంవత్సరాల విధి నిర్వహాణకు కుటుంబసభ్యులు సహాకారం ఎంతో ఉందని, నా యొక్క ఉద్యోగ నిర్వహిణను గుర్తించి ప్రోత్సహించిన కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్‌తో పాటు తోటి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## మెగా రక్తదాన శిబిరం

పీఎం పాలెం, జనవరి 28 ప్రభాతవార్త

విశాఖ శ్రీహరిపురంలో పివీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన రక్తదాన శిబిరంలో 918 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ తరఫున వచ్చిన సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు మాట్లాడుతూ ఆరోగ్యవంత మైన యువతీ యువకులు ఎవరైనా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదానం చేయ వచ్చునని చెప్పారు. ముఖ్య అతిథిగా మంత్రి అమర్నాథ్ రక్తదాతలకు ధృవీకరణ పత్రాలు, మెమెంటో ఇచ్చారు. పశ్చిమ వైకాపా ఇన్‌చార్జి ఆడారి ఆనంద్ కుమారు, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బద్రీ నాథ్, పీవీఎస్ ట్రస్ట్ చైర్మన్ కార్పొరేటర్ పీవీ సురేష, బెహరా భాస్కరరావు మేయర్ హరివెంకట కుమారి పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ ఉచిత పథకం

ఆనందపురం, జనవరి 28, ప్రభాతవార్త



ప్రధాన మంత్రి ఉజ్వల గ్యాస్ ఉచిత పథకం కింద వేములవలసలో 21మందికి, లొడగల వానిపాలెంలో 30 మంది లబ్ధిదారులకు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ సుబ్బరాజు ద్వారా మంజూరు అయిన ఉచిత గ్యాస్ కనక్షన్‌లు వేముల వలస సచివాలయం వద్ద లబ్ధి దారులకు మాజీ సర్పంచ్, సర్పంచ్‌లు కోరాడ అప్పలస్వామి నాయుడు, లొడగల రాజేశ్వరి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోడగల రమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బోద నారాయణ ప్పుడు, వాలంటీర్‌లు భారతి, తేజ పాల్గొన్నారు.

## గెమ్మెలి పంచాయితీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

జి.మాడుగుల, జనవరి 28 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం గెమ్మెలి పంచాయితీ సంపంగిపుట్టు, సుర్లపలెం, తోకరై గ్రామాలలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ తెలుగదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు సంపంగి పుట్టు, సుర్లపాలెం, తొకరై గ్రామంలలో (ఓటర్ వెర్పికేసం), ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి.మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వంతల కొండల రావు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్, జి.అప్పలనాయుడు, పంచాయితీ అధ్యక్షులు, ఎం.లక్ష్మణరావు, యువ నాయకులు కె.బెన్నలింగం, ఎల్.బాబురావు, వి.రంగారావు, బాలు, టిఎన్‌ఎస్‌ఎఫ్ అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, కొండపల్లి నితిన్ కుమార్, టీడీపి నాయకులు పాల్గొన్నారు.

## పవనగిరి క్షేత్రంలో ఘనంగా రథ సప్తమి వేడుకలు

అడ్డతీగల, జనవరి 28 ప్రభాతవార్త



అడ్డతీగల మండల కేంద్రంలో గల పవనగిరి దేవస్థానంలో రథసప్తమి వేడుకలను పవనగిరి స్వామి తణుకు వెంకట రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవనగిరి క్షేత్రంలో కొండ శిఖరాగ్రాన వున్న శివలింగం వద్ద కొలువుదీరిన శ్రీ సూర్యనారాయణ రాతి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పవనగిరి ఆశ్రమం ఎదురుగా వున్న తులసి కోట వద్ద సూర్య భగవానుడికి పూజలను నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో జిల్లేడు ఆకులలో పాయసాన్ని నివేదించి, సూర్య నమస్కారాలు చేయించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామ పంచాయితీలో గ్రామ సభ

ముంచంగిపుట్టు, జనవరి 28 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టు మండలం, లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ కొర్రా త్రినాధ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గత గ్రామసభలో చేసిన నిర్ణయాలైన త్రాగునీరు విద్య వైద్యం వ్యవసాయం ఉపాధి హామీ పారిశుధ్యం వివిధ అంశాలపై శాఖల వారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా 14 గ్రామాల్లో రూ.1 కోటి 37 లక్షలు మంజూరు అయిందని ఇందులో 4 గ్రామాల్లో పనులు ప్రారంభం అయ్యాయని మిగతా గ్రామాల్లో టెండర్ తీసు కొన్నారని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని గ్రామస్తులు సహకారం అందించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులకు అందించడానికి కృషి చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదనలు విరమించాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ, గ్రామాలకు అనుసంధాన రోడ్లు, అంగన్వాడీ భవనాలు, మంజూరు చేయాలని, తీర్మానాలు గ్రామ సభ ఆమోదించింది, సభలో పంచాయితీ విస్తరణ అధికారి చిన్న, డీడీఓ సోమేశ్వర రావు ఉప సర్పంచ్ అర్లబు సత్యం సెక్రెటరీ ప్రశాంత్, డిఎ దేవేంద్రుడు, ఎన్ఎం జానకి సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు, వాలంటీర్లు ఆశలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడారి ఆనంద్ కుమార్‌ను కలిసిన వైకాపా నేతలు

నక్కపల్లి, జనవరి 28 ప్రభాతవార్త



విశాఖ డెయిరీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అడారి ఆనంద్ కుమార్‌ను పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైకాపా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, డెయిరీ డెరెక్టర్ రెడ్డి రామకృష్ణల ఆధ్వర్యంలో



విశాఖలోని డెయిరీ ఆవరణలో కలిసి సత్కరించారు. కలిసిన వారిలో సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనప రెడ్డి శేషారత్నం, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, వైకాపా నాయకులు, సర్పంచ్‌లు, గొర్ల నర్సింహమూర్తి, బేగం ముస్సీషా, లొడగల చంద్రరావు, పోతంశెట్టి రాజేష్, నల్లల రామకృష్ణ, మేరుగు కొర్లయ్య, కరణం ఈశ్వరరావు, గొర్ల బాబూరావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల రామకృష్ణకు మరో బంగారు పథకం

### అందజేసిన తెలంగాణ గవర్నర్ తమిళసై

మాడుగుల జనవరి 28 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన సామాజిక వేత్త పుట్టా రామకృష్ణకు మరో అరుదైన గౌరవం దక్కింది. 2019 నుంచి 2022 మధ్య కాలంలో తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల్లో అందించిన సేవలకు గుర్తింపుగా సేవారంగంలో రాష్ట్రస్థాయిలో గవర్నర్ తమిళసై ద్వారా అవార్డు అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా కార్యాల యంలో గవర్నర్ అవార్డుని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అందజేశారు. ఈ విషయాన్ని రామకృష్ణ శనివారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. ముఖ్య అతిథి నాంపల్లి శాసనసభ్యులు జాఫర్ హుసేన్ మీర్జా, రెడ్ క్రాస్ చైర్మన్ మామిడి భీంరెడ్డి హాజరయ్యారన్నారు. 2019 నుంచి 2022 వరకు అందించిన సేవలకు అవార్డు అందుకున్నారు. రక్తదానంపై అవగాహన కల్పిస్తూ, యువతను జాగృతం చేస్తూ సమాజంపై అవగాహన కల్పించడంలో ముఖ్యభూమిక పోషిస్తున్నారు. గతంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ గవర్నర్‌లతో రెండు గోల్డ్ మెడల్స్, గోల్డ్ ప్లేటెడ్ సిల్వర్ మెడల్, సేవా అవార్డ్స్ అందుకున్న సంగతి అలాగే అంతర్జాతీయ రక్త దాతల దినోత్సవం రోజు బెస్ట్ మోటివేటర్ అవార్డు కూడా అందుకోగా, తాజాగా ఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. మాడుగుల గ్రామానికి చెందిన పుట్టా రామకృష్ణ గత15ఏళ్లగా హైదరాబాద్‌లో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే సంస్థ సీడప్‌లో పని చేస్తున్నారు. తీరిక సమయాల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ తనదైన శైలిలో అవగాహన ప్రజలకి కల్పిస్తున్నారు. సామాజిక సేవకు మరో పేరు పుట్టా రామకృష్ణ అన్నట్టుగా సేవలు చేస్తున్నారు. సేవలు హైదరాబాద్ లోనే కాకుండా ఏ ప్రాంతం వెళ్తే అక్కడే సమయానుకూలంగా సేవలు అందిస్తున్న తీరు ఎంతో మందిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందని, అవార్డులు బాధ్యతలు పెంచుతున్నాయని, ఇంకా ఎన్నో చెయ్యాలని గుర్తు చేస్తున్నట్టుగా ఉంటుందని చెప్పారు. తన సేవలను గుర్తించిన రెడ్ క్రాస్‌లో పనిచేసే ప్రతి కార్యకర్తకి, తనను ఎల్లప్పుడు ప్రోత్సహించే తమ కుటుంబ సభ్యులకి, ఆఫీస్ సిబ్బందికి, స్నేహితులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీలో సత్తాచాటిన గిరిపుత్రులు

పాడేరు, జనవరి 28 ప్రభాతవార్త



గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో గిరిపుత్రులు సత్తా చాటారు. వేపగుంట యూత్ శిక్షణా కేంద్రంలో ఐటిడిఎ అందిస్తున్న సివిల్స్ శిక్షణను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ఈ నెల 27న వీటి ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈనెల 8న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు సివిల్స్ శిక్షణ పొందుతున్న 45మంది అభ్యర్థులు గ్రూప్-1పరీక్షలు రాశారు. వీరిలో 12 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాలకృష్ణ శనివారం అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మెయిన్స్‌లో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలు సాధించి ఐటిడిఎకు అల్లూరి సీతారామరాజు జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ప్రయత్నమే విజయానికి మొదటి గెలుపని చెప్పారు. ప్రతి అభ్యర్థి గెలుపు సాధించే వరకు సాధన చేయాలనీ ఐటిడిఎ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సివిల్స్‌లో ర్యాంకులు సాధించే సామర్థ్యం, సత్తా గిరిజన విద్యార్థుల్లో ఉందని ఎవరూ నిరాశ నిస్పృహలకు లోనుకాకుండా చదువుకోవాలని చెప్పారు.

## నియోజకవర్గంలో రోడ్డు నిర్మాణాలు ప్రారంభించే వరకూ దీక్ష కొనసాగిస్తా

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



రోడ్లు పట్టించుకోని చేతకాని ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేశారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల, యద్ధవరం నుంచి ఆదిలోన అటవీ రపాంతం వరకు మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని, నాతవరం తాండవ రోడ్డును తక్షణమే అభివృద్ధి చేయాలంటూ శనివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట టెంట్ వేసి సూర్యచంద్ర అమరణ నిరాహారదీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలుగొండ మండలం ఆరిలోవ ప్రాంతంలో మూడు కిలో మీటర్ల రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉందని, తరచూ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గత కొన్నేళ్లుగా మండలంలో ఆదిలోన అటవీ ప్రాంతం రోడ్డు ప్రధాన సమస్యగా ఉందన్నారు. రాత్రి సమయాల్లో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేసే పరిస్థితి ఉందన్నారు. గతంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ ఈ రోడ్డు అభివృద్ధికి కృషి చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఆటవీశాఖ అనుమతులు ఇచ్చినప్పటికీ ఆ శాఖ నుంచి రూ.40 లక్షలు తీసుకురావడంలో చేతకాని ఎమ్మెల్యే ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్యే తన ఆఫీసులో కూర్చోని విమర్శలకు ప్రతివిమర్శలు చేయడం తప్పా అభివృద్ధిపై కనీసం దృష్టి సారించడం లేదని విమర్శించారు. అలాగే నాతవరం నుంచి తాండవ వెళ్లే రోడ్డు దారుణంగా మారిపోయిందని, గతంలో ఎన్నోసార్లు జనసేన ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడం జరిగిందన్నారు. కానీ దీనిపై ఎటువంటి శ్రద్ధ తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. తక్షణమే ఆరిలోవ అటవీ ప్రాంతం రోడ్డు, నాతవరం తాండవ రోడ్డును త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రోడ్లను బాగు చేసే వరకు తన అమరణ నిరాహారదీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ దీక్షలకు జనసేన నియోజకవర్గ నాయకులు భారీ ఎత్తున నర్సీపట్నం తరలివచ్చి సూర్యచంద్రకు మద్దతు తెలిపారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, ప్రోగ్రామ్ కమిటీ మెంటర్లు కొత్తకోట రామశేఖర్ పెనుపోతుల నారు, మారిశెట్టి రాజా, చిరంజీవి శ్రీసు, లంక పాత్రుడు, కిట్లు, సంతోష్ గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, బోయిన చిరంజీవి, వెంకటేష్ దాగూర్, నాతవరం మండల అధ్యక్షులు మల్లాడి క్రీమ్, జై మురళి, మాకవరపాలెం మండల నాయకులు మంగరాజు, సంతోష్, అచ్చినాయుడు, నానాజీ, పోతురాజు, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభారతి ఆధ్వర్యంలో ఘనంగా సూర్య నమస్కారాలు

చోడవరం, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం ఉదయం రథసప్తమి సందర్భంగా సామూహిక సూర్య నమస్కారాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు, ఉషోదయ స్కూల్ ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్ ఆర్‌జె డి తిరుపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొని రథసప్తమి సందర్భంగా సూర్య నమస్కారాలపై అవగాహన కార్యక్రమం, ప్రదర్శన నిర్వహించారు. సూర్య నమస్కారాలు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వీటిని ప్రతిరోజు చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం ప్రసాద్ రాజు, ఉషోదయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ దొర బాబు, డీన్ శ్రీనాథ్ వాసు, విశ్వనాథం, కన్నయ్య శెట్టి, హరికిరణ్, చోడవరం క్రీడా భారతీయ అధ్యక్షుడు గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు.

## తిరుమలలో ఆకట్టుకున్న మాడుగుల కోలాటం

మాడుగుల, జనవరి 28 ప్రభాతవార్త



రథసప్తమి సందర్భంగా మాడుగుల మహిళా కోలాటం బృందం శనివారం తిరుమల శ్రీవారి సన్నిధిలో ప్రదర్శించిన కోలాట నృత్యం భక్తులను ఆకట్టుకుంది. రథసప్తమి పురస్కరించుకొని శనివారం ఉదయం తిరుమల మాఢ వీధుల్లో సప్త వాహనాల ప్రదర్శనలో వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు వివిధ రకాల కోలాటాలను ప్రదర్శించారు. దీంతో శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులు ముద్దుల బృందాన్ని అభినందించారు. అలాగే టిటిడి అధికారులు కూడా మాడుగుల కోలాటం బృందాన్ని అభినందించారు. వీరికి ప్రత్యేకంగా శ్రీవారి దర్శనం ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు శ్రీకాంత్ ఆరు లక్షల విరాళం

మాడుగుల, జనవరి 28 ప్రభాతవార్త



చోడవరం స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి వారి దేవాలయంలో ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్వహించనున్న ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ట నిమిత్తం ప్రధాన విరాళదాత చోడవరం జడ్పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్ దంపతులు శనివారం రూ.6లక్షలు విరాళంగా చిక్కు రూపంలో అందించారు. ఈ చెక్కును చైర్మన్ గునూరు సత్యానారాయణ కార్యనిర్వహణాధికారి ఎస్‌వివి సత్యనారాయణ మూర్తి ధర్మకర్తలు మండా శ్రీరామమూర్తి ప్రోత్సాహకులు వద్దాది నరసింహమూర్తి పంతులు అర్చకులు కొడమంచిలి చలపతిరావు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి దంపతులను అధికారులు ధర్మకర్తల మండలి అభినందించారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలపై అవగాహన

చోడవరం జనవరి 28 ప్రభాతవార్త



రథసప్తమి పురస్కరించుకుని శనివారం వాసవి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టిటిడబ్ల్యూఎస్ శిక్షకుడు, యోగ గురువు యూత్ క్లబ్ డైరెక్టర్ అయిన అరెపు శ్రీను సూర్య నమస్కారాలు విశిష్టత ప్రయోజనాలు ఆరోగ్య ప్రయోజనాలు, శారీరక ప్రయోజనాలు, ఏకాగ్రత తదితర విషయాలపై అవగాహన కల్పించి సూర్య నమస్కారాలు చేయించారు వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు కొల్లూరి మణికుమార్, సభ్యులు బత్తుల శ్రీనివాస్, పెన్నం రాజుతో పాటు వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పాడి రైతులు గడప వద్దకే ఇక పశు వైద్యం

### మాడుగులకు పశు సంచార వాహనం మంజూరు

మాడుగుల జనవరి 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మానవ వైద్యానికి కాకుండా పశు వైద్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. 104, 108 వాహనాలు మాదిరిగానే పశువులకు కూడా అనారోగ్య సమస్యలు ఎదురైతే గడప వద్దకు వెళ్లి పశు వైద్యం, అవసరమైతే చిన్నచిన్న శస్త్ర చికిత్సలు కూడా గడప వద్ద చేసేందుకు వీలుగా పశు వైద్య సంచార వాహనాలను ఏర్పాటు చేసింది. ప్రతి నియోజకవర్గానికి రెండు వాహనాలను మంజూరు చేసింది. రెండు మండలాలకు ఒక వాహనం చొప్పున మంజూరు చేసి అవసరమైన పశువులకు గొర్రెలు మేకలకు కూడా వాటి గడపవద్దె వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టారు. దానిలో భాగంగానే మాడుగుల నియోజవర్గం సంబంధించి మాడుగుల చీడికాడ మండలాలకు కలిపి ఒక వాహనాన్ని కేటాయించారు. శనివారం ఆ ఆవాహనం మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాలకు చేరింది. ఈ సందర్భంగా మాడుగుల ప్రాంతీయ పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ వి చిట్టి నాయుడు ఆవాహనంలో పరికరాలను సౌకర్యాలను పరిశీలించారు. పశు వైద్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను ఆయన ప్రశంసించారు. ఈ వాహనంలో ఒక పశు వైద్యాధికారి, ఒక పశు వైద్య సహాయకుడు ఉంటారన్నారు. హైడ్రాలిక్ లిఫ్ట్ సిస్టం ద్వారా పశువును వాహనంలోకి తీసుకెళ్లి చికిత్సలు జరుపుతారు. అవసరమైతే చిన్న చిన్న శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తారు. ఇందుకు అవసరమైన మైక్రోస్కోప్‌తో కూడిన చిన్న ప్రయోగశాల కూడా ఈ సంచార వాహనంలో అమర్చారు. అలాగే ఈ వాహనంలో 20 రకాల పేడ నమూనా పరీక్షలు, 15 రకాల రక్త నమూనా పరీక్షలు కూడా నిర్వహిస్తారు. అవసరమైన వ్యాక్సిన్లు మందులు పశువులకు అందజేస్తారు. కాబట్టి ఎంతో సులభతరంగా ఉన్న ఈ పశు వైద్య సంచార వాహనాన్ని అవసరమైన పాడి రైతులు గొర్రెలు మేకలు పెంపకం దారులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అయితే అవసరమైన వారు 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఊరు పేరు, రైతు పేరు, పశు వ్యాధి వివరాలు వంటివి తెలియజేస్తే రైతు భరోసా కేంద్రం ద్వారా సమాచారం చేరి సంబంధిత స్థలానికి సంచార వాహనం చేరి అవసరమైన సేవలందిస్తుందని చెప్పారు.

## ఘనంగా దొండా చంద్రమ్మ దొర తీర్థం

మాడుగుల జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని వీరవిల్లి అగ్రహారంలో శనివారం రథసప్తమి సందర్భంగా మాడుగుల తొలి సమితి అధ్యక్షులు దొండా చంద్రమ్మ దొర తీర్థం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు విచ్చేసి చంద్రమ్మ దొర విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ తొలిసమితి అధ్యక్షులుగా చంద్రమ్మ దొర చేసిన సేవలు ఎనలేనివన్నారు. గ్రామానికే పేరు ప్రఖ్యతలు తీసుకొచ్చారన్నారు. ప్రతి యేటా రథ సప్తమి రోజున చంద్రమ్మ దొర విగ్రహం వద్ద ఆయన కుటుంబీకులు తీర్థం జరిపించడం ఎంతో ఆనందదాయ కమని కొనియాడారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొండా చంద్రమ్మ దొర కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, జనవరి 28 ప్రభాతవార్త



సీఎం జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, చోడవరం శాసనసభ్యులు శ్రీకరణం ధర్మశ్రీ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం చోడవరం పట్టణంలో చోడవరం -3 సచివాలయం పరిధిలో గల గునిశెట్టి వారి వీధి, పిల్లవారి తోటలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ, పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా, అవినీతి లేనివిధంగా పథకాలును అందిస్తున్నారని, ఈ పథకాలు నుమరింత సమర్ధవంతంగా, పటిష్టంగా అమలు చేసేందుకు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు, సూచనలకోసం జగనన్న పిలుపుతో మీ దగ్గరికి వచ్చానని ధర్మ శ్రీ ప్రజలకు వివరించారు. అర్హత ఉండి సాంకేతిక, ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింప చేయాలని సంబంధిత శాఖాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి నెహ్రూ, ఈశ్వరరావు, రమేష్ తోపాటు అధికారులు, సచివాలయం, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

### ఆకట్టుకున్న మాతృభావన దృశ్యరూపకం

చోడవరం జనవరి 28 ప్రభాతవార్త



మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని తెలుగు భాష గౌరవాన్ని ప్రాశస్త్యాన్ని పెంచాలని అనకాపల్లి జిల్లా తెలుగు భాష పరిరక్షణ సమితి కన్వీనర్ రామ్మోహన్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం చోడవరం మండలం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష పరిరక్షణపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో పరభాష మోజులో పడి తీయనైన తెలుగు భాషను మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేపథ్యంలో ప్రతి ఒక్కరు కూడా మాతృభాష పరిరక్షణకు కృషి చేస్తూ భావ వ్యక్తీకరణ తెలుగులోనే జరపాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి తెలుగు మీడియం విద్యార్థులు ప్రదర్శించిన మాతృభావన దృశ్యరూపకం ఆకట్టుకుంది. అలాగే గాయత్రి దేవి గానం కూడా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు భాషను పరి రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివి శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు రామయ్య రెడ్డి, రేవతి పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ఆవిష్కరణ

చోడవరం జనవరి 28 ప్రభాతవార్త



రథసప్తమి సందర్భంగా శనివారం ఉదయం ప్రభుత్వ విప్ వైఎస్ఆర్సిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని కన్నంపాలెం గ్రామంలో ఆవిష్కరించారు. ముందుగా హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు అందరూ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బైన కుమారి ఈశ్వరరావు, మండల వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ బాబు, ముఖ్య కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 1న ధ్వజస్తంభం పున: ప్రతిష్ట

చోడవరం, జనవరి 28 ప్రభాతవార్త



చోడవరం గౌరేశ్వర స్వామి వారి దేవాలయంలో ఫిబ్రవరి ఒక టవ తేదీన ధ్వజస్తంభం పున ప్రతిష్ట కార్యక్రమానికి మారిశెట్టి విజయ శ్రీకాంత్ జడ్పిటిసి దంపతులు ఆరు లక్షల రూపాయలు విరాళాన్ని చైర్మన్ గూనూరు సత్యనారాయణకు అందజేశారు. ఎండోమెంట్ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, మండా శ్రీరామమూర్తి, ప్రోత్సాహకులు వద్దాది నరసింహమూర్తి పంతులు, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల నిరసన దీక్షకు సిపిఎం పార్టీ మద్దతు

అరకులోయ, జనవరి 28 ప్రభాతవార్త



ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో విద్యార్థుల మరణాలను అరికట్టలని, హాస్టల్స్, కళాశాలలో హెల్త్ అసిస్టెంట్‌లను రెన్యువల్ చేయాలని, గిరిజన ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఐటిడిఏ ఫీజులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెనుచార్జీ పెంచాలని, నాణ్యమైన విద్యను అందించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్స్ పోస్టు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజాసంఘాలు పాడేరు ఐటీడీఏ వద్ద చేపట్టిన నిరసన దీక్షలకు అరకులోయ మండల సిపిఎం పార్టీ మద్దతు తెలిపింది. ఈ మేరకు అరకులోయ మండల సిపీఎం పార్టీ మండల నాయకుడు కె రామారావు శనివారం పాడేరులో ప్రజా సంఘాలు చేపట్టిన నిరసన దీక్షా శిబిరంలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, విద్య, గ్రామాల అభివృద్ధి వంటి సమస్యలు పరిష్కారం చేయాలని దీక్ష చేస్తున్న వారికి వ్యతిరేకంగా కొంతమంది కుట్రలో భాగంగా పోరాట నాయకులకు శిబిరం తొలగించాలని నోటీసులు ఇవ్వడం తగదని, దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆదివాసులు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏ విద్యా, వైద్యం, సామాజిక, మౌళిక, సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రశ్నించే గొంతును నొక్కే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. పేరుకే ఐటిడిఎ అని, కొన్ని దశాబ్దాలు గడుస్తున్నా, ఏజెన్సీ 11 మండలంలో ఈరోజు వరకు రవాణా సదుపాయం లేని గ్రామాలు అనేకం ఉన్నాయన్నారు. ఆశ్రమ పాఠశాల హాస్టల్స్‌లో బంగారు భవిష్యత్తు కోసం అనేక ఆశలతో చదువు కోసం తల్లిదండ్రులు తాపత్రయం పడుతూ ఉంటే సరైన వైద్యం లేక రక్తహీనతతో మరి ఇతర కారణాలతో అనేకమంది చనిపోతున్నారని వాపోయారు. అభివృద్ధి జపం చేస్తున్న ప్రస్తుత వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల, పేదలకు అందుతున్న వైద్యం పట్ల సమగ్రంగా, నిశితంగా పరిశీలించి వారికి అందుతున్న సౌకర్యాలపై దృష్టి సారించడం లేదన్నారు. గిరిజనులకు ఉన్న చట్టం జివో నెంబర్ 3, అటవీ హక్కుల చట్టం, గ్రామసభ వంటి అనేక చట్టాలు నిర్వీర్యం అవుతున్న స్పందించకపోవడం చాలా అన్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా సమగ్ర అభివృద్ధిపై ఖర్చుపెట్టిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రతి పైసా అభివృద్ధి కోసం యువతకు ఉపాధి కోసం ఖర్చు పెట్టాలని ఈ సందర్భంగా అయన డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ బాసర జూనియర్ కళాశాల వార్షికోత్సవం

భీమునిపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



తగరపువలస శ్రీ బాసర జూనియర్ కళాశాల వార్షికోత్సవం శనివారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ శ్రీ బాసర ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ పూడి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడాలన్నారు. తమ చదువుకున్న కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఆటపాటలతో పాటు చదువులో కూడా ముందు ఉండాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల బెస్ట్ స్టూడెంట్స్‌కు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్ వి.వి.డి. రమేష్, డిఫెన్స్ కోచింగ్ హెడ్, మాజీ నేవీ ఆఫీసర్ కె.మహేశ్వర రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేవలం రాజకీయ పోరాటాల ద్వారా మాత్రమే బిసి సాధికారత సాధ్యం -ఎంపి జివిఎల్ నరసింహారావు

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్‌రావు, ఉత్తరాంధ్ర పొలిటికల్ జెఏసి కన్వీనర్‌గొర్లె శ్రీనివాసనాయుడు, ఇతర బిసి సంఘ ప్రతినిధులతో బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు శనివారం నగరంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఒబిసి కుల జనగణన వెంటనే చేయాలని అన్ని రంగాల్లో జనాభా ధామాషానిష్పత్తిప్రకారం మా వాటా మాకు దక్కేలా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జివిఎల్ మాట్లాడుతూ బిసిలకు రాష్ట్రంలో సరైన రాజకీయ ప్రాధాన్యత లేదని, దామాషాపు తగినవిధంగా వైసిపి,టిడిపిలుసీట్లను కేటాయించడం లేదని,ఈ విషయంలో వైసిపి టిడిపిలురెండు బిసిలనుమోసంచేస్తున్నాయని ,బిసిలుకేవలం ఎన్నికలకుఉపయోగపడే అంశంగా మాత్రమేచూస్తున్నాయని అన్నారు.బిసి సామాజికవర్గానికి చెందిన మోడీ ని దేశ రధసారధినిచేసిన ఘనత కేవలంబిజెపికి మాత్రమేసాధ్యమయ్యిందన్నారు. రాష్ట్రంలోఅధికారం కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైందని, దీని వలన బిసిలు అధికారానికి దూరమయ్యారని, కేవలం బిజెపి ద్వారా మాత్రమే బిసిలకుసరైన రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని, ఎంపి జివిఎల్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు ఉత్తరాంధ్ర పొలిటికల్‌జెఏసి కన్వీనర్‌గొర్లె శ్రీనివాస నాయుడు, కార్యదర్శిగా మద్దిశెట్టిరవిరావు, కార్యవర్గసభ్యులు ద్వారకశ్రీను, గోపి, సతీష్, తదితరులు బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావుని కలిసి వినతిపత్రం అందచేసారు.

## అత్యంత వైభవంగా రథసప్తమి మహోత్సవం

జగదాంబ జనవరి 28, ప్రభాతవార్త



అల్లిపురం వెంకటేశ్వరమెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉపాలయంలో వేంచేసియున్న ఉషా ఛాయాదేవి సమేత శ్రీసూర్యనారాయణస్వామి వారికి రథ సప్తమి సందర్భంగా ఆలయ అర్చకులురంగనాధ ఆచార్యులుకేశవాచార్యులు శ్రీవైఖానస ఆగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రములతో ప్రత్యేక పూజలు అమ్మవార్లకు కుంకుమార్చనలు అత్యంతవైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రీతికరమైనక్షీరాన్నాన్ని నివేదించి విచ్చేసిన భక్తులందరికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఎల్లపు హరికృష్ణ ఎల్లపు హేమంతకుమార్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసూర్యనారాయణస్వామి వారి దర్శించుకున్నారు.విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## బాలాజీ మందిర్ ఉత్సవాలకు విశాఖ నుంచి కోలాటం బృందం

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త



చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి బాలాజీ ఆలయ వార్షిక ఉత్సవాలను బాలాజీ ఆలయ కమిటీ, ఆంధ్ర సమాజం సంయుక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈనెల 31 నుంచి నిర్వహించనున్న 22వ వార్షిక ఉత్సవాలు ఫిబ్రవరి 4 వరకు అత్యంత ఉత్సాహంగా జరగనున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా విశాఖ నుంచి శ్రీవైభవ వెంకటేశ్వరకోలాటం మహిళా బృందం ఈనెల 30న బయల్దేరి జగద్‌పూర్ వెళుతుంది. వీరు తమ భక్తిభజనలతో అందరిని అలరించనున్నారు.తొలిరోజు ప్రత్యేక పూజలతోపాటు శ్రీబాలాజీ ఆలయం నుండి శోభాయాత్ర జరుగుతుందని, రెండోరజు స్వామి వారికి మహాభిషేకం అష్టోత్తర పూజ, శ్రీశ్రీనివాస కళ్యాణం, మూడోరోజు శ్రీసత్యనారాయణస్వామి వారి వ్రతం,నాల్గోరోజు మహిళలచే కుంకుమపూజ, ఐదోరోజు వసంతోత్సవం, చక్రస్నానం మహాహారతి తర్వాత భారీఎత్తున అన్నసమారాధన జరుగుతుందని బాలాజీ ఆలయ కమిటి అద్యక్షుడు భానోజీరావు,ఆంధ్ర సమాజ అధ్యక్షుడు జయంత్‌రావు చెప్పారు.

## సూర్యదేవునికి మంత్రి అమర్‌నాథ్ పూజలు

అనకాపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



రథసప్తమిని పురస్కరించుకుని అనకాపల్లి సమీపంలోని రాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీసూర్యనారాయణస్వామి వారినిరాష్ట్రపరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కొణతాల బాబూరావు మంత్రి అమర్నాధ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సూర్యనారాయణమూర్తికి అమర్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అమర్నాథ్‌కు తీర్ధప్రసాదాలు, స్వామివారి ప్రతిమను అందచేసారు. మంత్రి అమర్నాథ్‌తో పాటు అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, అనకాపల్లి ఎంపిపి గొర్లె సూరిబాబు, కశింకోట ఎంపిపి కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు, డాక్టర్ రామ్మూర్తి, యువజన విభాగం అద్యక్షుడు జాజుల రమేష్, జిల్లాఅధికార ప్రతినిధి మళ్ళబుల్లిబాబు, కశంకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, ఆళ్ళ నాగేశ్వరరావు, విలీన గ్రామాల నాయకులు గొల్లవిల్లి నరసింగరావు, గొల్లవిల్లి చిరంజీవి తదితరులు ఉన్నారు.

## అలరించిన పిబి శ్రీనివాస్ చిత్ర గీతాలు

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త



ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు పిబి శ్రీనివాస్ స్మారకార్థంగా ఎంటిఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వంలో శనివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో పిబి శ్రీనివాస్ సినీ సంగీత విభావరి జరిగింది. సంస్థ అధ్యక్షులు ఎం.త్రినాధరావు నిర్వహణలో జరిగిన మహమ్మద్‌ఖాన్, లాయర్ శ్రీదేవి, ఎంవిఆర్ నాగేశ్వరరావు,లక్ష్మి సాత్విక,కందర్పరాధ, ఎస్ఎస్ఎన్ రాజు, లక్ష్మణ్, లయ,శశికళ, నాగలక్ష్మిలు పిబిశ్రీనివాస్ గీతాలు ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఉప్పలపాటిజానకీదేవి,ప్రకాష్‌దంపతుల్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళారంగ ప్రతినిధులు గంటిమురళీ, కొణతాలరాజు, చెన్నా తిరుమలరావు,మెలోడి సత్యనారాయణ,జెంఆర్ నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భోజనాలు పంపిణీ

జగదాంబ, జనవరి 28, ప్రభాతవార్త



బ్రిక్‌వాల్ డెవలోపర్స్ కంపెనీ యాజమాన్యం ఆద్వర్యంలో శనివారం ఆకలితో భాధపడుతున్న సుమారు వందమంది పేదలకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిఇఒ ఎనుగంటి ధనరాజ్, మేనేజింగ్ డైరెక్టర్ గసాడా జెన్నిఫర్‌లు మాట్లాడుతూ సంస్థ నుంచి ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతీ వారం జరుపుతున్నామన్నారు. మా సంస్థ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని మంచి సేవాకార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా మధ్యతరగతి కుటుంబాలకు ఇల్లు కొనుక్కొనే ఆశ ఉన్నవారికి ఇండిపెండెంట్ ఇల్లు కేవలం ముప్పై ఐదులక్షలకే ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులు ఆర్.వి.వి.రాజు, ఎస్.గిరీష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## థైరాయిడ్ కంటి వ్యాధి స్త్రీలలో ఎక్కువగా వస్తుంది

### ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యనిపుణులు డాక్టర్ అఖిలా మల్లు

ఆరిలోవ, జనవరి 28, ప్రభాతవార్త



థైరాయిడ్ కంటి వ్యాధి ఎక్కువగా 30-50 వయోవర్గంలో స్త్రీలలో కనబడుతుందని, అదేవిధంగా 50 ఏళ్ళ తరువాత తీవ్రతరంగా ఉంటుందని ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యనిపుణులు డాక్టర్ అఖిలా మల్లు ఓ ప్రకటనలో తెలిపారు. థైరాయిడ్ రుగ్మత ఒక ఆటో ఇమ్యూన్ సమస్య, ఇందులో మన శరీరమే మన రక్షణానిర్మాణంపై ప్రభావితం చేస్తుంది. ఇది మన శరీరం అత్యధికంగా థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేసే హైపర్ థైరాయిడిజం లేదా సరిపడినంత హార్మోన్లను విడుదల చేయని హైపో థైరాయిడిజం సంభవించవచ్చునన్నారు. దీర్ఘకాలంగా ధూమపానం చేస్తున్న వారికి, కుటుంబంలో థైరాయిడ్ కంటి వ్యాధి ఉన్నవారికి అధిక స్థాయిలో ఒత్తిడిఉన్న రోగులకు థైరాయిడ్ కంటి వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. నేత్ర నిపుణులచే కంటి వైద్య మూల్యాంకనం చేయడం ద్వారా థైరాయిడ్ కంటి వ్యాధి నిర్ధారించవచ్చునన్నారు. ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో థైరాయిడ్ కంటి రుగ్మతలకు చికిత్స చేయడానికి సమగ్ర రోగనిర్ధారణ, వైద్య, శస్త్ర చికిత్సా సేవలను అందజేస్తున్నాట్లు డా॥ అఖిలా మల్లు తెలిపారు.

## పట్టాబి ఒక పనికిమాలిన వ్యక్తి

7వపేజీ తరువాయి

వారి చేసే సేవా కార్యక్రమాలకు అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి పదవులు ఎందుకు పూర్వ టీడీపీ ప్రభుత్వం ఎందుకు కార్పొరేషన్‌లు పెట్టలేకపోయిందని అన్నారు. బావనపాడు పోర్టు, మచిలిపట్నం పోర్టు, రామయపట్నం పోర్టు, ఎందుకు వారి హయాంలో నిర్మించలేక పోయారని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చాలని చైర్మన్లు, డెరెక్టర్లు పెట్టడం జరిగింది. ఇవన్నీ టిడిపి హాయాంలో ఎందుకు చేయలేకపోయారు. ఎదుటివారి మీద బురద జల్లాలి అనేదే పట్టాబి ప్రధాన ఉద్దేశ్యం. ఇన్ని సంవత్సరాలు పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు మన ప్రభుత్వ నిర్మించి అక్కడి ప్రజల చిరకాలం కోరిక మన రాష్ట్ర ముఖ్యమంత్రి తీరుస్తున్నారని అన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

7వపేజీ తరువాయి

నిర్ణయించినట్లు తెలిపారు.

**జగన్ పరిపాలన దేశానికే ఆదర్శం**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిస్తోందని పలు రంగాల్లో దేశంఅనే నెంబర్ 1గా నిలిచిందని విజయసాయిరెడ్డి అన్నారు. నిజాయితీలో ఏపీ పోలీస్ దేశంలోనే టాప్‌లో నిలిచారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పెట్టుబడుల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలులో రాష్ట్రం దేశంలోనే ప్రధమ స్థానంలో ఉందని పలు నివేదికలు వెల్లడించినట్టు పేర్కొన్నారు.

**వన్యప్రాణులు సంరక్షణ చట్టాలు, పాఠ్యాంశాల్లో చేర్చాలి:**

వన్యప్రాణులకు వేధింపులు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. వాటి జోలికి పోవడం, రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం ద్వారా అవి ఆందోళనకు గురై తిరిగి మనుషులపై దాడులకు దిగితున్న సందర్భాలు పెరుగుతున్నాయని అన్నారు. వన్యప్రాణుల చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతోనే వీటిని అరికట్టవచ్చని అభిప్రాయపడ్డారు. స్కూలు పాఠ్యపుస్తకాల్లో వన్యప్రాణుల చట్టాలు పాఠ్యాంశాలుగా చేర్చాలని కోరారు.

## సూక్ష్మ కళాకారుడు ఇంటికి జిల్లా కలెక్టర్

7వపేజీ తరువాయి



వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ తోటసత్తిబాబు, బాబాయి గెట్టం వెంకటరమణ, గెట్టం నానాజీలతో పలువురు హారతి పట్టి స్వాగతం పలికారు. అంతే వెంకీ ఆర్ట్స్ ఆఫ్ గ్యాలరీలోకి అడుగుపెట్టారు. ఒక్కసారిగా కలెక్టర్ రవిపటాన్ శెట్టి ఆశ్చర్యానికి లోనయ్యారు. అబ్బో ఏంటి ఈ కళాకారులు, ఎప్పుడు తయారు చేశావంటు వెంకటేష్ భుజంతట్టి శభాష్ వెంకటేష్ అంటూ కలెక్టర్ అభినందించారు. ఆ సమయంలో వెంకటేష్ కలెక్టర్‌కు పెన్సిల్ ముల్లు తోను బియ్యం గింజలతో ఇలా తయారు చేసి దేవుని రూపాలు, తాజ్‌మహల్ ఈఫుల్ టవర్, వినాయకుని రూపాలు, దేశానికి సంబంధించి ముఖ్యమైన రూపాలను చూపించారు. ఒకానొక పరిస్థితిలో బూత అద్దం సహాయంతో కలెక్టర్ క్షుణ్ణంగా వీక్షించారు. 13సం.లుగా ఈమైక్రోసాఫ్ట్ పై మక్కువని, అందువలన ఒక ప్రక్క చదువు మరో ప్రక్క ఈ సూక్ష్మ కళారూపాలు తయారు చేయడం, నాకంటూ ఒక లక్ష్యం ఉండాలనేదే కోరికని, ఆ కోరికతో ఇంత వరకు సుమారు 500 వరకు తయారు చేసి వెంకి ఆర్ట్స్ గ్యాలరీలో ఉంచానని చెప్పడంతో ప్రతీదీ కలెక్టర్ పరిశీలించి వాటికోసం అడిగి తెలుసుకున్నారు. గీతంలో చదువుకున్న సమయంలో వచ్చిన మెడల్స్ రాష్ట్రపతి నుంచి వచ్చిన ప్రశంసలు, వరల్డ్ రికార్డు, గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు ఇలా వచ్చిన, పరిశీలించిన రాష్ట్రపతి, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రి, సినీ ప్రముఖులు వివరాలన్ని వెంకటేష్ కలెక్టర్‌కు వివరించారు. ఓపికతో గ్యాలరీ చూసి, కొంత సేపు కుటుంబసభ్యులతో గడిపిన కలెక్టర్ మంచి కొడుకును కన్నావమ్మ అంటూ సూరిబాబు, సత్యవతులను అనడంతో సంతోష బరితులయ్యారు. ఉద్యోగం మీద ఆశలేదని ఆర్కిటెక్‌లో కళారూపాలను ప్రదర్శించి మందుకు సాగడమేనని, ఇప్పటికి 100 అవార్డులు వచ్చాయని, రాష్ట్రపతి అవార్డుకు 2019-20లోని, 2023లోని కూడా నామినేటెడ్ అయ్యానని వెంకి చెప్పారు. స్వతహాగా ఎదగాలనేదే నా కోరిక, ఆశయమని కలెక్టర్‌కు చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఆ సమయంలో వెంకీ ఆర్ట్స్ అండ్ 50వ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా వెంకీ గ్యాలరీతో ప్రారంభించారు. ఈ గ్యాలరీని జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టితోపాటు మండల పరిషత్ అధికారి దెందుకూరి సీతారామరాజు, డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఇన్‌చార్జి తహశీల్దార్ నీరజ, ఇవో ఆర్టీ వెంకట నారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ చంద్రరావు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, సుధాకర్, బీజేపీ నాయకులు గెట్టం నానాజీ, వెలగా బాబ్జీ, యర్ర బాబ్జీలతో పాటు పలువురు వీక్షించారు. కలెక్టర్‌తో పాటు చూసి వీరు ఆశ్చర్యపోయారు. ఎవరైనా ఎప్పుడైనా చూడవచ్చునని వెంకీ చెప్పారు.

**ఆశ్చర్యంగా ఉంది...**

జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి వెంకీ ఆర్ట్స్ గ్యాలరీ చూడటానికి రావడం ఆశ్చర్యంగా ఉందని, ఒక సామాన్యుడును ప్రోత్సహించేందుకు వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని సూక్ష్మకళాకారుడు గెట్టం వెంకటేష్ స్థానిక విలేకరులతో అన్నారు. అదే సమయంలో కుటుంబసభ్యులకు మరింత ఆనందాన్నిచ్చిందని ఇది మరువరానిదన్నారు.

**చిన్నారిని ఎత్తుకొని దీవించిన కలెక్టర్**

సూక్ష్మకళాకారుడు గెట్టం వెంకటేష్ అక్క కొడుకును ఎత్తుకొని మీ మామయ్యలా ఎదగాలని జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి దీవించారు.

## మీకు అండగా ఉంటాం ధైర్యంగా ఉండండి - కృష్ణ స్వరూప్

నక్కపల్లి, జనవరి 28,ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండుపురం గ్రామంలో ఉన్న దళితులను కలసిన దళిత బహుజన పార్టీ వ్యవస్తాపక రాష్ట్ర అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూడి కృష్ణ స్వరూప్ శనివారం కలిశారు. ఈ మేరకు ఇటీవల దళితుల పట్ల జరిగిన దాడుల విషయమై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన మీకు అండగా ఉంటానని అవసరమైతే న్యాయం జరిగేంత వరకు మీ తరుపున డిజిపిని, జాతీయ ఎస్సీ కమీషన్‌ను కలుస్తూ హైకోర్టులో స్టే వేస్తానని చెప్పారు. నెలరోజులు అవుతున్న ఇంత వరకు ఈకేసు విషయంలో జిల్లా కలెక్టర్ మొదలుకొని జిల్లా ఎస్పీ, స్థానిక పోలీసులు సమాధానం చెప్పాలని అన్నారు. స్వరూప్ దృష్టికి దళితమహిళలు పులి మర్రాటమ్మ, పల్లె నూకరత్నం జరిగిన పూర్తి వివరాలను తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు ఫిర్యాదు చేసినా దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోలేదని నింధితులను అరెస్టు చేసే వరకు ఉద్యమం చేస్తామని, దళితుల పక్షాన దళిత బహుజన పార్టీ అండగా ఉంటానన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు ఏనుగుపల్లి భాస్కర్, ఎం. మారుతి సింహాచలం, బోడపాటి సురేష్ , దువ్వాడ దావీదులు ఉన్నారు.

## ఆడపిల్లే సృష్టికి మూలం

### -గర్భస్థ పిండ పరీక్షలు చేయకుండా కఠినచర్యలు చేపట్టాలి -ఆర్డీఓ ఎజి చిన్నికృష్ణ

అనకాపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



ఆడపిల్లలవల్లే సమజం వృద్ధి చెందుతున్నదని, వారిని కడుపులోనే అంతం చేయడం హీనమైన చర్యగా అవగాహన కల్పించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎజి చిన్నకృష్ణ పిలుపునిచ్చారు.శనివారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన పిసి, అండ్‌పిఎన్‌డిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్షలు చేసిన వారికి మొదటి తప్పుకు 3 సంవత్సరలు జైలుశిక్ష రూ.10 వేలు జరిమానామరల తప్పుచేస్తే 5 సంవత్సరాలు జైలురూ.50 వేల నుండి లక్ష వరకు జరిమానాతో పాటువైద్య ధృవీకరణ పత్రం రద్దు చేయబడుతుందన్నారు. స్కానింగ్ సెంటర్‌లపై నిఘా పెట్టాఆలని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అడిషనల్ డిఎం అండ్హెచ్ఓ డాక్టర్‌శారదాబాయి మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్ష చేసిన వారు, చేయించుకున్నవారు ప్రోత్సహించిన వారుకూడా శిక్షార్హులనిచెప్పారు. లింగనిర్ధారన పరీక్షల ద్వారా ఆడపిల్లని తెలిసి గర్భస్రావం చేయించినవారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులనిచెప్పారు. లింగనిర్ధారణ పరీక్షల ద్వారా ఆడపిల్లని తెలిసి గర్భస్రావంచేయించిన సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నవంబరుకు లేదా ఆన్లైన్ గ్రీవియన్స్ ద్వారా తెలియచేయాలన్నారు. ఎఎన్ఎం.ఆశా గృహ సందర్శనాల ద్వారా ఆడపిల్ల సంరక్షణ ప్రాముఖ్యతనుప్రచారం చేయాలని, గర్భవతికి అత్తమామలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలోఎపిపి వి.రాజరాజేశ్వరి, వైద్య విధాన పరిషత్‌డాక్టర్ విజయశంకర్, డిఎంఇఒ ఝాన్సీరాణి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నపూర్ణ, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి ఆరోగ్యం కోసం కలెక్టర్‌కు వినతి

నక్కపల్లి, జనవరి 28,ప్రభాతవార్త



మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన వెలగా సూర్యచక్రం తన కుమారుడు మోక్షిత్ కుమార్ ఆరోగ్య విషయమై గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టికి విన్నవించుకున్నారు. చర్మానికి సంబంధించిన అనారోగ్యం సంభవించడం వల్ల నెలకు సుమారు 6వేల రూపాయల వరకు మందులకు ఖర్చవుతుందని, నిరుపేదలమని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ తనకు సంబంధించిన కేసిట్ ఫైల్‌తో గెట్టం వెంకటేష్ ద్వారా కలవమని సూచించారు. పూర్తి స్థాయిలో పరిశీలించి, ప్రభుత్వపరంగా సహకారం అందించాలా లేదా అనేది పరిశీలిస్తామని గ్రామపెద్దలు వెలగా ఈశ్వరరావు, వెలగా శ్రీను, తోట బాబ్జీ, సుధాకర్ గెట్టం సూరిబాబు, నానాజీలకు నానాజీ చెప్పారు.

## ఆక్రమణలు తొలగిస్తాం - డిపిఓ



నక్కపల్లి, జనవరి 28,ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు పెద్దవీధిలో గత ఏడు సంవత్సరాలుగా ఉన్న మురికికాలువ సమస్య విషయమై శనివారం సాయంత్రం జిల్లా పంచాయితీ అధికారి శిరీషారాణి పరిశీలించారు. గ్రామానికి వచ్చిన కలెక్టర్‌దృష్టికి ఈ మురికి కాలువ విషయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు, అనారోగ్యాలకు గురవుతున్న సమస్యలను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ చంద్రరావు, ఎంపిటిసి తోట సత్తిబాబు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, గ్రామస్థులు తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన తక్షణమే పరిసి ధ్రుతులను పరిశీలించి, నివేధిక ఇవ్వాలని డిపిఓను ఆదేశించారు. ఈమేరకు ఆమె పెద్దవీధికి చేరుకొని ఈ మురికి కాలువ సమస్యపై గ్రామసు ధ్రులను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయి వివరాలను కార్యదర్శి పి.వి.పి.రాజశేఖర్ డిపిఓకు తెలియజేశారు. ప్రజలు అనారోగ్యంతో బాధపడుతుంటే నిబంధనలు అతిక్రమించి పెద్దవీధిలో జిరాయితీ భూములు ఉన్నవారు 9 అడుగులు వదిలి ఇళ్లుకట్టుకోకుండా, గ్రామ కంఠాన్ని ఆక్రమించి ఇళ్లుకట్టారని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామ కంఠం ఆక్రమించి ఇల్లుకట్టుకున్నా సర్వేచేసి తొలగించాలని ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శి పి.వి.పి.రాజశేఖర్‌లకు ఆదేశించారు.



## ఆడారి ఆనంద్‌కుమార్‌ను కలిసిన పాల సొసైటీల సభ్యులు

నక్కపల్లి, జనవరి 28,ప్రభాతవార్త



విశాఖడెయిరీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆడారి ఆనంద్ కుమార్‌ను మండలంలోని పాలసొసైటీ సభ్యులు శనివారం కలిశారు. డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపమాక పాలసొసైటీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీను, నరిసే హరిబాబు, మీగడ సత్తిబాబు, కొప్పిశెట్టి జగదీష్‌లు కలిసిన వారిలో ఉన్నారు.



విజ్ఞాన్స్ వరల్డ్ వన్ స్కూల్ రెసిడెన్షియల్ వారి వార్షిక దినోత్సవ వేడుకలు అంకురన్ 2023ని తిమ్మాపురం క్యాంపస్‌లో అత్యంత అట్టహాసంగా జరుపుకున్నారు. (ప్రభాతవార్త, భీమునిపట్నం)




## జార్ఖండ్‌లోని ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం

### - డాక్టర్ దంపతులు సహా ఆరుగురు మృతి

**ధన్‌బాద్, జనవరి 28:** జార్ఖండ్‌లోని ఓ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు డాక్టర్ దంపతులున్నారు. శుక్రవారం రాత్రి ధన్‌బాద్ నగరం పురానాబజార్‌లోని హాజ్రా ఆస్పత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్పత్రి రెండో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు మొదటి అంతస్తుకు వ్యాపించాయి. అగ్ని కీలలతో దట్టమైన పొగ కమ్ముకుంది. మొదటి అంతస్తులోని వారంతా ఆ సమయంలో నిద్రలో ఉండటం వల్ల ఈ ప్రమాదం నుంచి బయటపడలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో, ఇద్దరు డాక్టర్లుసహా మొత్తం ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. మరణించిన డాక్టర్ దంపతుల పేర్లు వికాస్ హాజ్రా, ప్రేమ హాజ్రా. ప్రమాదం జరిగినపుడు ఆస్పత్రిలో చిక్కుకున్న మరో 9మందిని స్థానికులతో కలిసి అగ్నిమాపక సిబ్బంది కాపాడారు.

ప్రమాదం గురించి తెలియగానే రెండు ఫైర్ ఇంజిన్లను అధికారులు అక్కడికి పంపారు. ఆ 9మంది స్వల్పంగా గాయపడగా సమీపంలోని పాటలీపుత్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఆస్పత్రిలో మంటలు ఆర్పే యంత్రాలుగానీ, సెక్యూరిటీ సిబ్బందిగానీ లేకపోవడాన్ని అధికారులు గర్తించారు.



## కరుబుక్త సన్యాసిరావుకు ఘన నివాళి

అరకులోయ, జనవరి 28 ప్రభాతవార్త

భీమిలి మండలం, సింగనబంధ గ్రామపంచాయితీ మద్దిలపేట వాస్తవ్యులు కీర్తిశేషులు కరుబుక్త సన్యాసిరావు సంతాప సభలో నివాళులు అర్పిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ భీమునిపట్నం జడ్పిటిసి గాడు వెంకటప్పడు, సర్పంచ్ గాడు వెంకటనారాయణ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతిదేహం లభ్యం

భీమునిపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



జీవీఎంసీ 4వార్డు భీమునిపట్నం మంగమారిపేట సాగర తీరంలో శనివారం ఉదయం గుర్తు తెలియని మృతదేహాన్ని భీమిలి పోలీసులు గుర్తించారు. మృతుని వయసు 55-60 సంవత్సరాలు మధ్య వుంటుందని, అనన్య హాక్ట చరీస్, మంగమారి పేట, భీమిలి వద్ద లభ్యమైనట్లు భీమిలి పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాపు చేస్తున్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి

భీమునిపట్నం, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమునిపట్నం నందు శనివారం గ్రంథాలయ విభాగం నందు విద్యార్థులు విశాలమైన వాతావరణంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి గ్రంథాలయానికి అదనపు గదిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని, అందుకోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విభాగాధిపతి కుమారి జి.అనురమ, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



**శృంగవరపుకోట, జనవరి 28 ప్రభాతవార్త :** భూప్రపంచానికి శక్తివంతమైన ప్రకా శాన్ని, ఆయు ఆయురోగ్యాలకు మూలవిరాట్ అయిన శ్రీ సూర్య భగవానుడు రథసప్తమి వేడుకలను శనివారం మండల ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు ప్రతీ ఒక్కరూ తెల్లవారు జామున నిద్ర లేచి స్నాన మాచరించి అనంతరం సూర్య భగవానుడుకు ఇష్టమైన రేగిపళ్ళు, పెసలు, చలివిడి, చెరుకు, పరమన్నంతో కూడిన పదార్థా లను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో భక్తులు సూర్య భగవానుడును ప్రార్థిం చారు. ఈ సందర్భంగా ఎస్.కోటలోని సూర్యదేవాలయం భక్తులతో కిటకిట లాడింది. తెల్లవారు జాము నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం మీద రథసప్తమి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

## ఫోన్ పే చేస్తానని మోసం...

### – నిందితుడి అరెస్ట్ చేసిన పోలీసులు



**విజయనగరం క్రైం, జనవరి 28 ప్రభాతవార్త :** ఫోన్ పే చేస్తామని చెప్పి మోసగించిన వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ నెల 19న విజయనగరం పట్టణానికి చెందిన పి.వి.వి.సత్యనారా యణకు స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద వ్యక్తి కలిసి, తనకు అత్యవసరంగా డబ్బులు కావాలని, తాను ఫోన్ పే ద్వారా రూ.10 వేలు వేస్తానని, అందుకు బదులుగా రూ.10 వేలు ఇవ్వాలని కోరారు. ఆయన మాటలు నమ్మి సత్య నారాయణ రూ. 10 వేలు ఇవ్వగా, అతడు ఫోన్ పే చేసినట్లుగా తప్పుడు మెసేజ్ చూపి పరార య్యాడు. ఈ విషయంపై 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు నెల్లిమర్లకు చెందిన బండారు అప్పలస్వామి అనే వ్యక్తిని స్థానిక కోట జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా, పోలీసులు అదుపులోకి తీసుకొని నిందితుడి వద్ద నుండి రూ.8 వేలు నగదు రికవరీ చేసినట్లుగా 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు తెలిపారు. ఎస్ఐ వి.అశోక్ కుమార్, హెచ్.సి ఎం.అచ్చిరాజు, కానిస్టేబుళ్లు టి.శ్రీనివాసరావు, పి.శివశంకర్ దర్యాప్తులో సహకరించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులకు నగదు వ్యవహారాలు చేసినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## డిప్లొమా విద్యార్థులకు మంచి భవిష్యత్తు



**పార్వతీపురం, జనవరి 28, ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ డిప్లొమా చేసినవారికి మంచి అవకాశాలు ఉన్నాయని, భవిష్యత్ వారిదే నని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంచా లకులు సి.నాగరాణి అన్నారు. పార్వతీ పురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ సమా వేశ మందిరంలో పాలిటెక్నికల్ విద్య ప్రాముఖ్యతపై సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు సి.నాగరాణి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 84 ప్రభుత్వ, 175 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయని, అవగాహన లేక డిప్లొమాలో చేరికలు తక్కువగా ఉంటుందని అన్నారు. దానిని మెరుగు పరచాలని అందుకు అందరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. డిప్లొమా చదివిన విద్యార్థులకు రాష్ట్రంలోను, దేశ, విదేశా ల్లోను మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డిప్లొమో కోర్స్ లలో ముఖ్యంగా సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఫుడ్ ప్రోసెసింగ్, మెరైన్, టెక్స్‌టైల్ తదితర కోర్సులు ఉన్నాయని వాటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. మండలవిద్యాశాఖాధికారులు మాట్లాడుతూ పాలిటెక్నికల్ నోటిఫికేషన్ పెద్దగా ఎవరికి తెలియడం లేదని దానికి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడిఏ పిఓ సి.విష్ణుచరన్, గుమ్మలక్ష్మీపురం పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ టి.జగదీష్ బాబు, మండల విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు గ్లోబల్‌వ్యూస్కూల్ విద్యార్థులు ఎంపిక



**రామభద్రపురం, జనవరి 28 ప్రభాతవార్త :** జిల్లాలో స్థాయిలో తైక్వాండో పోటీలలో ఆరుగురు గ్లోబల్‌వ్యూస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్, రామభద్రపురం విద్యార్థులు పాల్గొని కాంస్య పతకాలు సాధించారు. వారిని పాఠశాల చైర్మన్ వెంకట రమణ, ప్రిన్సిపాల్ సంధ్య, కోచ్ సుధాకర్ అభినందనలు తెలిపారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి



**పాచిపెంట, జనవరి 28 ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు విభజన హామీలు అమలు చేయాలని ప్రత్యేక హోదా ఇవ్వా లని సిఐటియు గిరిజన సంఘం నాయకులు పాచిపెంట మండల కేంద్రంలో డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిఐటియు నాయకులు చింతపల్లి రాజు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నాయకులు చింత పోలరాజు, కోరాడ ఈశ్వరరావు గిరిజన సంఘం నాయకులు సూకూరు అప్పలస్వామి, కె.కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విభజన హామీ అమలుపైన ప్రత్యేక హోదా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ఉద్యమస్ఫూర్తితో సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని జీవో నెంబర్ ఒకటి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## మందిరవలస మాజీ సర్పంచ్ మృతి



**గరివిడి, జనవరి 28 ప్రభాతవార్త :** మండలంలో మందిరవలస మాజీ సర్పంచ్ పిన్నింటి సత్య నారాయణ శనివారం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ సర్పంచ్ పిన్నింటి మృతిపై వైకాపా, టిడిపి, జనసేన నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రైతులు ఆపరాలు పంటలో తెగుళ్లు గుర్తించాలి : ఎడి



**బొబ్బిలి, జనవరి 28 ప్రభాతవార్త :** రైతులు అపరాలు పంట తెగుళ్ళును నివారించడంలో మెళకువలు అవసరమని బొబ్బిలి అగ్రికల్చర్ ఏడి మజ్జి శ్యామ సుందర్ అలజంగిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పొలంబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్యాలెట్‌బాక్స్ విధానం అవలంభించాలన్నారు. పంటపై పురుగులు గుర్తించడం జరిగిందన్నారు. మనిషి ఆర్యోగం పురుగుమందులు ఏవిధమైన ప్రభావం చూపిస్తోందో అవగాహన కల్పించారు. పొలంబడి ముఖ్యఉద్దేశ్యం తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాదించే విధంగా ఆవగాహన కల్పించడం పొలంలో మిత్ర పురుగులు సంరరక్షించడం రసాయన పురుగుమందులు తక్కువ చేసి పూర్తిస్థాయిలో పంట రాబడి తెచ్చుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అలజంగి గ్రామ వ్యవసాయ సహాయకులు పెంట లత తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ కేసులో ముద్దాయికి జైలుశిక్ష

**కురుపాం, జనవరి 28 ప్రభాతవార్త :** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ యాక్సిడెంట్ చేసిన వ్యక్తికి వారం రోజులు జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానను కురుపాం జ్యూడీషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ ఇ.ఆంజనేయులు విధించారు. కురుపాం కోర్టులో 2019లో పోలీసులు స్టేషన్ పరిధిలో భూర్జుమానుగూడ గ్రామానికి చెందిన బిడిక శ్రీను డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ యాక్సిడెంట్ చేశారు. అప్పట్లో కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఈ మేరకు శనివారం జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా మేజిస్ట్రేట్ విధించారు. జరిమానా కట్టనిచో మరో రెండు రోజులు జైలు శిక్ష పడుతుందన్నారు.

## రామతీర్ధంలో ఘనంగా పందిరిరాట కార్యక్రమం



**నెల్లిమర్ల, జనవరి 28 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధంలో ఫిబ్రవరి ఒకటో తేదీన జరుగునున్న సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవానికి సంబంధించి దేవస్థానం వద్ద శనివారం ఉదయం అర్చకులు పందిరి రాట కార్యక్ర మాన్ని నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా ఈ పందిరి రాట కార్యక్రమం నిర్వహించారు. అలాగే సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవాన్ని ముందు ఈ నెల 30వ తేదీ రాత్రి రామతీర్ధం దేవస్థానం క్షేత్ర పాలకుడు ఉమా సదాశివ స్వామి కళ్యాణ మహోత్సవ ంజరుగునున్నది ఇందుకు సంబంధించి కూడా ఆ శివాలయం వద్ద శనివారం ఉదయం అర్చకుడు రేజేటి మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో పందిరి రాట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఏటా భీష్మఏకాదశి నాడు ఈ కళ్యాణోత్సవం జరుగుతుండగా, అంతకు ముందు రథసప్తమి పర్వదినం నాడు పందిరి రాట వేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తున్నది. కాగా రామస్వామి వారి దేవస్థానం వద్ద జరిగిన పందిరి రాట కార్యక్రమంలో స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులుతో పాటు ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్, పాణంగిపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్‌కుమార్, రామ్‌గోపాల్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## యువగళానికి అనూహ్య స్పందన : కిమిడి



**చీపురుపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్రకు అనుహ్య స్పందన లభిస్తోందని విజయనగరం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. కుప్పంలో లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న నాగార్జున యువగళం యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్‌తో అడుగులు వేసిన కిమిడి ప్రజాస్పందన చూసి 2024లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలు అనుభవిస్తున్న అవస్థలు లోకేష్‌కి చెబుతూ తమ సమస్యలు పరిష్కరించాలని వినతులు అందిస్తున్నారన్నారు. లోకేష్ పాదయాత్రలో స్థానిక నాయకులు, శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహనాయుడు, కిడారి శ్రావణ్, ఆదిరెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ క్రీడాకారులు, వ్యాయమ ఉపాధ్యాయులకు సత్కారం




**విజయనగరం (ప్రభాత వార్త) :** కోడి రామమూర్తి నాయుడు ఆరాధ నోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన విగ్రానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు ఇశరపు రేవతీ దేవి, కోలగట్ల శ్రావణి, ఖోఖో, కబ్బడ్డీ అసోసియేషన్‌ల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్, డిప్యూటీ మేయర్‌లు మాట్లాడుతూ విజయనగరం క్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన యోధుడు, బలశాలి కోడి రామ మూర్తినాయుడు అని కొనియాడారు. పుట్టింది వీరఘట్టంలో అయినా విద్యాభ్యాసం విజయ నగరంలో జరిగిందని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకెళ్లాల న్నారు. కోడిరామమూర్తి నాయుడు పార్కు, వ్యాయమశాల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తామ న్నారు. అనంతరం కబ్బడ్డీలో ఇండియాకు ఆడిన, పోలీస్ టీమ్ కోచ్‌గా ఉన్న పైడి కోటేశ్వరరావు, రాంబాబు, వెయిట్ లిఫ్టంగ్ క్రీడాకారిణి ఉషా, పలువురు వ్యాయమ ఉపాధ్యాయులను ముఖ్య అతిథులు చేతులు మీదుగా సత్కరించారు. అనంతరం కోడి రామమూర్తి నాయుడు చిత్రపటంతో గంట స్తంభం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కోడి రామమూర్తి నాయుడు పార్కు సభ్యులు, కమిటీ సభ్యులు, వివిధ క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 6న ఐసిడిఎస్ కార్యాలయం ముట్టడి




**కురుపాం (ప్రభాత వార్త) :** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఫిబ్రవరి 6న ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముట్టడి కార్యక్రమం జరగనుందని, ఇందులో అంగన్‌వాడీలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సరళ కుమారి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిబ్బందికి యూనియన్ నాయకులతో కలిసి ముందస్తుగా సమాచార పత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్‌వాడీలు అనేక సేవలు అందిస్తు న్నారని, కేంద్రాల్లో మౌలిక వసతులు లేవని అన్నారు. విద్యుత్ సౌకర్యం లేదని, విద్యుత్ సౌకర్యం ఉన్నా ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలేదన్నారు. టిఎ, డిఎలు గత ఐదేళ్లలో ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అమలుకు కొన్ని ప్రాజెక్టుల్లో గత 6 నెలల నుంచి బిల్లులు చెల్లించలేదని, దీనివల్ల అంగన్వాడీలు అప్పులు చేసి లబ్ధిదారులకు ఆహారం వండిపెడుతున్నార న్నారు. రకరకాల యాప్‌లు తీసుకొచ్చి పనిభారం పెంచారు తప్ప వేతనాలు పెంచలేదన్నారు. ఫేస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, అయితే గ్రామాల్లో నెట్ సౌకర్యం లేకపోవడంతో ఫోన్లు పని చేయడం లేదన్నారు. తనిఖీల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. దీంతో వీరు మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతు న్నారు. కేంద్రాల బలోపేతానికి నిధులు పెంచి, అంగన్వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై ఫిబ్రవరి 6న జరిగే ధర్నాలో అంగన్‌వాడీలంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న ఇఫ్టూ జిల్లా మహాసభలు




**నెల్లిమర్ల, జనవరి 28 ప్రభాతవార్త :** ఐఎఫ్‌టియు (ఇఫ్టూ) జిల్లా మహాసభలను స్థానిక అమరవీరుల స్మారక భవనంలో ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి రొంగలి అప్పల రాజు వెల్లడించారు. ఇందుకు సంబంధించి స్మారక భవనంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభలకు ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు నెల్లిమర్ల అమర వీరుల స్మారక సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, అరుణోదయ నాయకులు అప్పలసూరి, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



**భోగాపురం (ప్రభాత వార్త) :** జయనగరం జిల్లా భోగాపురం మండ లంలోని పోలిపల్లి రెవెన్యూ పరిధిలోని పోలిపల్లి, లింగాలవలస రైతులు శనివారం పోలిపల్లి రైతు భరోసా కేంద్రం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఇబ్బం దులు, తుఫాన్లు ప్రకృతి వైపరీత్యాలు వంటివి దాటి ధాన్యాన్ని రక్షించి ఇంటికి చేరిస్తే వీటిని కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి గింజ కొంటామని చెప్పి 20 రోజులుగా ఆర్.బి.కె.అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుందని రైతులు వాపోయారు. పెట్టుబడులు పెట్టి అప్పులు చేసి వ్యవసాయం చేస్తుంటే ఈ క్రాప్ చేసి కూడా ఈ విధంగా కొనుగోలు చేయకుండా తిప్పడం సరికాదన్నారు. రోజు ట్రాక్టర్లతో ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రం వద్దకు తెచ్చి మళ్లీ వెనక్కి పట్టుకుని వెళ్లాల్సి వస్తుందని, వేయింగ్ బిల్లులు కూడా పట్టుకొని వస్తున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొనుగోలు చేయకుండా టార్గెట్లు అయిపోయాయని రైతు భరోసా కేంద్రంలో అధికారులు చెప్పడం దారుణమన్నారు. అధికారుల లెక్కలకు లక్ష్యానికి పొంతనలేదని వాపోయారు. 5 లక్షల టన్నులు పండుతుందని అంచనా వేసిన అధికారులు కొనుగోలు లక్ష్యం పొంతన లేకుండా 2.64 లక్షల టన్నులకు పరిమితి చేశారన్నారు. ఇప్పటికైనా రైతు శ్రమను గుర్తించి ధాన్యం కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 29 జనవరి 2023

### కన్నుల పండువుగా శ్రీ పైడితల్లమ్మ

## ఆలయ శిఖర ప్రతిష్టా మహోత్సవం



**గజపతినగరం, జనవరి 28 ప్రభాతవార్త :** గజపతినగరం ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లమ్మ ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవ రెండో రోజు శనివారం కార్యక్రమాలు కన్నుల పండవుగా జరిగాయి. ఉదయం ఏడు గంటలకు మండప పున పూజ, హవనం, శిఖర ప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయ పునర్నిర్మాణ కర్త కందుల చిన్నయ్యస్వామితో వేద పండితులు హోమం నిర్వహించారు. అలాగే శిఖర ప్రతిష్ట అనంతరం బూర్లతో అభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మద్యాహ్నం ఒంటిగంటకు సుమారు పది వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. రెండో రోజు పూజలతో గజపతినగరంతో పాటు పురిటిపెంట, మధుపాడ, ఎస్.జి.ఆర్.పురం, పి.ఎస్.ఆర్.పురం, లింగాలవలస గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, ఆమె భర్త త్రినాథరావు అమ్మవారిని దర్శించుకున్నారు. 31వ గ్రామ ప్రజలు పసుపు, కుంకుమలు అమ్మవారి సమర్పించుకోవడం జరుగుతుందని చిన్నయ్యస్వామి ఈ సందర్భంగా తెలిపారు.

## సమన్వయంతో వెళ్లి సంక్షేమ పథకాలు వివరించండి



**మెరకముడిదాం, జనవరి 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ గడప గడపకు వెళ్ళి వివరిస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు నల్లేరు మీద నడకే నని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం గర్భాం సచివాలయ ఆవరణలో సచివాలయ గృహ సారథులు వలంటీర్లతో సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చీపురుపల్లిలో బొత్స సత్యనారాయణ గెలుపుపై ప్రతిపక్షాలు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారు. సూర్యుడి వెలుగుని ఎలా ఆపలేమో బొత్స సత్యనారాయణ గెలుపుని ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చొబెడతాయని అన్నారు. వాలంటీర్లు, గృహ సారథులు సమన్వయంతో ముందుకెళ్ళాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి, మాజీ డిసిఎంఎస్‌చైర్మన్ శిరువూరి రమణరాజు, మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు తలచట్లు హరి బాబు, కె.ఎస్.ఆర్.కె ప్రసాద్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పతనమవుతున్న విలువలు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ చక్రవర్తి



**విజయనగరం (ప్రభాత వార్త) :** డబ్బు, పాశ్చాత్య పోకడల ప్రభావంతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయిం దని, దాని ప్రభావంతో సమాజంలో విలువలు రోజురోజుకూ పతనమై పోతున్నాయని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల్లో నైతిక విలువలు కొరవడుతున్నాయని, దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేక దష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్న దుష్పరి ణామాలు తగ్గాలంటే పటిష్టమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ సేవా సదన్ భవనంలో నల్సా మాడ్యుల్ మెగా న్యాయ అవగాహన శిబిరం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.హెచ్.వి.లక్ష్మీ కుమారి సభకు అధ్యక్షత వహించగా.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల అక్రమ రవాణా, వాణిజ్య లైంగిక దోపడీ, వయోవృద్ధుల రక్షణ వారికి అందుతున్న న్యాయ సేవలపై ప్రసంగించారు. డబ్బు సంపాదన, ఆస్తులు కూడబెట్టడమే ప్రధానంగా చాలా మంది జీవిస్తున్నారని, ఇది సమాజానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలపై పర్యవేక్షణ లోపం ఉంటుందని, దీని వల్ల వారిలో నైతిక విలువలు కొరవడుతున్నాయన్నారు. దాని దుష్పరిణామాలు సమాజంపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు. పిల్లల్ని పెంచే విధానం, చదువు చెప్పే విధానంలో మార్పు రావాలని హితవు పలికారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజ హితమే లక్ష్యాంగా పిల్లల్ని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వయసుతో పాటు చోటు చేసుకొనే హార్మోన్ల ప్రభావం గురించి యుక్త వయసుకు వచ్చిన యువతీ, యువకులకు విడమరిచి చెప్పి, వారు దారితప్పకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని సూచించారు. బాధితులకు చట్టాలు ఎప్పుడూ అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. జిల్లా కోర్టు ఒకటో అదనపు న్యాయమూర్తి కె.రాధారత్నం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. మన చుట్టూ ఉండేవాళ్లలోనే మనకి శత్రువులు ఉంటున్నారని అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రేమ అనే ఉచ్చులో పడి పిల్లలు వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కోర్డు నాలుగో అదనపు న్యాయమూర్తి షేక్ సికిందర్ భాషా మాట్లాడుతూ సమాజ స్థితిగతులను అర్ధం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ జీవించాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జగదీష్ బాబు, సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ హిమబిందు మహిళలకు, వృద్ధులకు జరుగుతున్న అన్యాయాలు, న్యాయ సేవలపై మాట్లాడారు. వయో వృద్ధులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న పథకాలు, సేవలపై వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఎడి జగదీష్ వివరించారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సదన్ భవనంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. డిఆర్‌డిఎ, మెప్మా, మహిళా సమాఖ్య సభ్యులు తయారు చేసిన వస్తువులు, చేనేత వస్త్రాలను ప్రదర్శనలో ఉంచారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.హెచ్.వి.లక్ష్మీకుమారి, ఇతర న్యాయ ప్రముఖులు, న్యాయవాదులు, వయో వృద్ధులు, వివిధ సంస్థల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం



**విజయనగరం క్రైం జనవరి 28 ప్రభాత వార్త :** జిల్లాలోని ఎల్.కోట మల్లివీడు రైల్వే స్టేషన్ మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం శనివారం ప్రత్యక్షమైంది. ఈ మేరకు విజయనగరం రైల్వే పోలీసులకు సమాచారం వచ్చింది. మృతుని వయస్సు సుమారు 20 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని, మృతుడిని రోడ్డుపై నుంచి ఈడ్చుకొని వెళ్లి రైల్వే ట్రాక్‌పైన పడవేసినట్లుగా ఆనవాళ్లుగా ఉన్నట్లు అనుమానంగా ఉందని రైల్వే పోలీసులు చెబుతున్నారు. మృతుడు ప్యాంట్ జేబులో యువత ఫోటో ఉంది. మృతుడు శరీరంపై నీలం రంగు కలర్ జీన్స్ ప్యాంటు, డార్క్ కలర్ నెక్ టీ షర్టు ఉన్నాయి. మృతుడి ఎడమవైపు చాతి పైన సుకన్య అని పేరుతో పచ్చబొట్టు, కుడివైపు చాతిపై పిఎస్‌పి, వాసు అను పేర్లతో పచ్చబొట్టు ఉన్నాయి. మృతుని ఆచూకీ తెలిసిన వారు ఫోన్ : 96665 55214, 9490617089 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు కోరారు.

## ఘనంగా సిరిసహస్రప్రదీప్ నిశ్చితార్థ వేడుక



**విజయనగరం (ప్రభాత వార్త) :**
జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుష్పాంజలి దంపతుల కుమార్తె సిరి సహస్ర, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతుల కుమారుడు ప్రదీప్ నిశ్చితార్థ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. భోగాపురంలోని సన్ రే రిసార్ట్స్ లో జరిగిన వేడుకకు రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మంత్రి సీదిరి అప్పలరాజు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు పాముల పుష్ప శ్రీవాణి, అలజంగి జోగారావు, కురసాల కన్నబాబు, చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన, విజయనగరం కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి, కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు పాల్గొన్నారు.

## ఎపిజెఎసి జిల్లా శాఖ అధ్యక్షులుగా శ్రీరామ్మూర్తి



**పార్వతీపురం (ప్రభాత వార్త) :**
ఎపిజెఎసి జిల్లా అధ్యక్షులుగా జి.శ్రీరామ్మూర్తి ఎన్నికయ్యారు. ఎపిజె ఎసి అమరావతి సంఘం కింద పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లా శాఖల ఎన్నికలు రాష్ట్ర జెఎసి అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం శ్రీకాకుళంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో పార్వతీపురం మన్యం జిల్లాశాఖ అధ్యక్షులుగా కలెక్టర్ కార్యాలయంలో జివిభాగం పర్యవేక్షకులు జి.శ్రీరామ్మూర్తి, అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.శ్రీనివాస రావు (ఆర్‌టిసి), ఉప అధ్యక్షులుగా జి.చంద్రమౌళి (పంచాయతీరాజ్), టి.నాగేశ్వరరావు (ప్రధాన ఉపాధ్యాయులు), ఆర్.రమణమూర్తి (సహకార శాఖ), కె.భవాని (ఎఎన్ఎం), ప్రధాన కార్యదర్శిగా డిజి ప్రసాదరావు, కార్యదర్శులుగా వి.గౌరినాయుడు, ఎ.అశోక్, కోశాధికారి టి.విరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల శ్రీరామ్మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

## శ్రీరామ నామాన్ని ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలి

**– ఎమ్మెల్యే కడుబండి**



**శృంగవరపుకోట, జనవరి 28 ప్రభాతవార్త :**
ఎల్లప్పుడూ భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామాన్ని ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. శనివారం లకవరపుకోట మండలం కొత్తపాలెంలో 30లక్షల రూపాయల ఎండో మెంట్ నిధులుతో చేపట్టనున్న రామాలయం నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతీ గ్రామంలో రామాలయం ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామంలో జాతివిభేదాలు లేకుండా అందరూ ఒక కుటుంబ సభ్యులు లాగ మెలగాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు,గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి అర్జున,వైస్ సర్పంచ్ శ్రీనువాసరావు, వైసీపీ నాయకులు బోని ఈశ్వరరావు, పవన్ కుమార్, సత్యం, జామి ఈశ్వరరావు, సూరినాయుడు, బోని శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వికలాంగ విద్యార్థులకు సినిమా చూపించిన వాకాడ



**గరివిడి, జనవరి 28 ప్రభాతవార్త :**
గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు వికలాంగ విద్యార్థులకు సినిమా చూపించి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. శ్రీరాంనగర్ స్త్రీ,శిశు సంక్షేమం కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న వికలాంగ పాఠశాలకు చెందిన మూగ, చెవిటి విద్యార్థులకు వాకాడ, బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి తన ఖర్చులతో చూపించారు. మూగ, చెవిటి విద్యార్థులు తమ వికలాంగ పరికరాలు వినియోగించుని సినిమా చూసి ఆనందపరవశులయ్యారు. వారిలో ఎనలేని ఆనందం వెల్లివిరిసింది. వాకాడ సొంత పైకంతో సినిమా చూపించి మూగ, చెవిటి విద్యార్థుల్లో ఉత్సామం నింపడటం పట్ల జడ్పీటీసీకి సంస్థ యాజమాన్యం అభినందించారు. విద్యార్థులు కుటుంబీకులు సైతం వాకాడను ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు. వాకాడతోపాటు సంస్థ బోదకులు పి.కుమార్, ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పర్యాటకులకు ఆకర్షించేలా ఆడలి వ్యూ అభివృద్ధి

**ఆసుపత్రి నిర్మాణపనులు వేగవంతం చేయాలి – జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్**





**సీతంపేట, జనవరి 28 ప్రభాతవార్త :**
సీతంపేట మండలం ఆడలి వ్యూ పాయింట్ పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాలని, అలాగే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణపనులు త్వరితగతిన పూర్తిచేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన సీతంపేట మండలం ఆడలి వ్యూ పాయింట్, ఆసుపత్రి నిర్మాణపనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా ఆడలి డజైన్ పనులను పరిశీలించారు. ఆడలి పర్యాటక ప్రాంతం ఎంతో సుందరంగా వుందని, పర్యాటక కేంద్రంగా ప్రాచుర్యం పొందే అవకాశముందని దాదాపు 2.3 కోట్ల రూపాయల అంచనాతో నిర్మించపోయే రిసార్ట్స్, ప్లాన్‌సను డిపిఒ సతీష్‌కుమార్ వివరించారు. అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు టెండర్లు ఖరారు చేయాలన్నారు. ముందుగా సీతంపేటలో నిర్మితమవుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించారు. వైద్యవిభాగానికి సంబంధించి మాతా శిశు మరణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిహెచ్‌సిలో సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ప్రసవాలు సంఖ్యను పెంచాలన్నారు. వీరఘట్టం మండలంలో పిహెచ్‌సి సిబ్బంది కొరత వున్నట్టుగా తెలిసిందని, వెంటనే సిబ్బందిని నియమించాలని డిఎంఅండ్‌హెచ్ఒ బగాది జగన్నాథరావును ఆదేశించారు. అనంతరం విడివికె ద్వారా నిర్వహిస్తున్న జీడిపప్పు తయారీ పరిశ్రమను సందర్శించి ఇలాంటి పరిశ్రమల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఐటిడిఎ పిఒ బి.నవ్య, సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్, ఇఇ మురళి, తహశిల్దార్ లక్ష్మి నరసింహమూర్తి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ విజయపార్వతి, ఎంపిడిఒ గీతాంజలి, ఎఇ బూషన్, ఎపిడి శ్రీహరిరావు, వైద్యాధికారి వెంకటరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాల్లో ఎక్కువ పోషక పదార్థాలుంటాయి

**అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవ సదస్సులో డిసిసిబి చైర్మన్**

**సంతకవిటి, జనవరి 28 ప్రభాతవార్త :**
సంతకటి మండలం హూంజరం గ్రామంలో అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ సిరిపురపు వెంకటరమణారావు పాల్గొని మాట్లాడుతూ వరి,గోధుమలతో పోలిస్తే చిరుధాన్యాల్లో ఎక్కువ పోషక పదార్థాలు ఉంటాయని తెలిపారు. ఒకప్పుడు పేదవారి ఆహారంగా నిరాహారానికి గురైన చిరుధాన్యాలు ఇప్పుడు కరోనా తర్వాత అన్ని వర్గాల వారికి చేరువయ్యాయని ప్రపంచ ఆహార భద్రత విషయంలో కూడా చిరుధాన్యాలు కీలకంగా నిలుస్తున్నాయిని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ప్రస్తుతం చిరుధాన్యాలకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని రైతులందరూ కూడా లాభసాటిగా వ్యవసాయం చేయాలని కోరారు చిరుధాన్యాలు పండించడం కోసం ప్రభుత్వం మంచి ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. చిరుధాన్యాల విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. చిరుధాన్యాల ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన వ్యక్తిత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు అందించారు.గ్రామంలో చిరుధాన్యాల ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు.

## వైసీపీ కార్యాలయానికి శంకుస్థాపన



**విజయనగరం (ప్రభాత వార్త) :**
దాసన్నపేట కాళీకామాత గుడి సమీపంలో వైసీపీ జిల్లా నూతన కార్యాలయం నిర్మాణానికి పార్టీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ శనివారం భూమి పూజ చేశారు. బొబ్బిలి, ఎస్.కోట, రాజాం ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, కంబాల జోగులు, మేయర్ వి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడాదిలోగా కార్యాలయం నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పది రోజుల్లో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలలో వేడుకగా కృష్ణ సఖి బృందం కోలాటం



**సాలూరు, జనవరి 28 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణానికి చెందిన కృష్ణ సఖి బృందం రథసప్తమి పర్వదినం సందర్భంగా తిరుమల వెంకటేశ్వరస్వామి సూర్య రథం ముంగిట నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పట్టణానికి చెందిన కృష్ణ సఖి బృందం కోలాట నృత్యాలు ఎంతో వేడుకగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున శ్రీవారి తిరుమల దేవస్థానంలో రథ సప్తమి అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణ సఖి బృందం వారిచే కోలాటం చేయగా అందరినీ విశేషంగా అకట్టుకుంది. రథసప్తిమి పర్వదినాన తిరుమల స్వామివారి సన్నిధిలో కోలాటం చేయడం తమ జన్మ తరించిందని కృష్ణ సఖి బృందం ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఖోఖో, కబడ్డీ విజేత విజయనగరం




**విజయనగరం (ప్రభాత వార్త) :**
కంచెర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఖోఖో రాష్ట్ర పోటీలు, కబడ్డీ ఉత్తరాంధ్ర పోటీల్లో విజేతలుగా విజయ నగరం జట్లు నిలిచాయి. ఖోఖో ఫైనల్లో ప్రకాశం జట్టుపై విజయనగరం విజయం సాధించింది. కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌లో విజయనగరం.. నెల్లిమర్ల జట్టుపై గెలుపొందింది. ఖోఖోలో మూడో స్థానంలో విశాఖపట్నం, నాలుగో స్థానంలో తూర్పు గోదావరి జట్లు నిలిచాయి. కబడ్డీలో అలుగోలు, విశాఖ జట్లు మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు నగదు బహుమతులను కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, కంచెర్ల ఫౌండేషన్ సభ్యులు కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కాళ్ల సూరిబాబు, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, రంగారావు దొర, చిన్నంనాయుడు మాస్టర్, బొమ్మన రామారావు, పతివాడ శ్రీనివాసరావు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలోనే ప్రజలు క్షేమం : ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, జనవరి 28 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలోనే రాష్ట్ర ప్రజలు క్షేమంగా ఉంటారని వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. శనివారం మండలంలోని ధర్మవరం గ్రామంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ముందుగా ఎమ్మెల్యే కడుబండి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వాటి ప్రయోజనాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే అది ఒక్క సీఎం జగన్ తోనే సాధ్యంమనన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి సీఎం జగన్ కృషి చేశారని ముఖ్యంగా విధ్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ప్రతీ ఏటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడరాంబాబు,ఎంపీటీసీ కనకమహలక్ష్మీ ,వైసీపీ నేతలు షేక్ రెహమాన్, జి.పైడితల్లి, వేమల జగదీష్, లగుడు సత్యారావు, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తూర్పుకాపుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి

**సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జిపురపు శ్రీనివాసరావు**



**నెల్లిమర్ల, జనవరి 28 ప్రభాతవార్త :**
విజయనగరం తోటపాలెంలోని సింహాద్రి కళ్యాణ మండపంలో ఈ నెల 29వ తేదీ ఆదివారం జరుగునున్న ఎపి తూర్పుకాపు సంక్షేమ సంఘం జిల్లాస్థాయి ఆత్మీయ సమ్మేళనానికి తూర్పు కాపులు తరలి రావాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జిపురపు శ్రీనివాసరావు (నాని) పిలుపునిచ్చారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తూర్పుకాపులను ఐక్యం చేసి ఏక త్రాటిపై నడిపించేందుకు తమ సంఘం తీవ్రంగా కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని రంగాల్లో తూర్పుకాపులు ముందుండే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా తూర్పుకాపు సంఘం బలోపేతం చేయడంతో పాటు సంఘం కార్యకలాపాలను మరింత విస్తరింప చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో ఉన్న తూర్పుకాపు పెద్దలు, ప్రతినిధులు ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరై అవసరమైన సలహాలను ఇవ్వాలని, ప్రతినిధులకు స్ఫూర్తిని నింపాలని శ్రీనివాసరావు సూచించారు.

## విధుల్లో నిర్లక్ష్యం వద్దు : ఇఓపిఆర్‌డి హెచ్చరిక



**వంగర జనవరి 28 ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పంచాయితీ కార్యదర్శులతో శనివారం ఇఒపిఆర్‌డి లోపింటి. త్రినాధరావు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం జిల్లా అధికారుల సూచనలు సలహాలు మేరకు ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు చేపట్టాల్సిన అంశాల పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులు పరిశీలించిన ఎంపిడిఒ



**పాలకొండ, జనవరి 28 ప్రభాతవార్త :**
పాలకొండ మండలం అవలంగి గ్రామంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పాలకొండ ఎంపిడిఒ దొంక త్రినాధులు శనివారం పరిశీలించారు. అక్కడ ఫీల్డ్ అసిస్టెంట్లను, ఇతర సిబ్బం దిని కూలీలకు తగిన సదుపాయాలు కల్పించినదీ లేనిది గమనించారు. అలాగే మస్తర్లు సక్రమంగా వేసి పనికి తగ్గ వేతనం అందివ్వాలని ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న చెరువు పనులు, ఇతర ఉపాది పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నవగాం గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడి సిబ్బందితో సమావేవమయ్యారు. చేదోడు, పిఎంజెఎవైలు, ఇతర ప్రభుత్వ పథకాలపై ఆరాతీశారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని, సిబ్బంది సమయపాలన పాటించా లని ఆదేశించారు. ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది వున్నారు.

## 26 నుంచి యల్లారమ్మ జాతర



**జామి (ప్రభాత వార్త) :**
జామి యల్లారమ్మ జాతరకు ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 26, 27, 28 తేదీల్లో జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దల సమక్షంలో పండితులు ముహూర్తం పెట్టారు. 26న తొలేళ్ల ఉత్సవం, 27న తీర్థ మహోత్సవం, 28న చిన్న తీర్థం నిర్వహించేందుకు నిర్ణయించారు. ప్రతి ఏటా శివరాత్రి వెళ్లిన తొమ్మిది రోజుల తర్వాత యల్లారమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీ. జిల్లాలో అతిపెద్ద జాతరలో జామి యల్లారమ్మ జాతర ఒకటి. లక్షలాది మంది జనం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలోనే జాతర ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేయనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఆలయకమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ అల్లు పద్మ, పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## దరఖాస్తులను నెలలోగా గ్రౌన్డింగ్ చేయాలి

**– మిల్లెట్ ప్రోసెసింగ్ యూనిట్లకు ప్రోత్సహించాలి**

**– జిల్లా స్థాయి పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో కలెక్టర్**





**విజయనగరం (ప్రభాత వార్త) :**
పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా గ్రౌన్డింగ్ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను గడువులోగానే పరిష్కరించాలన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ ఉద్యానశాఖ, మత్స్య శాఖల ద్వారా పి.ఎం.జి.ఎస్.వై.క్రింద యువతకు అవకాశాలు కల్పించాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం అక్టోబర్ నుండి జనవరి వరకు 104 దరఖాస్తులు అందగా 82 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, కాలుష్య నియంత్రణ శాఖ వద్ద 19 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, 3 దరఖాస్తులు తిరష్కరించడం జరిగిందని పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ పాపారావు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను నేరుగా తిరష్కరించవద్దని, దరఖాస్తులోని లోపాలను సవరించి తిరిగి సమర్పించమని చెప్పి, అందుకు తగు సలహాలను అందించాలని సూచించారు. ఎస్.సి., ఎస్.టి, మహిళలకు సబ్సిడీ 35 నుండి 45 శాతం వరకు ఉందని, అవగాహన కలిగించి ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించాలని తెలిపారు.

**మాల్స్, దుకాణాల్లో భద్రతా తనిఖీలు :**
వినియోగదారులకు కనీస భద్రత ఉండేలా దుకాణాల్లో మాల్స్‌లో భద్రతా అంశాలను తనిఖీ చేసి ఆడిట్ నివేదిక నందించాలని ఆదేశించారు. అగ్నిమాపక, లేబర్, మున్సిపల్ శాఖల వారు సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాలు వేర్వేరుగా ఉండాలని, ఫైర్ సామాగ్రి, అత్యవసర ద్వారాలు ఉండాలని, నిబంధనలను పాటించని వాటి లైసెన్స్ రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఎపిఐఐసి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న రెడ్ క్రాస్ వార్షిక సమావేశం

**– జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక**

**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వార్షిక సాధారణ సమావేశం ఫిబ్రవరి 16వ తేదీన ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జరుగుతుందని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. మేనేజింగ్ కమిటీ ఎన్నిక నిర్వహణతో పాటు ఇతర అంశాలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సంస్థ జీవిత కాల సబ్యులు, ప్యాట్రన్, వైస్ ప్యాట్రన్‌లు, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ సమావేశానికి తమ గుర్తింపు కార్డులతో సహా హాజరు కావాలని కోరారు.



## 108లో గర్భిణీని ప్రసవం

**వీరఘట్టం, జనవరి 28 ప్రభాతవార్త :**
వీరఘట్టం మండలం చిన్నగోర గ్రామపంచాయతీ పరిధి కొండవాని గోర గ్రామానికి చెందిన జెన్ని ఇందు గర్భిణీకు శనివారం పురిటినొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. 108 వాహనం అక్కడికి చేరుకుని నిండు గర్భిణీని ప్రసవం కోసం వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వస్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికం కావడంతో వాహనాన్ని పక్కకు తీసి ఈఎంటి శ్రీనివాసరావు చాకచక్యంగా ప్రసవం చేయడంతో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అక్కడ నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వచ్చి ఇందుకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. తల్లిబిడ్డకు ఎటువంటి ప్రమాదం లేకపోవడంతో కుటుంబ సభ్యులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల సామర్థ్యాలపై దృష్టి పెట్టాలి

**– జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి.రమణ**



**వీరఘట్టం, జనవరి 28 ప్రభాతవార్త :**
విద్యార్థుల సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తద్వారా విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.డి.వి.రమణ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శనివారం మండలం పరిధిలోనే కంబరవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాదిలంకలోనే ప్రత్యమ్నాయ పాఠశాలు సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి పరీక్షలు పెట్టి విద్యాప్రమాణాలు మెరుగుపడే విధంగా చొరవ చూపాలన్నారు. పాఠశాల నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో జరుగుతున్న నాడునేడు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పదో తరగతిలో ప్రతి విద్యార్థి అత్యంత మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలనుపరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కంబరవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈయనతో పాటు ప్రత్యమ్నాయ పాఠశాలల సమన్వయకర్తలు శ్రీనివాస రావు, కిషోర్, ఎస్.మధు, కంబరవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.భాస్కరరావు, ఉపాధ్యాయులు అన్ను వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారునికి నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించాలి



**సంతకవిటి, జనవరి 28 ప్రభాతవార్త :**
మండలంలో ప్రతి గృహ లబ్ధిదారునికి నిబంధనల ప్రకారం బిల్లును చెల్లించాలని ఎంపీడీవో రఘునాథ చారి హౌసింగ్ ఏఈ కనకయ్యలు అన్నారు శనివారం కాకరపల్లి పంచాయతీలో గృహ నిర్మాణ నిబంధనల పనితీరుపై సమీక్ష నిర్వహించారు ఏవి లు వర్క్ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో గృహ నిర్మాణాల పనితీరుపై హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గృహ లబ్ధిదారునికి బిల్లును చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు అనంతరం మంతెన పంచాయతీ సచివాలయం పరిధిలో డోర్ టు డోర్ సమీక్ష పథకాల పైన పరిశీలించారు అన్ని సమీక్ష పథకాలు పరిశీలించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు ఈయన వెంట సచివాలయం సిబ్బంది కాకరపల్లి మంతెన సర్పంచ్‌లు విశ్వేశ్వరరావు. రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు తాళ్లవలస విద్యార్థులు

ఆమదాలవలస, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని జొన్నవలస పంచాయతీ పరిధి తాళ్లవలస విద్యార్థులు ప్రభుత్వ విధానాలకు విసుగు ప్రాథమిక పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు గతంలో ఉండేవారు. రోజురోజుకీ విద్యా ప్రమాణాలు పడిపోవడంతో ప్రైవేట్ పాఠశాలకు క్యూ కడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం, అధికారుల వైఫల్యం కారణంగా విద్యార్థులు వలసబాట పడుతున్నారు. అక్కడ పని చేసే ఉపాధ్యాయులకు, స్థానికులకు మధ్యపాలకులు సమన్వయం చేయాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరించడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఇక్కడపని చేస్తున్న ఉపాధ్యాయిని వైఖరి సరిగా లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాల పరికరాలను, విద్యుత్ మోటార్లను ఉపయోగిస్తామని తనపై ఒత్తిడి తెస్తున్నారని, ఒప్పుకోకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తున్నారని ఉపాధ్యాయుడు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు, వారిని సక్రమ మార్గంలో నడిపించే పాలకులు సమన్వయంతో వ్యవహరించిన నాడే వ్యవస్థ బాగుపడుతుందని కొందరు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనై మండల విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ కరువైందని దీంతో ఈ పరిస్థితి దాపురించి ఉండొచ్చు అని అనుమానాలు వ్యక్తం అవుతుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలన్న ఆశయంతో ఎన్నో పథకాలను రూపొందించి అందిస్తున్నప్పటికీ కొంత మంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి దాపురిస్తుంది. ఈ ఉపాధ్యాయుడు మాకొద్దు. నిత్యం అసభ్యంగా వ్యవహరించే ఎస్.కిరణ్‌కుమార్ మాస్టర్ మాకొద్దని తాళ్లవలస విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. ఉపాధ్యాయున్ని మారిస్తే ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరుస్తామని తల్లిదండ్రులు అంటున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి 16 మంది విద్యార్థులు ఉండేవారని ఇప్పుడు ఆ సంఖ్య ఆరుకు పడిపోయింది. పాలకులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తే పరిస్థితి చక్క బడుతుందని తెలుస్తుంది. గ్రామానికి తాగునీరు అందించాలన్నారు. గ్రామస్తులంతా పాఠశాల మోటార్ ద్వారా తాగునీరు ప్రతిరోజు సరఫరా చేయమని ఒత్తిడి చేశారని అది కాదన్నందుకే నాపై నిందలు వేస్తున్నారని తాళ్లవలస పాఠశాల ఉపాధ్యాయుడు కిరణ్‌కుమార్ తెలిపారు. టైంకి ప్రతిరోజు వస్తున్నానని చివరి బెల్ కొట్టిన తర్వాతే విద్యార్థులను ఇంటికి పంపించి నేను మా స్వగ్రామానికి వెళ్తున్నానని స్పష్టం చేశారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి డి.రామారావును వివరణ కోరగా ఉపాధ్యాయునిపై ఫిర్యాదులు వచ్చాయని దానిపైన పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తున్నానని తెలిపారు. ఇటీవల విద్యార్థులతో పనులు చేస్తున్న దానిపై విద్యార్థులు పాఠశాల సమయం తర్వాత మాస్టారు ఇంట్లో పనులు చేశామని విద్యార్థులు స్వయంగా రాసి ఇచ్చారని ఎంఈఓ రామారావు తెలిపారు.

## పాతపట్నం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన





పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ పాతపట్నం మండలంలో పర్యటించారు. మండలంలో కొరసవాడ, బూరగాం గ్రామ సచివాలయాలను ఆర్‌బికె నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వల్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదని, సచివాలయ నిర్మాణాలలో అలసత్వం ఉందని, సచివాలయాల్లో బిల్లులు పొంది కూడా పనులు చేయకపోవడంతో మండల ఇంజనీర్ పి.ప్రసాదరావును సస్పెన్షన్, ఎంపీడీఓ బి.జయంతిప్రసాద్‌కు షోకాజ్ నోటీసులు అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. కొరసవాడ గ్రామ సచివాలయ నిర్మాణంలో బిల్లులు సకాలంలో అందాయని, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గత ఎనిమిది నెలల నుంచి భవన నిర్మాణ పనులు జరగడం లేదన్నారు. కొరసవాడ ఆర్‌బికెలో రైతులకు అందిస్తున్న ఎరువులను పరిశీలించి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. తక్కువ డబ్బులతో ఎరువులు అందిస్తున్నారని రైతులకు కలెక్టర్ తెలిపారు. ఆర్‌బికెలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ వై.లక్ష్మిపై రికార్డులు సరిగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా పాతపట్నం, తెంబూరులో ఈక్రాప్ట్ విధానంపై పరిశీలించారు.

## పారిశుద్ధ్య కార్మికుల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలి : మండల నాయకుల డిమాండ్

కొత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల (గ్రీన్ అంబాసిడర్లు) పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని పంచాయతీ పారిశుద్ధ్య కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శనివారం మండల కేంద్రమైన కొత్తూరులో పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యే సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ హాజరయ్యారు. ఈ మేరకు పారిశుద్ధ్య కార్మికుల సంఘం మండల నాయకులు వెంకటమ్మ, రామారావు, నూకరాజులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలే పరమావధిగా భావిస్తూ నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్నా తమ జీతాలను గత ఏడు నెలలుగా పెండింగులో పెట్టి మా కుటుంబాలను పస్తులతో ఉంచడం ఎంత వరకు సమంజసమో అధికారులు, ప్రజాప్రతినిధులే బదులివ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో కూడా ప్రాణాలను సైతం పణంగా పెట్టి పని చేసినా మాపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో పథకాలు ద్వారా ఎన్నో వర్గాల వారికి సాయమందిస్తున్న ప్రభుత్వం మా సేవలను కూడా గుర్తించి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. మండలంలో పలు పంచాయతీలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఏడాదిగా జీతాలు పెండింగ్‌లో ఉన్నట్లు మరో ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించని పక్షంలో వారి పక్షాన నిలబడి ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులందరికీ గ్లౌజులు మాస్కులు, సబ్బులు, యూనిఫారాలు అందిస్తూ పాడైపోయిన రిక్షాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వెంకటమ్మ రామారావు, నూకరాజు, లక్ష్మీ, అర్జున్, దండాశి, బాలాజీ, రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు

సంతబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త





రథసప్తమి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం వేకువజాము నుంచి ఆలయాల్లో పూజలు చేశారు. ఈ పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు సముద్రస్నానాలు చేశారు. ఈ సందర్భంగా తీరంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని భావనపాడు తీరం భక్తులతో జనసంద్రంగా మారింది. అలాగే సున్నాపల్లి, జగన్నాథపురం, మరువాడ, మేఘవరం, గెద్దలపాడు, కుముందవానిపేట, మూలపేట తదితర సముద్రతీరాల్లో సముద్ర స్నానాలకు భక్తులు కోలహలంగా రావడంతో పెద్దపండుగ వాతావరణంలా మారింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వేకువఝాము నుంచి జిల్లేడు ఆకులు, రేగు పండ్లు, రేగు ఆకులు తలపై పెట్టుకుని స్నానాలు, అర్ఘ్యాలు నిర్వహించారు. ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడుకు సముద్రం ఒడ్డున ఇసుకతో శివలింగాలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సముద్ర స్నానాలకు మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులతో వచ్చి స్నానాలు నిర్వహించారు. ఆవు పిడకలు నిప్పులపై పాలు పొంగించి పొంగళ్లు,పాయసం వండి సూర్యభగవానుడుకు చిక్కుడు ఆకుల్లో నైవేద్యం పెట్టారు. మండలంలో నౌపడ, సంతబొమ్మాళి, బోరుభద్ర, గోపాలపురం, మర్రిపాడు, భావనపాడు, అల్లాడ తదితర శివాలయాల్లో నవగ్రహ దేవాలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండలం మొత్తంగా రథసప్తమి వేడుకలు, పూజలు, భజనలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## వైభవంగా షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

బూర్జ, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని తుడ్డలి గ్రామంలో షిర్డీసాయిబాబా ఆలయ ఆరవ వార్షికోత్సవం ఆలయ ధర్మకర్త కణపాక చౌదరి నాయుడు దంపతులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు. శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పరిసర ప్రాంతాల నుంచి అన్నదానం కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త చౌదరినాయుడు మాట్లాడుతూ ఆలయం నిర్మించడం వల్ల చాలా అదృష్టమన్నారు. రథసప్తమినాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్జ మాజీ జెడ్పీటీసీ అనేపు రామకృష్ణంనాయుడు, పాలకొండ టీడీపీ మండల అధ్యక్షుడు గండి రామినాయుడు, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బుడిత అప్పలనాయుడు, తుడ్డలి సర్పంచ్ ప్రతినిధి గణపతిరావు, ఉపాధ్యాయులు, వర్తకులు, గ్రామ ప్రజలు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి పిల్ల హల్‌చల్

మందస, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలో నల్లబొడ్డురు గ్రామంలో ఎలుగుబంటి పిల్ల కొబ్బరి మరియు జీడి తోటల్లో హల్‌చల్ చేసింది. ఈ విషయాన్ని సర్పంచ్ మరియు గ్రామపెద్దలు ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేయగా కాశీబుగ్గ ఫారెస్ట్ బీట్ అధికారి రానా సంతోష్‌కుమార్ మరియు సిబ్బంది హుటాహుటిన బంటి పిల్లను తీసుకుని అడవుల్లో విడిచిపెట్టారు. పిల్ల కోసం తల్లి ఎలుగుబంటి తప్పనిసరిగా వెతుకుతుందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులకి జాగ్రత్తలను సూచించారు.

## భగవద్గీతను బోధించాలి

మందస, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలో బిజీపురం గ్రామంలో ఆధ్యాత్మిక స్వామి ఆశ్రమంలో బాలిగాం గ్రామస్తులు మరియు పరిసర గ్రామ ప్రజలు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ శిష్యులు భగవద్గీతలోని శ్లోకాలను భక్తులచే ఆలపించడం జరిగింది. లోకశాంతి కొరకు హోమాలు, యజ్ఞాలు చేయాలని దాని వలన ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉంటారని భగవద్గీత యొక్క గీత సారాంశాన్ని ప్రపంచానికి ప్రతి ఒక్కరూ తెలియజేయాలని స్వామి శిష్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భావన పద్మనాభం, పురుషోత్తం, ఢిల్లీశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పాతపట్నం, జనవరి 28 ప్రభాతవార్త

పాతపట్నం గ్రామం ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హిరమండలం మండలం గొట్ట గ్రామానికి చెందిన దంత కళ్యాణిరావు మోటార్‌సైకిల్‌పై తన స్నేహితుడైన గంటన జగేష్, బూర్లె ఉపేంద్రతో కలిసి తన అమ్మమ్మ గారి ఇంటికి కొప్పర గోపాలపురం వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తూ జల్లి రోడ్డు మీదుగా ఆసుపత్రి జంక్షన్ వద్ద మెయిన్‌రోడ్డు మీదకి ఎక్కుతుండగా అదే సమయంలో వేగంగా వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టడంతో మోటార్ సైకిల్‌ ఢీకొట్టగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స కోసం పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయగా డ్యూటీ డాక్టర్ సందీప్ బరోడా చికిత్స అందించారు. దంత కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కె.భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పశు సంవర్థక ద్వారా డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ





జలుమూరు, జనవరి 28 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ ఆవరణలో గ్రామీణ ప్రాంతాల్లో పశువులు వ్యాధి బారిన పడినప్పుడు చికిత్స కోసం అత్యవసర పరిస్థితుల్లో మారుమూల ప్రాంతాలకు పశువైద్య సేవలు ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ పథకానికి శ్రీకారం చుట్టిన వాటిలో జలుమూరు మండలానికి కొత్త అంబులెన్స్‌ను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు సంచార పశుఆరోగ్య సేవ వాహనం ఎక్కి పనితీరు సేవలను స్వయంగా పరిశీలించారు. మూగ జీవులు తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు కాల్ సెంటర్ 1962 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి రైతు పేరు, గ్రామం, మండలం, పశువు అనారోగ్య సమస్య వివరించాలి. ఈ సమాచారం వెంటనే సంబంధిత రైతు భరోసా కేంద్రానికి చేరుతుంది. ఈసమాచారం అందిన వెంటనే పశువైద్య సహాయకులు సంబంధిత ప్రాంతానికి వెళ్లి పశువులకు వైద్య సేవలు అందిస్తామని ఎడి లోకనాథం తెలిపారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారులు సంతోష్‌కుమార్, నారాయణమూర్తి, మొబైల్ వెహికల్ వైద్యాధికారి కళ్యాణి, ఎంపిపి వాన గోపి, వైస్ ఎంపిపి డోల నాగరత్నం, మండల వైసీపీ అధ్యక్షులు కనుసు సీతారాం, చల్లవానిపేట, పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, మండల వ్యవసాయ సలహా చైర్మన్ బుక్కా లక్ష్మణరావు, వైసిపి నాయకులు, సర్పంచ్‌లు భాస్కరరావు, మన్మధరావు, సర్పంచ్ ప్రతినిధి భాస్కరరావు, ఎంపిటిసి హరిప్రసాదరావు, ప్రతినిధి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒరిస్సా ధాన్యం దిగుమతికి అభ్యంతరాలు లేవు

కంచిలి, జనవరి 28 ప్రభాతవార్త

ఆంధ్రా ధాన్యంతో పాటు సరైన పత్రాలు ఉంటే ఒరిస్సా ధాన్యం దిగుమతికి అభ్యంతరం లేదని సివిల్‌సప్లయ్ జిల్లా మేనేజర్ పి.జయంతి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఒరిస్సా ధాన్యం రవాణా జరుగుతున్న విషయం డిఎంకు తెల్పడంతో ఒరిస్సా ధాన్యం దిగుమతిలో సరైన పత్రాలు చూపిస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని పత్రాలు లేకపోతే చర్యలు ఉంటాయని అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో చాలాచోట్ల కల్లాల్లో ధాన్యం నిల్వలు ఉన్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌కు రైతులు ఫిర్యాదు చేయడంతో ఆమె స్పందించి జిల్లా అధికారులకు, ఉన్నతాధికారులకు తెలియజేసిన వెంటనే ఇక్కడ సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రతి రైతు యొక్క ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. కనీస మద్ధతు ధర ఈ నియోజకవర్గంలో తక్కువగా ఉన్నట్లు తెలియజేయడంతో జిల్లా అధికారులు ప్రత్యేక చొరవతో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 15వ తేదీ వరకు ధాన్యం కొనుగోలుకు అనుమతులు ఉన్నాయని అందుకోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మిల్లర్లు బస్తాకు 3 కేజీలు అదనంగా తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం ఇవ్వాలని, ఎక్కువ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. నాణ్యత సరిగ్గా ఉంటే మిల్లర్లు ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండదని అన్నారు. ఈక్రాప్ విషయంలో గ్రామంలో దండోరా వేశామని ఈక్రాప్ నమోదుచేసుకున్న రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని, ఈక్రాప్ చేయని రైతుల నుంచి ధాన్యం కొనుగోలుచేయలేమని అన్నారు. మొదటి దశలో 75వేల రైతులకు 554 కోట్లు వారి ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో విజిలెన్స్ నిఘా ఏర్పాటు చేశామని ఎటువంటి పత్రాలు లేకుండా ధాన్యం వస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

రైతుల ప్రభుత్వం : పిరియా విజయవైఎస్సార్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో మిగతా జిల్లాల కన్నా ఉత్తరాంధ్ర జిల్లాలో లేటుగా పంటలు వేస్తారని అలాగే లేటుగా ధాన్యం దిగుబడి రావడంతో కొంత మేర ఇబ్బందులు ఉంటాయని రైతుల సంక్షేమం కోరే జగన్మోహన్‌రెడ్డి రైతులను ఎల్లవేళలా ఆదుకుంటారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతు నుంచి ధాన్యం చివరి బస్తా వరకు కొనుగోలు జరిగేలా చూస్తామని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హైమావతి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, లడ్డుకేశ్వరపాత్రో, వ్యవసాయాధికారి ధనుంజయ, గుమ్మిడి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



జలుమూరు, జనవరి 28 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి వాన గోపి అధ్యక్షతన జరిగింది. 2022-23 సంవత్సరంనకు గాను మండల ప్రజాపరిషత్ పరిధిలో అమలు కాబడుతున్న అభివృద్ధిపై 25 శాఖలపై సమీక్ష జరుగుతుందని ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ మూడున్నరేళ్లలో ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు మన ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. 2వ విడతలో జగనన్న కాలనీలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో వ్యవసాయాభివృద్ధిపై ఎఓ కె.సురేష్ రైతులకు పిఎం కిసాన్, ఇకెవైసి, ఎన్‌పిఎస్‌ఐ గురించి చెప్పారు. అదే విధంగా పశుసంవర్ధక వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖలపై చర్చ జరిపారు. విద్యుత్ శాఖ ఎఇ వెంకటేశ్వరరావు మార్చి 31లోపు 90శాతం పూర్తి కాబడిన జగనన్న కాలనీలకు కరెంటు పోల్స్ వేసి ఇండ్లు పూర్తి స్థాయిలో కరెంటు ఇవ్వగలమని తెలిపారు. గృహనిర్మాణ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, వెలుగు వాటిపై చర్చ జరిగింది. ఎపిఓ నారాయణరావుకు మండల జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ మాట్లాడుతూ రైతులకు 15 రోజులు పెసర, మినప తీయడానికి పనులు ఎక్కువగా ఉన్నందున పనికి ఉపాధి హామీ పథకం వలన ఎవరు పనులకు రానందున రైతులు ఇబ్బంది పడుతున్నందున సదరు ఈ విషయాన్ని పరిశీలించాలని అతను తెలిపారు. వాటికి ఎటువంటి సమాధానం ఎపిఎం నారాయణరావు చెప్పలేకపోయారు. 25 శాఖల కార్యక్రమాలపై సుమారు 15 శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి డోల నాగరత్నం, వైసిపి మండల అధ్యక్షులు కనుసు సీతారాం, మండల సలహాదారు విఠల్‌రావు, పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, బుక్కా లక్ష్మణరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు శ్యామలరావు, దామ మన్మధరావు, భాస్కరరావు, ఎంపిటిసి హరిప్రసాదరావు, ఎంపిటి ప్రతినిధి విజయకుమార్, అధికారులు శ్రీధర్, ఉమామహేశ్వరరావు, చైతన్యకుమార్, ఐసిడిఎస్ పిఓ లావణ్య, ప్రసాదరావు, వైద్యాధికారులు గురునాధరావు, వంశీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గూనభద్రలో రాగి పంటలను పరిశీలించిన ఏడి అగ్రికల్చర్

కొత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గూనభద్ర రైతు భరోసా పరిధిలో శనివారం కొత్తూరు డివిజన్ ఎడి అగ్రికల్చర్ బొడ్డేపల్లి రాజగోపాల్ క్షేత్ర సందర్శన చేశారు. ఈసందర్భంగా గ్రామాల్లో రాగి పంటలు వేసే రైతుల పంటలను పరిశీలించారు. 2023 ఏడాదిని చిరుధాన్యాల సంవత్సరంగా యంత్రాంగం పరిగణించిన సంగతిని సిబ్బందికి రైతులకు గుర్తుచేశారు. ప్రభుత్వం యంత్రాంగం ఎక్కువగా చిరు ధాన్యాల పంటల మీద ఎక్కువగా దృష్టిపెట్టిందన్నారు. కావున రైతులందరూ చిరుధాన్యాల పంటలపై శ్రద్ధ చూపాలన్నారు. దీంతో పాటు రాగి సాగు విధానంలోని మెళకువలు, సూచనలు, సలహాలు రైతులకు అందించారు. అలాగే చిరుధాన్యాల సాగుకు అవసరమయ్యే రాగి కొర్ర జొన్నగంటెలు వంటి విత్తనాలు సరఫరా చేయనున్నట్లు ఏడి రాజగోపాల్ రైతులకు తెలిపారు. కార్యక్రమంలోఎడి అగ్రికల్చర్ బొడ్డేపల్లి రాజగోపాల్, ఎఇఓ మాధవ,ఎంపిపి ప్రతినిధి సవర రమేష్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ అంపిలి బుచ్చిబాబు, శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశం

కొత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వడమ శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రధానంగా రానున్న ఫైనల్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధంగా ఉంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకుందన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్‌లను సరిగా చేయడం లేదనే ఆరోపణలు తన వద్దకు వచ్చాయన్నారు. కావున తల్లిదండ్రులు వారి వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి సుశిక్షితులైన విద్యార్థులుగా తీర్చిదిద్ది పాఠశాలలకు పంపించాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాలలో సరిగా పాఠాలు చెప్పని పక్షంలో యాజమాన్యంతో మాట్లాడి చర్యలు చేపడతామని తెలిపారు. కానీ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇచ్చిన హోంవర్క్ పనులు పిల్లలు సరిగా చేస్తున్నారో లేదో పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## సీఎం నేరుగా కలవలేని మీరు ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించడం హాస్యాస్పదం : మండల వైకాపా నేతలు

కొత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త



నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవలేని వ్యక్తులు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించడం హాస్యాస్పదమని మండల వైకాపా అధ్యక్షులు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి సారిపల్లి ప్రసాదరావు,గోగుల వరప్రసాదరావునాయుడు, పదాల లక్ష్మణరావు ఎద్దేవా చేశారు. శనివారం సాయంత్రం మండల కేంద్రమైన కొత్తూరులో ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో వారంతా మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో చిల్లర రాజకీయాలు చేసేంత మాత్రాన రానున్న ఎన్నికల్లో ప్రస్తుత శాసనసభ్యురాలు రెడ్డిశాంతమ్మ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఈ సందర్భంగా సవాల్ విసిరారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్ రెడ్డి శాంతమ్మకు తప్ప మరెవ్వరికీ రాదన్న సంగతిని ఆశావహులు మరువరాదన్నారు. చిల్లర నాయకులు వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ వస్తే స్వాయికే పార్టీ దిగజారేదని వారన్నారు. గతం కంటే రెట్టింపు మెజార్టీతో 2024 ఎన్నికల్లో రెడ్డి శాంతి గెలుపు తథ్యమన్నారు. స్థానికేతరులని విమర్శించే నాయకులు స్థానికేతరులెవరో వారే తెలపాలన్నారు. పార్టీ వ్యక్తులుగా చెప్పుకుని చలామణి అవుతున్న మీరు పార్టీ నిర్ణయాలను విరుద్ధంగా వ్యవహరిస్తున్న మీరు ఎమ్మెల్యే టిక్కెట్‌కు అర్హులా అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా మీ స్థాయేంటో తెలుసుకుని మసలుకోవాలని గుర్తెరగాలన్నారు. పార్టీ విధానాలను విలువలకు గౌరవించిన వారికి అధిష్ఠానం టిక్కెట్ ఇస్తుంది తప్ప అవకాశ వాద రాజకీయాలు చేసే వారికి కాదన్నారు. గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తూరు నుంచి ఘోర పరాజయం పాలైన మీరు ఎమ్మెల్యే టిక్కెట్‌కు అర్హులా అంటూ సుతిమెత్తగా చురకలంటించారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు గండివలస ఆనందరావు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, పడాల లక్ష్మణరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, మెట్టూరు ఉపసర్పంచ్ మొజ్జాడ చక్రపాణి, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణ, వైకాపా నేతలు చోడవరపు జోగినాయుడు పంకజ్‌దాస్, జె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్)లో వ్యవసాయ రుణం తీసుకున్న రైతులు ఫిబ్రవరి 28లోగా నాలుగు శాతం వడ్డీతో రుణాలు రెన్యువల్ చేసుకోవాలని పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రుణం తీసుకున్న రైతులు 4శాతం వడ్డీతో పాటు ఒరిజినల్ 1బి బయోమెట్రిక్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక ఫోటోను తీసుకు వచ్చి కార్యాలయంలో వీరు తీసుకున్న రుణంకు ఫిబ్రవరి 28లోగా రెన్యువల్ చేసుకోవాలని లేకుంటే 13 శాతం అపరాధ వడ్డీ లోను మొత్తం చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఇఓ మెండ సత్యన్నారాయణ కూడా ఉన్నారు.

## ఆదిత్య పాఠశాలలో సందడి చేసిన టివి సీరియల్ నటి

కోటబొమ్మాళి. జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక ఆదిత్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో టివి సీరియల్ నటి సీతామహాలక్ష్మి (శ్రావణి) సందడి చేసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనది ఇదే మండలం చిన్నసాన పంచాయతీ పులిబంద గ్రామమని నా సోదరి ఈ పాఠశాలలో చదువుతుందని, పాఠశాల చాలా బాగుందని నువ్వు ఒక్కసారి వచ్చి చూడు అక్క అని చాలాసార్లుపిలిస్తే వచ్చానని ఆమె తెలిపారు. పాఠశాల బాగుందని, చదువుకోవడానికి పాఠశాలలో యాజమాన్యం అన్ని సదుపాయాలు కల్పించారని ఆమె తెలిపారు. తాను కార్తీకదీపం, గుప్పెడంత మనసు, ప్రస్తుతం ఒక ప్రముఖ టివిలో రాత్రి 8 గంటలకు ప్రసారమవుతున్న గువ్వ గోరింకతో పాటు పలు సీరియళ్లలో నటిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజారావు, ప్రిన్సిపాల్ శిమ్మ అప్పన్నలు ఆమెను ఘనంగా సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు అలసత్వంపై సభ్యుల ధ్వజం

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వంపై సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సమావేశం జరిగింది. మండలంలో ఖరీఫ్ సీజన్ ధాన్యం నత్తనడకన సాగిందని, ఇప్పటికి కొనుగోలు పూర్తి చేయలేదని, రైతులు మిల్లుల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారని అధికార పార్టీ సభ్యులు నిలదీశారు. దీనిపై వ్యవసాయాధికారి శ్రీదేవి మాట్లాడుతూ ఇప్పటి వరకు 7862 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశామని, భిర్లంగి, తేలుకుంచి గ్రామాలతోపాటు మిగిలిన గ్రామాల్లో వారం రోజుల్లో కొనుగోలు చేస్తామని చెప్పారు. రవాణా చార్జీలు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రేషన్ సరుకులు ఎండియు వాహనాల ద్వారా సక్రమంగా అందడం లేదని కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తి నిలదీశారు. తేలుకుంచి, హరిపురం గ్రామాల్లో కల్లాల్లోనే ఇంకా ధాన్యం ఉన్నాయని, ఫిబ్రవరి 12 వరకు కొనుగోలు చేయాలని ఎంపీటీసీ చక్రవర్తి కోరారు. ఇంటింటికి రేషన్ అనే పదం తొలగించాలని, రోడ్లమీదకు రేషన్ సరుకులు ఇవ్వడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి అన్నారు. బాహుదానదిపై గ్రోయిన్‌లు నిర్మాణం చేపట్టకపోడంతో ఈ ఏడాది కూడా తాగునీటి కష్టాలు ఉంటాయని ఎంపీటీసీలు నిలదీశారు. ప్రభుత్వం మంజూరు చేసిన 28లక్షల రూపాయలతో ఫిబ్రవరి 2వ వారంలోగా మరమ్మతు పనులు చేపడతామని ఎఈ మధుసూధనపాణిగ్రాహి చెప్పారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్‌హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీటీసీలు కోరారు. కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తు చేసినా కార్డులు మంజూరు కావడం లేదని ప్రశ్నించారు. నలుగురు వైద్యుల నియామకం జరిగినప్పటికి కనీస సమాచారం అందడం లేదని ఈదుపురం పిహెచ్‌సి నిర్మాణం పూర్తి చేయాలని చెప్పారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని 1.5 సీరం క్రియటిన్ పెరుగుతున్నప్పటికి కిడ్నీ ఫించనుకు అర్హత సాధించలేకపోతున్నారని ఎంపిటిసి మాసుపత్రి చక్రవర్తి చెప్పారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛనుకోసం ఎక్కడ దరఖాస్తు చేయాలో తెలియడం లేదని సర్పంచ్ నర్తు వరప్రసాద్ అన్నారు. నీలాపుపుట్టుగలో ట్రాన్స్‌ఫార్మర్ మార్చమని కోరినప్పటికి పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీలో ఉన్నప్పటికి అధికారులను ప్రశ్నించలేని దుస్థితిలో ఉన్నామని వైస్ ఎంపిపి దున్న గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శుల కొరత సచివాలయం నిర్మాణ బిల్లులు జాప్యంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కె.రామారావు, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 12, 14 వార్డుల పరిధిలో ఉప్పాడవీధి జంక్షన్ వరకు చేపట్టనున్న రోడ్డునిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమి పూజ చేశారు. 2లక్షలరూపాయల 14వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, ఎఇ పృద్వీ, కౌన్సిలర్ తేజేశ్వరరావు, కార్యదర్శి తారకేష్, బుడ్డెపు త్రినాధ్, పిలక సంతోష్, నీలాపు ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## శివానంద గిరిపై రథసప్తమి వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త



బెల్లుపడ శివానందగిరిపై రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రినాధస్వామి ఆలయంలో వేకువజాము నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని సూర్యనమస్కారాలు చేసి ఆదిత్య భాస్కరునికి పూజలు నిర్వహించారు. డొంకూరు తీరంలో భక్తులు సముద్రస్నానాలు చేశారు. మినీ కైలాసగిరిలో శివపార్వతుల విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి ఆధ్వర్యంలో క్విజ్ పోటీ

కంచిలి, జనవరి 28 ప్రభాతవార్త

విశ్వశాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో క్విజ్‌పోటీ జరిగింది. శనివారం కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో విశ్వశాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ విశ్వశాంతి యువకుల అధ్యక్షతన ఈ పోటీ నిర్వహించడం జరిగింది. క్విజ్‌పోటీలో విద్యార్థులు పాల్గొన్నారు. గెలిచిన విద్యార్థులకు పలాస ఆర్డీఓ తమరాల సీతారామ్మూర్తి, సర్పంచ్ ప్రతినిధి తమరాల శోభన్‌బాబు, వైఎస్సార్‌సిపి అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు జీవీరమణ, బి.రమేష్, వజ్జ మహేష్, నవీన్, టి.వి.రమణ, వజ్జ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో టి20లో అమీతుమీకి టీమిండియా సిద్ధం



**న్యూఢిల్లీ, జనవరి 28:** న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన టీమిండియా టి20 సిరీస్‌లో తలవాల్చింది. రాంచీ వేదికగా జరిగిన తొలి టి20లో కివీస్‌చేతిలో 21పరుగుల తేడాతో భారత్ ఓడింది. దాంతో సిరీస్‌లో నిలవాలంటే రెండో టి20లో భారత్ తప్పక నెగ్గాలి.

## లక్నో వేదికగా కివీస్‌తో రెండో మ్యాచ్

లక్నోవేదికగాజరిగే ఈ మ్యాచ్‌లోభారత్‌నెగ్గితే సిరీస్ విజేత మూడో టి20లో తేలుతుంది. అలాకాకుండా రెండో టి20లోనూ భారత్ ఓడితేమాత్రం మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కివీస్‌వశం అవుతుంది. ఈక్రమంలో ఇరుజట్లమధ్య హోరా హోరీ తప్పదు. ఈ మ్యాచ్ రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతున్నది. ఈమ్యాచ్‌లో భారత్ ఒకమార్పుతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గత కొంతకాలంగా విఫలం అవుతున్న దీపక్ హుడాను పక్కనపెట్టి ఆతడిస్థానంలో మరొకరిని తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే రెండో టి20లో పృథ్వీషా ఆడేది పాక్క.రంజీట్రోఫీలో పరుగుల ర్యాలీ తీసిన పృథ్వీషా అంతర్జాతీయ వేదికపై తనను తాను నిరూపించుకునేందుకు సిద్ధం అయ్యాడు. తొలి టి20లో పేలవ ప్రదర్శనచేసిన ఆర్షదీప్‌సింగ్‌తోపాటు ఉమ్రాన్‌మాలిక్‌లకు ఇదే చివరి అవకాశం. వీరు మరోసారి విఫలం అయితే మాత్రం జట్టునుంచి తప్పించేస్తారు. ఇక తొలి టి20లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన ప్లేయర్లు రాణించలేదు. ఓపెనర్లు గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు రాహుల్‌త్రిపాఠి తొలతి టి20లో విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ 47 పరుగులుచేసినా స్వేచ్ఛగా చేయలేక పోయాడు.

ఇక హార్థిక్ కూడా నిరాశపరిచాడు. వీటినిభారత్ సరిదిద్దుకోవాల్సి ఉంది. రెండో టి20కి తుదిజట్టు హార్థిక్ పాండ్యా, పృథ్వీషా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్ కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, శివమ్‌మావి, ఉమ్రాన్‌మాలిక్, అర్షదీప్‌సింగ్‌లుంటారు.



## ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్
# టైటిల్ విజేత సబలెంకా

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 మహిళల సింగిల్స్ టైటిల్‌ను బెలారస్ టెన్నిస్ స్టార్ ప్రపంచ నంబర్‌రెండో ర్యాంకర్ అరినా సబలెంకా సొంతంచేసుకుంది. శనివారంజరిగిన ఫైనల్‌లో సబలెంకా 4:6, 6:3, 6:4 తేడాతో రిబాకినాను ఓడించింది. తొలిసారి ఆసీస్ ఓపెన్ ఫైనల్‌చేరిన సబలెంకా కెరీర్‌లో ఇదే తొలతిగ్రాండ్‌స్లామ్‌టైటిల్. రెండు గంటల 28 నిమిషాలపాటుజరిగిన ఈమ్యాచ్‌లోమూడు సెట్‌లు జరిగాయి. తొలిసెట్‌ను 4:6తేడాతో కోల్పోయిన సబలెంక తర్వాత పుంజుకుని జయభేరి మోగించింది. రెండోసెట్‌లో సబలెంకా బలమైన సర్వీస్‌షాట్లతోపాటు ఫోర్ హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతోప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరిచేసింది. 6:3 తేడాతో రెండోసెట్‌ను గెలుచుకున్న సబలెంక కీలకమైన మూడోసెట్‌లోనూ రిబికానాను ఉక్కిరిబిక్కిరిచేసింది. ఆరంభంనుంచి ఆధిపత్యం చెలాయిస్తూ 6:4 తోసెట్‌సొంతంచేసుకుని విజేతగా నిలిచింది. కెరీర్‌లో తొలిగ్రాండ్‌స్లామ్ గెలిచిన సబలెంక సంతోషాన్ని తట్టుకోలేకపోయింది. టెన్నిస్‌కోర్టులోనే పడుకుని వినూత్నరీతిలో సంబరాలు చేసుకోడంతో పాటు భావోద్వేగానికి లోనయింది. తనకోచింగ్‌సిబ్బంది కుటుంబసభ్యులు కూడా సబలెంక సంబరాల్లో పాలుపంచుకున్నారు. సబలెంక తనివితీరా ఏడ్చి తర్వాత ప్రత్యర్థిని కౌగలించుకుంది.

# వచ్చే నెలలో మహిళల ఐపిఎల్ వేలం




**న్యూఢిల్లీ:** దేశంలో మహిళల ఐపిఎల్ క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తెస్తోంది బిసిసిఐ. ఈఏడాదినుంచి మహిళల ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ సిద్ధం అయింది. దీనికి వుమన్ ప్రీమియర్‌లీగ్ అనికూడా పేరు పెట్టింది. ఐదుజట్లు ఈ లీగ్‌లోఉంటాయి. ఇందుకు సంబంధించిన ఐదు టీమ్స్‌కూడా బిసిసిఐ ప్రకటించింది. అహ్మదాబాద్; ముంబై, బెంగళూరు, ఢిల్లీ, లక్నోజట్లు మహిళల ఐపిఎల్‌లో పాల్గొంటు న్నాయి. జట్లను ప్రకటించ దంతో ఇపుడు ప్లేయర్ల వేలంపై బిసిసిఐ ఫోకస్‌పెట్టింది. ఫిబ్రవరి పది లేదా 11 తేదీల్లో వేలంవేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు జట్లకు కూడా రూ.12 కోట్ల పర్సు మనీ ఉంటుంది. అంటే వేలంలో ప్రతిజట్టుకూడా 12 కోట్లను మాత్రమే ఉపయోగించాలి. పురుషుల వేలంతోపోలిస్తే ఈమొత్తం చాలా తక్కువ. ఇక ప్రతిజట్టుకూడా వేలంలో 15మందికి తగ్గకుండా 18 మందికి మించకుండాప్లేయర్లను కొనుగోలు చేయాలి. వారికోసం 12కోట్లవరకూ ఖర్చుచేయవచ్చు. క్యాప్డ్ ప్లేయర్స్‌ను మూడు కేటగిరీలుగా విభజించారు. 50 లక్షలు, 40 లక్షలు, 30 లక్షలు కనీస ధరనిర్ణయించారు. ఇక అన్ క్యాప్డ్ జాబితాను రెండుబేస్ ప్రైజ్‌లుగా విభజించారు. రూ.20, రూ.10లక్షలుగా ఉండే ఛాన్స్‌ఉంది. తొలి ఎడిషన్ మార్చి మొదటివారంలో ప్రారంభిస్తారని వినిపిస్తోంది. గ్రూప్‌దశలో ఒకజట్టు మిగిలిన నాలుగు జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడాలి. అనంతరం లీగ్‌టాపర్‌నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. 2,3 స్థానాల్లోనిలిచిన జట్లు క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడతారు. క్వాలిఫయర్‌లోనెగ్గిన మ్యాచ్ ఫైనల్‌లో లీగ్ టాపర్‌తో టైటిల్ కోసం పోటీపడుతుంది. వేలం పూర్తయ్యాక బిసిసిఐ వుమన్‌ప్రీమియర్లఈగ్‌కు సంబంధించి షెడ్యూలునుప్రకటిస్తారు. ఇటీవలే ముగిసిన బిడ్లలో ఐదు ఫ్రాంచైజీలు బిసిసిఐకి రూ.4669.99 కోట్ల ఆదాయంఇచ్చాయి. అహ్మదా బాద్ జట్టును 1289కోట్లకు ఆదానిస్పోర్ట్స్‌లైన్, ముంబయి జట్టును రిలయన్స్‌కు చెందిన ఇండియావిన్‌స్పోర్ట్స్ 912.99 కోట్లు, బెంగలూరును 901 కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ఢిల్లీజట్టును 810కోట్లకు జెఎస్‌డబ్ల్యు, జిఎంఆర్ సంస్థ, లక్నోజట్టును 757 కోట్లకు క్యాప్రిగ్లోబల్ హోల్డింగ్స్‌సొంతంచేసుకున్నాయి.



# ఉమ్రాన్‌ను రెండో మ్యాచ్‌లో తప్పించండి
## మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింత సూచన

**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన తొలి టి20లో భారత జట్టు ఓటమి పాలయింది. ఈక్రమంలో రెండోమ్యాచ్‌లోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి తలెత్తింది. మూడు టి20ల సిరీస్‌లో పోటీలో ఉండాలంటే ఈమ్యాచ్‌లోభారత్ గెలవాల్సిందే. ఈ క్రమంలోనే మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింతసలహా ఇచ్చాడు. వచ్చే మ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌ను జట్టులోనుంచి తీసేయాలనిసూచించాడు. ఆతనిస్థానంలో మరో బ్యాటర్‌ను తీసుకోవాలనిచెప్పాడు. తొలిమ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌కు బౌలింగ్‌చేసే అవకాశ ంఎక్కువరాలేదు. కెప్టెన్ పాండ్యాకేవలం ఒక్క ఓవర్‌మాత్రమే ఉమ్రాన్‌చేత వేయించాడు. ఆతడు ఆ ఓవర్‌లో 16 పరుగులు ఇవ్వడంతో మళ్లీ బౌలింగ్ చేయించలేదు. భారత స్పిన్నర్లు ఈమ్యాచ్‌లోరాణించారు. ముఖ్యంగా వాసింగ్టన్‌సుందర్ రెండు కీలక వికెట్లు తీయడంతోపాటు అర్ధసెంచరీకూడాచేసాడు. కానీ టీమిండియాకు ఓటమి మాత్రం తప్పలేదు. అయితే తమది చాలా యంగ్‌టీమ్ అని ఇలాంటివైఫల్యాలు తప్పవని హార్థిక్ చెపుతూ వీటినుంచి విలువైన పాఠాలు నేర్చుకుంటామన్నాడు. ఈమ్యాచ్‌లో మిగిలిన ప్లేయర్లుకూడాపెద్దగాఆనించలేదు. అర్షదీప్‌సింగ్ ఏకంగా 51పరుగులు ఇచ్చేసాడు. అయినాసరే జాఫర్‌మాత్రం ఉమ్రాన్ బౌలింగ్‌లో వేరియేషన్‌లేదన్నాడు. వేసిన తొల ఇఓవర్‌లో కటర్ డెలివరీలు వేయాలని, కానీ ఉమ్రాన్ అలాచేయలేదన్నాడు. రెండోమ్యాచ్‌లో ఆతడిని తీసేయాలనిసూచించాడు.

## బిజీ షెడ్యూళ్లపై పునరాలోచన చేయాలి



### దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబి డివిలియర్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా లీగ్‌లు రావడంతో ఆటగాళ్లు ఫార్మాట్లను ఎంపికలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబిడివిలియర్స్ పేర్కొన్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్ కేవం వన్డేలకు వీడ్కోలుపలకడంపై ఎదురైనప్రశ్నకు డివిలియర్స్ స్పందించాడు. మంచి ఫామ్‌లో ఉన్న బెన్ స్టోక్స్ అలా వన్డేఫార్మాట్ వదిలేయడానికి కూడా క్రికెట్ షెడ్యూలింగ్ కారణమన్నాడు. విపరీతమైన బిజి షెడ్యూల్‌తో ఆటగాళ్లు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందిపడతారని అంతర్జాతీయ స్థాయిలోనూ ఇదే సమస్య ఉందని అన్నాడు. అయితేక్రికెటర్లను తమ జాతీయ జట్టుతరపున అన్ని ఫార్మాట్లలో ఆడేలా స్ఫూర్తినింపాల్సిన బాధ్యత ఆయా క్రికెట్‌బోర్డులపై ఉంటుందని, అందుకే తొలుత ఆటగాళ్లతో మాట్లాడాలని, ఏంసాధించాలనుకుంటున్నారు, ఏఫార్మాట్‌కు సరిపోతారు అనే అంశాలపై ముందు అవగాహన తెచ్చుకోవాలన్నాడు. మొదట దేశంకోసం ప్రాధాన్యం ఇవ్వాలని తర్వాత లీగుల్లో ఆడటంపై ఏమాత్రం అభ్యంతరం ఉండదని అయితే దీనికోసం బోర్డు ఆటగాళ్లు పరస్పరం చర్చించాలని సూచించాడు. విదేశాల్లో జరిగే లీగుల్లో ఆడితే వచ్చే అనుభవం మెగా టోర్నీల్లోసాయపడుతుందని, మనం ఏం చేయగలమనేదానిపై దృష్టిపెట్టాలని, సదరు ప్లేయర్ ఓఫార్మాట్‌లో ఆడేందుకు ఇబ్బందిపడుతుంటే స్ఫూర్తినింపాలని, అలాగేకొనసాగితే ఆతడితో చర్చించాలని, తరచూ మాట్లాడితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నాడు. దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుకూడా ఈ విషయమై తనకు మద్దతుగా నిలిచిందని ఎబిడి వెల్లడించాడు.

# కళతగ్గిన బులియన్ మార్కెట్



**న్యూఢిల్లీ, జనవరి 28:** గత రికార్డులను బ్రేక్ చేస్తూ విపరీతంగా పెరిగిన బంగారం ధరలు కాస్త శాంతించాయి. గత నాలుగు రోజులుగా వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు నేడు కొద్దిగా క్షీణించాయి. ఆల్ టైం హైకి చేరుకున్న బంగా రం ధరలు ఎట్టకేలకు శనివారం కాస్త దిగివచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలకు ఇటీవల కాలంలో రెక్కలు వచ్చిన విషయం విదితమే. ఇక అంతర్జాతీయ మార్కెట్లో శనివరాం బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1928.65 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు స్పాట్ వెండి ధర 23.62 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అయితే తాజాగా కాస్త అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం వెండి ధరలు దిగొచ్చిన పరిస్థితి కనిపిస్తుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.600 తగ్గి రూ.52,500గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.660 తగ్గి రూ.57,270 వద్ద ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో బంగారం 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,420గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,500లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,270గా ఉంది. ఇకపోతే చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.58,310గా నమోదైంది. దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు చెన్నై నగంలోనే నమోదవుతాయి. ఇటు చెన్నై మాత్రమే కాకుండా కోయంబత్తూరు మధురైలో కూడా అత్యధిక ధరలు కొనసాగుతాయి. మొత్తంగా చూస్తే గత నాలుగు రోజులుగా విపరీతంగా పెరిగిన బంగారం ధరలు శనివారం రూ.600 తగ్గడంతో బంగారం కొనుగోలుదారులకు భారీ ఉపశమనమనే చెప్పారు.

# వాణిజ్యం

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా..



**న్యూఢిల్లీ, జనవరి 28:** తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. జనవరి 30,31 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంకు యూనియన్ల ఐక్య వేదిక యునైటెడ్ ఫోరమ్‌ఆఫ్ బ్యాంకు యూనియన్స్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. అయితే తమ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు యుఎఫ్‌బియు శనివారం వెల్లడించింది. ఐదు రోజుల పనిదినాలు, ఎన్‌పిఎస్ రద్దు, వేతన పెంపు సవరణపై చర్చలకు ఆహ్వానించడం, ఖాళీగా ఉన్న విభాగాల్లో నియామకాలు తదితర డిమాండ్ల సాధనకు బ్యాంకు యూనియన్లు ఈ సమ్మె తలపెట్టాయి. అయితే ఈ డిమాండ్లపై చర్చ నిమిత్తం జనవరి 31న బ్యాంకు యూనియన్లతో సమావేశమయ్యేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అంగీకరించింది. దీంతో సమ్మె నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటాచలం తెలిపారు. దీంతో జనవరి 30, 31 తేదీల్లో బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి.

# అదానీ రుణాలపై నో వర్రీ



**ముంబై, జనవరి 28:** అదానీ గ్రూపు షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు అంటూ అమెరికాకు చెందిన హిడెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేయడంతో స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీ షేర్లకు అమ్మకాలు ఒత్తిడి ఎదురైంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించడమే కాకుండా, హిండెన్ బర్గ్ నివేదికలో చేసిన ఆరోపణలకు వివరంగా బదులిస్తూ ఓ డాక్యుమెంట్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ పిఒని దెబ్బతీయడానికి చేసిన కుట్రగా అభివర్ణించింది. న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి యోచిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌నకు రుణాలిచ్చిన బ్యాంకు షేర్లకు అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. అదానీ గ్రూప్ కంపెనీల్లోవాటాలు కలిగిన ఎల్ఐసి షేరుపైనా ఈ ప్రభావం పడింది. ఆర్‌బిఐ నిబంధనలకు లోబడే తాము అదానీగ్రూపునకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు ప్రకటించాయి. ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక బ్యాంకు తన నిధుల్లో ఏదైనా ఒక కార్పొరేట్ గ్రూప్‌నకు 25శాతం మించి ఇవ్వకూడదు. దేశంలోనే దిగ్గజ బ్యాంకు, ప్రభుత్వరంగ ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా స్పందిస్తూ, అదానీ గ్రూప్ ఆందోళనలు లేవు అని స్పష్టం చేసింది. ఇటీవల అదానీ గ్రూప్ ఎస్‌బిఐ నుంచి ఎలాంటి రుణాలు తీసుకోలేదన్నారు. భవిష్యత్తులో అదానీ గ్రూప్ నుంచి రుణ అభ్యర్థనలు వస్తే కనుక తగిన నిర్ణం తీసుకుంటామని ప్రకటిం చారు. అదానీ గ్రూప్ నుంచి తాజా ఆరోపణల పై కోరినట్లు ఖరా తెలిపారు. ఈ స్పందన వచ్చిన తర్వాతే సంబంధిత గ్రూప్‌నకు తాము ఇచ్చిన రుణాలపై బోర్డులో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా స్పందిస్తూ, ఆర్‌బిఐ అనుమతించిన దానికంటే, తక్కువే రుణ మొత్తాన్ని తాము అదానీ గ్రూప్‌నకు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. గత నెల వరకు అదానీ గ్రూపు రుణాలపై చెల్లింపులు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపింది. తాము ఎలాంటి ఆందోళన చెందడం లేదని, కాకపోతే పరిశీలనలో ఉంచినట్లు రెండు ప్రైవేట్ బ్యాంకుల ప్రతినిధులు ప్రకటించారు.

# ఎల్ఐసికి రూ.16,580 కోట్ల నష్టం



**ముంబై, జనవరి 28:** భారత స్టాక్ మార్కెట్‌ను హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక షేక్ చేసింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ స్టాక్‌లు తీవ్రంగా నష్టపోయాయి. దీంతోపాటు అదానీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన ఆర్థిక సంస్థలు, లోన్లు ఇచ్చిన బ్యాంకులు కూడా భారీగా నష్టపోయాయి. అందులో ఎల్ఐసి మొదటి స్థానంలో ఉంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అదానీ గ్రూప్ స్టాక్‌లలో భారీ వాటాను కలిగి ఉంది. ఎల్ఐసి గత రెండు రోజుల్లో రూ.16,580 కోట్లు నష్టపోయింది. గత రెండు రోజుల్లో జరిగిన ఈ రూ.16,580 కోట్ల నష్టంలో అదానీ టోటల్ గ్యాస్‌లో రూ.6,232 కోట్లను కోల్పోయింది. ఈ కంపెనీలో ఎల్ఐసికి 5.96 శాతం వాటా ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలో ఎల్ఐసి 4,81,74,654 షేర్లను కలిగి ఉంది. ఈ కంపెనీలో ఎల్ఐసి దాదాపు 4.23 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర రూ.3,442 నుంచి రూ.2,768.50కి పడిపోయింది. అంటే అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.673.5 నష్టపోయాయి. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు పతనంలో ఎల్ఐసి సుమారు రూ.3,245 కోట్లు కోల్పోయింది. అదానీ పోర్ట్స్‌లో ఎల్ఐసికి 19,75,26,194 షేర్లు ఉన్నాయి. అంటే 9.14 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ పోర్ట్ షేర్ ధర ఒక్కో స్థాయికి రూ.761.20 నుంచి రూ.604.50కి పడిపోయింది. రెండు సెషన్లలో ఒక్కో షేరుకు రూ.156.70 నష్ట పోయింది. ఈ రెండురోజుల్లో ఎల్ఐసి రూ.3,095 కోట్లు నష్టపోయింది. ఎల్ఐసికి అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీలో 4,06,76,207 షేర్లు ఉన్నాయి. అంటే 3.65 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో, అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు ధర ఒక్కొక్కటి రూ.2,762.15 నుంచి రూ.2,014.20కి పడిపోయింది. ఈ రెండు రోజుల్లో ఒక్కో షేరుకు రూ.747.95 నష్ట పోయింది. అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లలో ఎల్ఐసి నష్టం రూ.3,042 కోట్లు నష్టపోయింది. అదానీగ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్ఐసికి 2,03,09,080 షేర్లు ఉన్నాయి. అంటే 1.28శాతం వాటాను కలిగి ఉంది. అదానీ గ్రీన్ షేర్ ధర గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.430.55 తగ్గింది. ఇది గత రెండు వరుస సెషన్లలో ఎల్ఐసికి దాదాపు రూ.875 కోట్ల నష్టానికి కలిగించింది.

# ఐటి సంస్థలు మారాలి: యాక్సెంచర్



**ముంబై, జనవరి 28:** ఐటి కంపెనీలు ఉద్యోగులను అవసరానికి వాడుకుని వదిలేస్తాయని చాలా మంది టెక్కీలు ఆరోపిస్తూనే ఉంటారు. ప్రాజెక్టులు, బూమ్ కొనసాగుతున్నప్పుడు ఎడాపెడా ఉద్యోగులను రిక్రూట్ చేసుకునే కంపెనీలు వద్దనుకుంటే ఏదో ఒక నెపంతో ఉద్యోగులను తొలగిస్తుంటాయి. ఈ క్రమంలో యాక్సెంచర్ ప్రతినిధి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారింది. భారత దేశంలోని ఐటి కంపెనీలు వినియోగదారులకు మాత్రమే కాకుండా ప్రతిభను సృష్టించాల్సిన అవసరం ఉందని యాక్సెంచర్ ఇన్ ఇండియా చైర్‌పర్సన్ అండ్ ఎండి రేఖా ఎం.మీనన్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రతి వ్యాపారం కేవలం ప్రతిభకు వినియోగించుకోవడం మాత్రమే కాక, వ్యక్తుల్లోని సామర్థ్యాలను అన్‌లాక్ చేయడానికి సృష్టికర్తగా అభివృద్ధి చెందాలని అన్నారు. భారత ఐటి రంగం దాదాపు 50లక్షల మది ఉద్యోగులను కలిగి ఉంది. ఈ సెక్టార్ వైట్ కాలర్ ఉద్యోగాలకు అతిపెద్ద మార్గంగా మారిందన్నారు. ప్రపంచ దేశాలకు ఐటి సేవలను ఎగుమతి చేయడంలో భారత్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఈ రంగంలో టాలెంట్ లీడర్‌గా దేశం తన స్థానాన్ని ఎలా కొనసాగించగలదని అడిగినప్పుడు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో నైపుణ్యం కంపెనీకలు ప్రాధాన్యత ఇవ్వాలని మీనన్ పేర్కొన్నారు. ఐటి రంగం ప్రస్తుతం మారుతున్న సాంకేతికతల కారణంగా ఆర్‌అండ్‌డిలో పెట్టుబడులు పెరిగాయి. 2021-2030 మధ్య సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించాలన్న ప్రధాని నరేంద్రమోడీ పిలుపును 'టేకాడే'ను సూచిస్తుందని మీనన్ అభిప్రాయపడ్డారు. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, డిజిటల్ టాలెంట్ భారత్ ఆధిక్యాన్ని కొనసాగించడానికి పెట్టుబడులను కొనసాగించడం చాలా ముఖ్యమని అన్నారు.

# బయోగ్యాస్ ఇంజిన్ టెక్నాలజీపై మారుతి ఫోకస్!



**న్యూఢిల్లీ, జనవరి 28:** కార్లలో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కంపెనీకి చెందిన సిఎన్‌జి, బయోగ్యాస్, ఇథనాల్ వంటి కార్బన్-న్యూట్రల్ అంతర్గత దహన ఇంజిన్‌ల కోసం ఆరు పేడను ఉపయోగించి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పరిశీలిస్తోందని ఓ నివేదిక తెలిపింది. కాలుష్యాన్ని తగ్గించుకునేందుకు ప్రణాళికలో భాగంగా బయోగ్యాస్ ద్వారా టెక్నాలజీపై ప్రయోగాలను కంపెనీ చేపట్టనుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న సిఎన్‌జి కార్లలో 70శాతం మారుతి సుజుకికి చెందినవేఉన్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ సిఎన్‌జి కార్లను బయోగ్యాస్ ద్వారా నడిచేలా చేయగలిగితే విప్లవాత్మకమైన మార్పుగా నిలుస్తుందని కంపెనీ భావిస్తోంది. సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్ కార్లను తీసుకురావాలని కంపెనీని భావిస్తోంది. సాంప్రదాయ పెట్రోల్, డీజిల్ ఇంధనాలపై ఆధార పడకుండా ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఇంధనం, బయోగ్యాస్ ప్రాజెక్టులపై మారుతి సుజుకి కృషి చేస్తోంది. పెరుగుతున్న కాలుష్యం, ఖరీదైన టెక్నాలజీ సవాళ్లను అధిగమించేందుకు బయోగ్యాస్‌ప్రాజెక్టు ఉపయోగ పడుతుందని కంపెనీ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.